Sri C.V.K. Rao : Sir, I am an innocent member and the Speaker should not cast aspersions.

Mr. Speaker :—No. I am complainting the hon. Member ; he studies and wants to make a contribution. I am anxious that contribution of the learned members should be available to the House.

Sri A. Sriramulu:—We agree. Atleast this time, considering the importance of the Bills we would request the Speaker to prevail upon the leaders and also the Government to have at least two hours time. Otherwise it will become impossible to finish all these Bills.

Sri N. Venkataratnam :—Anyway the Council is sitting tomorrow and day after.

Mr. Speaker :– I have no objection if you can sit till 3 p. m.

Sri M. Nagi Reddy :—I suggest you may please extend the session till tomorrow. Anyway the Council is there.

Mr. Speaker :—I don't mind sitting in the evening.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—కొన్ని ముఖ్యమైన బిల్లులు ఉన్నాయి అగ్రికల్చరల్ బిల్లు ఉంది, లాండు సీలింగు బిల్లు ఉంది. దానికి అమెండుమెంట్సు వస్తున్నాయి. అందుచేత సెషన్‌ను రేపటికి ఎక్స్‌టెండ్ చేయండి

Mr. Speaker :– I won't accept individual representations of members You must make all those representations to your leader who will discuss in the Business Advisory Committee at the right time.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—అయినా కష్టం. లాండు సీలింగు బిల్లుకూడా ఉంది. దానికి చాలా అమెండుమెంట్సు ఉన్నాయి.

Mr. Speaker :—I take it that it has been considered fully by the members and the time has been fixed. Now let us see how far we can proceed with the business.

(Sri Appanna Dora in the Chair.)

GOVERNMENT BILLS

The Andhra Pradesh Prohibition of Cow Slaughter and Animal Preservation Bill, 1977.

12-00 Noon

శ్రీ ఎస్. వెంకటరత్నం:—అధ్యక్షా, ఈ గోవధ నిషేధ చట్టం ఇప్పటిది కాదు. మంత్రిగారికి తెలియదని చెబుతున్నాను. 1956 లో కౌ అండ్ బఫెలో స్లాటర్ ప్రొహిబిషన్ బిల్లు అని ఈ చట్టాన్ని మన అసెంబ్లీలో పెట్టారు. 15-4-57 న శ్రీ డి. సంజీవయ్యగారి అధ్యక్షతన ఒక అగ్రికల్చర్ సెలక్ట్ కమిటిని వేసి ఈ బిల్లును ఆ కమిటికి పంపించారు ఆ కమిటీ ఒక రిపోర్టును కూడా మన హవుస్‌కు ఇచ్చే ఉంటుంది. 1957 నుంచి ఇప్పటికి 20 సంవత్సరాలు అయింది, కాని ఆ రిపోర్టు సంగతి ఏమయిందో మాకు తెలియదు. అసలు ఆ కమిటి వేసినట్లుగా మంత్రిగారికి తెలిసినట్లులేదు. ఇప్పటికైనా ఆ కమిటీ రిపోర్టు తెప్పించి దాని కాపీలు మాకు ఇస్తే బాగుంటుంది లేదా కనీసం దానిలోని ముఖ్య విషయాలు ఏమిటో మంత్రిగారు మాకు చెప్పగలిగి ఉండాలని, ఈ విషయమై ఇంకొక సారి కూడా ప్రయత్నం చేశారు. 18-11-76 న ఈ విషయాన్ని రామచంద్రరావుగారు ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌గా తీసుకు వచ్చారు. అప్పుడు బ్రహ్మానంద రెడ్డిగారు దీనిమీద ఒక హామి ఇచ్చారు. హామి ఇచ్చేప్పుడు ఈ హామి మేము మూడు సంవత్సరాలలోనే ఇచ్చాము అన్నారు. అంటే 1957లో ఒకసారి, 1969లో ఒకసారి, 1976లో ఒకసారి, ఈ విధంగా మూడుసార్లు ప్రయత్నం చేసి ఈ నాటికి ఈ బిల్లు వచ్చింది. ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు చాలామంది సభ్యులు దీనిమీద రకరకాల అభ్యంతరాలు చెప్పడం కూడా జరిగింది. 1976లో ఈ బిల్లు తీసుకున్నప్పుడు ఈ విషయాన్ని చర్చిస్తూ ఈ విషయమై మన దేశ నాయకులు ఏమీ అన్నారో కొటేషన్ ఇవ్వడం జరిగింది. దేశ నాయకులు అన్నది అట్లా ఉంచి ఆర్టికల్ 48 ప్రకారం ఇది మన రాజ్యాంగంలో ఉంది. The State shall organise agriculture and animal husbandry on modern and scientific lines and shall in particular take steps improving the breeds of cattle and prohibiting the slaughter of cows and calves and other milch cattle. అనేది ఆర్టికల్ 48 ప్రకారం రాజ్యాంగంలో మేము ఇచ్చారు. 1948 నుంచి ఇప్పటికి 1977కి ఇన్ని సంవత్సరాలకు ఈ చట్టం వచ్చింది. అప్పుడు మన దేశ నాయకులు చెప్పిన దానినిబట్టి ఈ విషయమై దాదాపుగా మన నాయకులెవ్వరికి అభ్యంతరం లేదు. గాంధీగారు ఏమన్నారంటే No one probably experiences greater agony of the soul than when cattle are killed. అని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూగారు ఏమన్నారంటే Different countries have different animals or birds as symbols of their ambition or character-the eagle of the United States of America the lion and the bull-dog of England, the fighting cock of France, the bear of Russia, etc. It is not surprising that the cow which is mild and non-violent is the symbol of India. అని నెహ్రూగారు అన్నారు. అట్లాగే జయప్రకాశ్ నారాయణ్‌గారు I think that it is not right for any civilised person to bring in religious feelings and susceptiblities of the people in the context measures against cow-slaughter. There is no

religion that enjoins that cow must be slaughtered as part of any ritual, అన్నారు. అట్లాగే వినోబా భావేగారు, లోకమాన్య తిలక్‌గారు కూడా అప్పారు. ఈ అభిప్రాయాలన్నీ సేకరణ చేసి ఈ వాటికి భూపాలుడు ఇయినట్టి రాజుగారు ఈ చట్టానికి పూనుకున్నారు. కాని మన రాజుగారు చెందులో చాలా తెలివైన పని చేశారు. తమకు ఏమీ ఇబ్బంది లేకుండా ఈ చట్టం పెట్టుకొన్నారు. ఇందులో ఏనిమల్ అనే నిర్వచనంలో, అసలు మనం ఆబ్జక్టును ఉద్దేశ్యాలలోకి పోతే ఎకానమీ బేస్‌లా చేశారు. అంటే ఈ బ్రీడ్ పెంచాలనే ఉద్దేశ్యంతోనే ఇందులో ఎయిమ్స్ అండ్ ఆబ్జక్ట్సులో "For preserving and improving the breeds and prohibiting the slaughter of cows" అనే దానికి ఇది పెట్టారు. ఎనిమల్ అనేదాని నిర్వచనం మంత్రిగారు పెట్టినట్లు పెట్టడంలో animal means bull, bullock, buffaloe male or calf, whether male or female or a she-buffaloe' అని ఇంతవరకు మాత్రమే పెట్టారు. కాని ఇదివరకు ఉన్న 1967 వ చట్టంలో చూస్తే అన్ని జంతువులకు పనికి వచ్చేదిగా ఉంది, కాని మంత్రిగారు ఈ చట్టంలో చాలా కన్‌వీనియంట్‌గా తనకు ఉపయోగ పడేట్లుగా పెట్టుకొన్నారు. ఎందుకంటే మంత్రిగారు గొర్రెలు తింటారు, కోళ్లు తింటారు, లేళ్లు తింటారు, దుప్పులు తింటారు, పావురాలు తింటారు, ఇవన్నీ చట్టంలోకి రాకుండా కన్‌వీనియంట్‌గా తప్పించేశారు. ఈ బ్రీడింగ్ ఎప్పుడైతే మన పర్పస్ అవుతుందో మనకు గొర్రెల బ్రీడింగు కూడా ఉంది. మొన్ననే ఉదాహరణ చెప్పాము. మనకు పొట్టేళ్ళ పెంపకం గురించి దాని బ్రీడింగు ఇంక్రీజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఆస్ట్రేలియా నుంచి కూడా బ్రీడ్ తెచ్చుకోవడం, ఆ సంకరజాతి బ్రీడ్ మనం ఇక్కడ తయారు చేయాలనే ఉద్దేశ్యం కూడా ఉన్నది పొట్టేళ్ళ సంగతి, గొర్రెల సంగతి ఈ ఏనిమల్సు లిస్టులో ఎందుకు పెట్టలేదో తెలియదు, బ్రీడింగు నిజమైన పర్పస్ అయితే, అని కూడా ఇందులో చేర్చవలసిన అవసరం ఉంది. ఎందుకు చేర్చలేదంటే అది కూడా చేరిస్తే మంత్రిగార్కి చాలా ఇబ్బంది అనే ఉద్దేశంతోనే పెట్టలేదనుకుంటాను. దానిని చంపే ముందు సర్టిఫికేటు తీసుకోవాలన్నారు. సర్టిఫికేటు కాదు. దీని గురించి ఇదివరకు సుప్రీంకోర్టులో ఒక జడ్జిమెంటు కూడా వుంది. ఈ జంతువు 15 సంవత్సరాల వరకు పనికివస్తుంది, అనేది ఒక నిర్ణయం అయిపోయింది. ఆ తర్వాత అది పనికిరాదు అనేది ఈ జడ్జిమెంటులోనే వుంది: ఒకదానిని 15 సంవత్సరాలు వచ్చేవరకు వధ చేయడానికి వీలు లేదు. 15 సంవత్సరాల తర్వాతనే ఒక వేళ చంపదలచుకుంటే చంపడానికి అవకాశమిస్తుంది తప్ప ఊరికే చంపడానికి వీలు లేదు. అది ఈ చట్టంలో ఎక్కడా లేదు. ఈ చట్టంలో యెట్లా వుందంటే వారు కనక సర్టిఫికేటు ఇస్తే ఏ పశువునయినా యెప్పుడయినా చంపవచ్చు. అంటే కొన్ని ఇచ్చారు, సర్వేసె బిలిటీ అనీను. కాని 15 సంవత్సరాలదాకా చంపడానికి వీలు లేదు. 15 సంవత్సరాలు దాటిన తరువాత అప్పుడు సర్టిఫికేటు తీసుకొని దీనిని చంపాలి అన్న నిషేధము ఇందులో లేదు. ఈ సర్టిఫై చేయడం గురించి మన కందరికి తెలుసు.

12-10 p.m.

ఇప్పటికి కూడా ఉంది. జంతువులను చంపాలంటే వెటర్నరీ డాక్టరు సర్టిఫై చేయాలి. వెటర్నరీ డాక్టరుగారు యోగ్యం జంతువులను చూసి సర్టిఫై చేస్తున్నారన్నది అందరికీ తెలుసు. ఆయనకు పిచ్చి పాటా, గుడ్డి కాని, కాలేయము కాని, నెత్తురుకాని ఈ రోజు వస్తే ఆయన చచ్చిపోయిన వాటికి ముద్ర వేస్తారు. రోగాలున్నవాటికి ముద్ర వేస్తారు. చిన్నవాటికి పెద్దవాటికి కూడా ముద్ర వేస్తారు. ఆయనకు ఏమి పోయింది. కాబట్టి ఈ ముద్ర వేసే పద్ధతి చాలా లూజుగా వెళ్ళారు. ఈ పద్ధతిలో మనం ఏదయినా చట్టాన్ని తీసుకుంటే దానిని హోల్ హార్టెడుగా చేయాలి. లేకపోతే మానివేయాలి. అంతేగాని ప్రయోజనం లేకుండా, లేకపోతే మనకు ఖాళీగాకు నిరసన ప్రకటన చెస్తారో, ఇంకా లేకపోతే అయన చచ్చిపోతారో అన్న భయము తోటి ఈ విధంగా హాఫ్ హార్టెడుగా మాత్రం చేయకూడదు. ఇప్పుడు జంతువు సద్వినియోగానికి పనికిరాకుండా పాలు అనే పిల్లలను కనకుండా వుంటేగాని, ఇంకా ఎందుకు పనికిరాని జంతువులను చంపవచ్చని ఇందులో చెప్పారు. అంటే మీకు మాంసము వచ్చేది కూడా పనికివచ్చే జంతువునుంచే. పనికిరాని జంతువునుంచి వచ్చే మాంసం కూడా పనికిరాదు. అందుకనే మన రాజుగారు తీసుకున్నవన్నీ చిన్నవే-చిన్న పొట్టేళ్లు, చిన్న కోళ్లు, చిన్న గొర్రెలు. ఎందుకంటే వాటి మాంసము చాలా రుచిగా సారవంతంగా వుంటుంది. కాబట్టి ఆ తరువాత వీటిని చంపడము అనేది అనవసరము. అట్లా అనవసరమయినవాటిని చంపడము అనేదానికి అనుమతి తీసుకోవడములో ఆర్థం లేదు. కాబట్టి మీరు ఒక పాలసీ తీసుకున్నప్పుడు ఈ జంతువులను చంపడానికి వీలు లేదని చెట్టండి. లేదా ఇది తీసివేయండి. ఇందులో కూడా ఒక ప్రొవిజన్ యిచ్చారు. అది కూడా ప్రొహిబిట్ చేస్తున్నాను. మనం తీరికే గొప్పలు చెప్పడమే. గోమాంసం నీవు దేశానికి చాలా ముఖ్యమని. నిజంగా మన దేశంలో గోసంపదను పెరగడంలేదు. మన దేశంలో గోవులు చాలా దరిద్రమయిన, పిటియబుల్ కండిషన్‌లో వున్నాయి. ఇవి ఆవులను, గేదెలను తినే దేశంలో వాటిని బాగా చూస్తున్నారు. ఇగ్లాండు, అమెరికా దేశాలలో వీటిని శుభ్రంగానే తింటారు. వారు వీటిని మన ఆవులు గేదలు కంటే 20, 30 రెట్లు యెక్కువ పాలిచ్చే రకంగా పెంచుతారు. మనం గోమాంసం రక్షించాలని కేవలం మాటలే చెపుతాము. నిజమయిన ప్రేమ ఉండాలి, మనము కేవలం ఓటర్లకు ప్రామిస్ చేసినట్లుగా తీరికే గొప్పలు చెపుతాము. మన ఎన్నికల్లో సింబల్సుకూడా చెట్టుకుంటాము. ఇంకా దానిలో పోయే ఆవును తీసుకువచ్చి బొట్లు పెట్టాము, ఇటువంటి ప్రేమ తప్పని నిజమైన ప్రేమ మనకు ఈ జాతి మీద లేదు. ఇందులో ప్రొవిజన్స్‌లో గోరక్షణ శాలలు ఉన్నాయి. వాటిని ఎంకరేజ్ చేయాలనే ప్రొవిజను ఉంది. కాబట్టి నేను మంత్రిగారికి ప్రతిపాదన చేసేది ఏమిటంటే దీనికి బడ్జెటు కేటాయింపు ఉండాలి. గోసంరక్షణ శాలలు చాలాచోట్ల ఉన్నాయి. అక్కడ పరిణయిన మేతలేక అక్కడ ఉన్న పశువులను ప్రదర్శనగా కౌన్‌లోకి పంపిస్తూ వుంటారు. వాటినిగాని చూసినట్లయితే చాలా దయనీయంగా బెంగాల్ కరువు నుంచి తప్పించుకు

వచ్చాయా అన్నట్లుగా ఉంటాయి కాని మనకేళం ఎవుల్లా కనిపించవు. గోవులు హత్య కావించబడకుండా ఉండడం ఎంత అవసరమో వాటియొక్క సంరక్షణ కూడా అంతే అవసరము వాటిని ఎంకరేజ్ చేయాలి. బ్రీడు కూడా పెట్టాము. నుంచి బ్రీడు ఆరోగ్యవంతమైన పశువులనుంచి వస్తుంది. కాని రేపో మాపో చచ్చి పోయే దున్నపోతులనుంచి ఎద్దులనుంచి రాదు. కాబట్టి వాటిని పోషించవలసిన అవసరం ఉంది. కాబట్టి దీనికోసం మ ము సెపరేట్ బడ్జెట్ కేటాయింపును తీసుకోవాలి.

మా గుంటూరు డిగ్గర లామ్ అనేటటువంటి రీసెర్చి సెంటరు ఉంది. అక్కడి బ్రీడింగు సెంటరు డెవలప్ చేస్తున్నారు. అది నిజంగా బ్రీడింగు సెంటరు కాదు. ఫీడింగు సెండరుకూడా కాదు. ఇంక అక్కడి పొలాల్లో మేత పక్క వారి పొలాలలోకి పోతూ ఉంటుంది అక్కడ సరైన పద్ధతి లేదు.

ఇప్పుడు నేను మంత్రిగారికి మనవి చేసేదేమంటే ఈ గోవధ నిషేధ బిల్లుచే కాకుండా వాటి పోషణ సరిగా చూపినపుడు ఆయన భూపాలుడేకాక గోపాలుడు అన్న పేరు సార్థకమవుతుందని నేను వినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ డి వెంకటేశం :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ హాస్యాస్పదమైన బిల్లు మీద ఏమి చెప్పాలన్నది నాకు అర్థం కావడం లేదు. ఈ బిల్లులో "to provide for the prohibition of slaughter of cow, calves she buffalloes and preservation of certain other animals"..... అన్నారు, గుర్తిడ్డలను పెట్టారు. అవు, అవుదూడ, గేదెదూడ ఇంకా పనికి వచ్చే జంతువులు అన్నారు. అవి పాలిచ్చేవిగా ఉండాలి. పెంపుడివిగాఉండాలి, ఆ జంతువుల గురించి చెప్పలేదు. గొర్రెలు, మేకలు ఉన్నాయి అవి కూడా పాలిస్తాయి. పెంపుడిని కూడా. వాటి గురించి చెప్పలేదు. ఇంకా ఇతర జంతువులు ఉన్నాయి, ఇప్పుడే వెంకటరత్నంగారు చెప్పారు. వీటికి 16 సంవత్సరాల వయస్సు అని ఇప్పుడు మనము బ్రాకెట్ బ్రీడు చేయిస్తున్నాము. అవు అంటే వయస్సు, దూడ అంటే వయస్సు అన్నదానికి డెఫినిషన్ కనిపించ లేదు. ఈ విషయంలో ఒకటి గుర్తుకు వచ్చింది, మా మంత్రిగారు చేపట్టినటు వంటి ఈ జంతు శాఖతో సంబంధం ఉన్నవారు అంతా కూడా ఒకపారి సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడి దగ్గరకు వెళ్ళారట. అక్కడకు వెళ్ళిన వారిలో మనిషి, ఎద్దు, కుక్క, గూబ ఉన్నాయి, మమ్ములను సృష్టించావు కదా మా ఆయుస్సు ఎంతని అడిగాయి. అప్పుడు బ్రహ్మదేవుడు మీ ఆయుస్సు 40 సంవత్సరాలని చెప్పాడు. అప్పుడు అవి అన్నీకూడా భూలోకానికి వచ్చేసి భూమిని దున్నడం ప్రారంభించాయి. దున్ని దున్ని, ఇక దున్నలేక మరల బ్రహ్మదేవుడి దగ్గరకు పోయి మాకు యింత ఆయుస్సు వద్దు కొంత తగ్గించుకోమని చెప్పాయి. ఆ చెప్పిన వాటిలో ఎద్దు, కుక్క, గూబ ఉన్నాయి. అప్పుడు బ్రహ్మదేవుడు 60 శాతం ఆయుస్సు కట్ అన్నాడు. వీటి మూడింటియొక్క 60 సంవత్సరములు కలిపి మన రాజుగారిని ఎమ్మెల్యే మానవుడా నీకు కావాలా అంటే మానవుడు

వాళ్ళు 40 సంవత్సరములు చాలదు, ఆ 60 సంవత్సరములు ఉన్నా 100 సంవత్సరములు అవుతుంది అన్నాడట. అందుకే మానవుని మన జన్మ సార్థకమవ్వాలన్న ఎద్దుగాను కుక్కగాను, గూబగాను జన్మల అనుభవిస్తున్నాడు.

ఇలాంటి పరిస్థితుల్లో దీనికి వయస్సు ఎంత అంటే చెప్పలేదు అవు, ఆవు దూడకి మాత్రమే పరిమితము చేశారు, పాలిచ్చే ఆవును ఎవరు చంపుకుంటారు. ఏ రైతు దీనికి ఒప్పుకోడు, దానికిరానివాటికి గోశాలలు పెట్టమన్నారు. వాటి పరిస్థితి మనకందరకూ తెలిసినదే. అక్కడ గడ్డికూడా ఉండదు. బోర్డు స్టాడింగు ఆర్డరులో 10 per cent of the cultivable land should be reserved for grazing field, అని ఉంది. ప్రతి గ్రామంలోను పోరంబోకు భూమి అంటూ లేకుండా స్మశానాలు కూడా దున్నేశారే, ఇంక ఈ రోజు ఈ పశువులను చచ్చే వరకూ పెట్టుకోమంటే వాటిని ఎట్లాగ సాకాలి. పోని ప్రభుత్వం దీనికి ఏమయినా బడ్జెటు ఇచ్చిందా అంటే అదీ లేదు. కాబట్టి మీరు ఇవన్నీ పూర్తిగా ఎవాయిడు చేయండి, కాని అవు, దూడ వరకే పరిమితము చేయకుండా పూర్తిగా గోవధ నిషేధాన్ని వీర్పాటు చేస్తే బాగుంటుందని చెపుతూ శెలవు తీసుకుంటున్నాను

12-20 p.m. శ్రీ సాగి సూర్యనారాయణ రాజు:—అధ్యక్షా, కొన్ని విషయాలు చాలా మంది రెండు పక్షాల మిత్రులు మాట్లాడారు. కావాలి అన్నాడు, అక్కరలేదు అన్నారు ఏమిటి అంటే—నిషేధం కావాలి అన్నాడు, నిషేధం ఉండకూడదు అన్నారు. దానికి అర్థం ఏమిటో తెలియలేదు. ఏదో అంటే అవుతుందిగాని రెండూ కావాలి అంటే ఎలా. దేశ కాల మాన పరిస్థితుల బట్టి ఏది అవసరమో ఆది చేయవలసిన బాధ్యత వున్నదని ఎం.ఎల్.ఏ. లు తెలుసుకోకపోతే యింకెవరు తెలుసుకుంటారు? మీకు మెజారిటీ యున్నది మీరు పాస్ చేసుకుంటారు మేమే పాస్ చేసుకుంటే మీరు ఎందుకు మాట్లాడాలి, అవిశ్వాసం ఎందుకు? మీ తాలూకు అభిప్రాయాలు కూడ మంచివి వున్నప్పుడు వాటిని సమర్థించడానికి బిల్లు పెట్టాము తప్ప మా యిష్టానుసారం చేయుమంటే మీ దగ్గరకు రావలసిన అవసరం లేదని మన చేస్తున్నాను. కానీనాడ ఎం.ఎల్.ఏ. గారు అబ్జెక్ట్ చేయనివి ఏమీ వుండదు. అది వారి అలవాటు. గోశాలలు ప్రైవేటు రంగంలో వున్నవి అవి పెట్టాలి అన్నారు (ఇంటరప్షన్) పాలు ఉత్పత్తి కావడానికి గోవు చాల అవసరం. క్రాస్ బ్రీడ్ చేసి పాలు ఉత్పత్తి చేసి దేశానికి ఉపయోగపడదామని. మహాత్ములు ఉన్నారు. వారు ఏమి అన్నారంటే పర్సనాలిటీ మీద పోతారు. నా మీసాలు చూసి భయపడిపోయి, గొవును తినేసే లాగా ఉన్నారు అన్నారు ఒక ఆయన. అంగడి పిల్లి గడ్డం మాట ఏమిటి? ఆయన వేడి ముఖం మాట ఏమిటి? హిందువులలో గోమాంసం తినేవారు లేరా? గొర్రెలు వున్నాయ, కోళ్లు వున్నాయి, పందులు వున్నాయి, అనేక రకాలు వున్నాయి. గోవధ నిషేధం అన్నాము. దానిని అర్థం చేసుకొని వారి ఇష్టాను సారం చెప్పడంలో ఏమైనా అర్థం వున్నదా? అసెంబ్లీలో మాట్లాడవలసిన అంశాలేనా?

(శ్రీ ఎం. నాగిరెడ్డి :—అదర్ యానిమల్స్ అన్నారు అదర్ యానిమల్స్ డెఫినిషన్ ఏమిటి ?

(శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—గోవు అంటే ఆవు అనే కాదు, ఎద్దు, దున్న, పనికివచ్చే జంతువులలో ఎడ్లు, పోతులు వున్నాయి దేశానికి అవసరం అయితే. ఇంతవుంలో 15 సంవత్సరాల ఆయుర్దాయం అన్నారు. నిమిషం పుట్టగానే చచ్చేవి వున్నాయి. 5 సంవత్సరాలకు చచ్చిపోయేవి వున్నాయి. 15 సంవత్సరాలు వున్నవి వున్నాయి. మనుష్యులు కూడా 60 సంవత్సరాలు బ్రతికితే గొప్ప ఆయుర్దాయం, 100 సంవత్సరాలు బ్రతికినవాళ్ళు వున్నారు. 5 సంవత్సరాలు బ్రతికేవారు వున్నారు, 120 సంవత్సరాలు బ్రతికేవారు వున్నారు. జరగల్ గా మాట్లాడాలి తప్ప విభజించి మాట్లాడడం న్యాయం కాదని ప్రతినిధులక అందరికి మనవి చేసుకుంటున్నాను. (ఇంటరప్షన్) Cow అన్నారు. Cow అన్న మాటకు అర్థం చెప్పడంలేదు. అదర్ యానిమల్స్ అంటే వీటి తాలూకు జంతువులు తప్ప అన్నీ కావు, అన్నీ అంటే జీవరాసులు అన్నిటికి వర్తించివుండవలసింది. వంకా సత్యనారాయణగారు, నాగిరెడ్డిగారు అంతా వేదాంతం చెపుతారు. దేవుడు లేడు అని చెపుతూనే రాత్రి తెల్లవారులూ దేవుడి దగ్గర పూజ చేస్తూ వుంటారు. నేను ఎడ్యుకేషన్ మినిస్టరుగా వుండగా ఎన్నిటిలో వారు ఇంటర్ ఫియర్ అయ్యారో చెప్పలేను. పద్ధతులు మంచివిగా వుంటే దేశానికి అనుకూలంగా వుంటే అవసరం వచ్చినప్పుడు యాక్టు మారుస్తున్నాము. ఇక్కడ బిల్లులు మారుస్తున్నాము. అసెంబ్లి యెందుకు? ఎప్పుడెప్పుడు దేశానికి ఏది అవసరమో అది పాస్ చేసుకొని దేశాన్ని పనికివచ్చే పద్ధతులు చేయడానికి తప్ప మన యిష్టాను సారంగా చెప్పడం కాదు.

(శ్రీ ఎం. నాగిరెడ్డి :—శాత్రులు పూజ చేయడం ఏమిటి ?

(శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—దేవుడికోసం పగలు చేస్తే ఎవరయినా చూస్తారని. ఇది చాలా ఉత్కృష్టమైన బిల్లు. ఈ బిల్లును ఇప్పటికైతే వారాష్ట్ర ప్రభుత్వం తెచ్చినది. దీనికి మీరందరు సహకరించి యథానిమస్ గా పాస్ చేయాలని కోరుతున్నాను.

Mr Chairman :—The question is :

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Prohibition of Cow Slaughter and Animal Preservation Ordinance, 1976 promulgated by the Governor on the 19th December, 1976."

The Motion was negatived.

Mr, Chairman :—The question is :

'The Andhra Pradesh Prohibition of Cow Slaughter and Animal Preservation Bill, 1977 be taken into consideration",

(శ్రీ ఎం. నాగిరెడ్డి :—అదర్ యానిమల్స్ అన్నారు అదర్ యానిమల్స్ డెఫినిషన్ ఏమిటి ?

(శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—గోవు అంటే ఆవు అనే కాదు, ఎద్దు, దున్న, దూడ, పనిచేయటమంటివి అని అర్థం. పనికివచ్చే జంతువులలో ఎడ్లు, బోతులు వున్నాయి. దేశానికి అవసరం అయితే జంతువులో 15 సంవత్సరాల ఆయుర్దాయం అన్నారు. నిమిషం పుట్టగానే చచ్చేవి వున్నాయి. 5 సంవత్సరాలకు చచ్చిపోయేవి వున్నాయి. 15 సంవత్సరాలు వున్నవి వున్నాయి. మనుష్యులు కూడా 60 సంవత్సరాలు బ్రతికితే గొప్ప ఆయుర్దాయం, 100 సంవత్సరాలు బ్రతికినవారు వున్నారు. 75 సంవత్సరాలు బ్రతికేవారు వున్నారు, 120 సంవత్సరాలు బ్రతికేవాళ్ళు వున్నారు. జరగల్‌గా మాట్లాడాలి తప్ప విభజించి మాట్లాడడం న్యాయం కాదని ప్రతినిధులందరికి మనవి చేసుకుంటున్నాను. (ఇంటరప్షన్) Cow అన్నారు. Cow అన్న మాటకు అర్థం చెప్పడంలేదు. అదర్ యానిమల్స్ అంటే వీటి తాలూకు జంతువులు తప్ప అన్నీ కావు, అన్నీ అంటే జీవజాతులు అన్నిటికి వర్తించివుండవలసింది. వంకా సత్యనారాయణగారు, నాగిరెడ్డిగారు అంతా వెదాంతం చెపుతారు. దేవుడు లేడు అని చెపుతూనే రాత్రి తెల్లవారులూ దేవుడి దగ్గర పూజ చేస్తూ వుంటారు. నేను ఎడ్యుకేషన్ మినిస్టరుగా వుండగా ఎన్నిటిలో వారు ఇంటర్ ఫియర్ అయ్యారో చెప్పలేను. పద్ధతులు మంచివిగా వుంటే దేశానికి అనుకూలంగా వుంటే అవసరం వచ్చినప్పుడు యాక్టు మారుస్తున్నాము. ఇక్కడ బిల్లులు మారుస్తున్నాము. అసెంబ్లి యెందుకు? ఎప్పుడెప్పుడు దేశానికి ఏది అవసరమో అది పాస్ చేసుకొని దేశానికి పనికివచ్చే పద్ధతులు చేయడానికి తప్ప మన యిష్టాను సారంగా చెప్పడం కాదు.

(శ్రీ ఎం. నాగిరెడ్డి :—గాత్రులు పూజ చేయడం ఏమిటి ?

(శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—దేవుడికోసం, పగలు చేస్తే ఎవరయినా చూస్తారని. ఇది చాలా ఉత్కృష్టమైన బిల్లు. ఈ బిల్లును ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చినది. దీనికి మీరందరు సహకరించి యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాను.

Mr. Chairman :—The question is :

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Prohibition of Cow Slaughter and Animal Preservation Ordinance, 1976 promulgated by the Governor on the 19th December, 1976."

The Motion was negatived.

Mr, Chairman :—The question is :

"The Andhra Pradesh Prohibition of Cow Slaughter and Animal Preservation Bill, 1977 be taken into consideration",

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2 TO 19

Mr. Chairman :—The question is :

"The Clauses 2 to 19 do stand part of the Bill".

The Motion was adopted and Clauses 1 to 19 were added to the Bill.

Mr. Chairman :—The question is :

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

The Motion was adopted, and Clause 1, Enacting Formula and Long Title were added the Bill.

Sri Sagi Suryanarayana Raju :—Sir, I beg to move:

"The Andhra Pradesh Prohibition of Cow Slaughter and Animal Preservation Bill, 1977 be passed",

Mr. Chairman :— Motion moved.

Sri Syed Hassan:—Some points were raised by me and the Minister has not replied them. One was that in addition to Muslims, Harjans, Parsies and Christians taking the meat: this being highly proteinic food, it is being taken as food.So, what alternative arrangements have been made for those who cannot afford to have other proteins? The second point is that most of the persons who are in this trade would be effected. What arrangements are being made for thos persons who are likely to be affected by this Act, as in the case of Goldsmiths. When the Gold Control Order was passed, those who were in that trade were provided with alternative livelihood. In this case what is being done? Thirdly, as has been stated--because the sentiments of our respected leader Acharya Vinobha Bhave are affected, immediately the ordinance has been brought and it is being made as a legislation to-day. How about us whose sentiments would be hurt by having this piggery by advancing loans etc. Is the Government extending it to piggery?

(శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—వంది మాంసాన్ని హిందువులలో తినేవారున్నారు కదా. మహమ్మదీయులు గోమాంసం తినాలంటే మినహాయించి వదలివేసినని ఉన్నాయి కదా. అవి చౌకగా కూడా వస్తాయి.

Sri Syed Hasan :—What are the exemptions given ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—చేపలున్నాయి, కోళ్ళున్నాయి. ఎన్నో రకాల మాంసములున్నాయి. ఒక్క గోవు గురించే బాధపడితే ఎట్లా ?

శ్రీమతి కె. ఈశ్వరీబాయి :—గోమాంసాన్ని షెడ్యూల్డ్ కులాల వారు తింటారని హానవ్‌గారు చెప్పారు. నాకు తెలిసినంతవరకు షెడ్యూల్డు కులాల వారు తింటారని తెలియదు. క్రొత్తగా వింటున్నాను.

Mr. Chairman :—The question is:

'That the Andhra Pradesh Prohibition of Cow Slaughter and Animal Preservation Bill, 1977 be passed."

The Motion was adopted, and the Bill was passed. 12-40 noon

Statutory Resolution disapproving the Jawaharlal Nehru Technological University (Amendment) Ordinance, 1977.

Sri C.V.K. Rao :—Sir, I beg to move:

"That this House disapproves the Ordinance called the Jawharlal Nehru Technological University (Amendment) Ordinance, 1977 promulgated by the Governor on 20th January, 1977."

Mr. Chairman :—Resolotion moved.

The Jawaherlal Nehru Technological University (Amendment) Bill, 1977.

Sri B. Srirama Murthy :—Sir, I beg to move : "That the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1977 be taken into consideration."

Mr. Chairman :—Motion moved.

శ్రీ సి.వి.కె. రావు:—అధ్యక్షా, రెండు ఎమర్జెన్సీలు పోయాయి కాని ఆర్డినెన్సులు అట్లాగే ఉన్నాయి. డిక్టేటరు షిప్ పోయింది. అనుకుంటున్నాం. కాంగ్రెసు ప్రభుత్వం వారు ఇంకా డిక్టేటరుషిప్ ఉండాలని అనుకుంటున్నారేమో తెలియదు కాని ఇకముందు ఇటువంటి ఆర్డినెన్సులు రాకుండా ఉండాలని నేను కోరుతున్నాను. టెక్నలాజికల్ విశ్వ విద్యాలయానికి డబ్బు రాబట్టడానికి జనవరిలో ఆర్డినెన్సులు వచ్చినప్పటికి అమలులో పెట్టడానికి లేదు. శాసనసభ అంటే లెక్కలేదు. శాసన సభ్యులు చెప్పేది లెక్కలేదు. ఈ ప్రొసీడింగ్స్ లెక్కలేదు. మంత్రుల నోటినుంచి వచ్చే దానిని బట్టే ప్రజలు ఏమైనా తెలుసుకోవాలి. ఐతే ఇప్పుడు శాసనసభలు నామమాత్రం సంస్థలుగా ఉండేరోజులు పోయాయి. ఏదైనా అర్జంటుగా చర్చించవలసిన విషయం ఉంటే శాసన సభ్యులకు నోటీసు ఇవ్వవచ్చును. సాధ్యమైనంత వరకు వారి తెడద నుండి తప్పించుకోవాలని చూడడం

పనికిరాదు. నేను వెళ్లిపోయిన గవర్నరుగారితో ఈ సమస్యపై చర్చించాను. ఆయన కూడా ఇష్టపడింది లేదు. వీహారు గవర్నరుగా ఉన్నప్పుడు ఆయన శాసన సభను సమావేశపరచకుండా చేసినప్పుడు సంతకం పెట్టుదలచుకోలేదని తోసివేసానని ఆయన చెప్పారు. ప్రజాస్వామికానికి సంబంధించి సత్సాంప్రదాయాన్ని అమలులో పెడతారని ఆశిస్తున్నాను. ఈ జెక్నలాజికల్ విశ్వవిద్యాలయం 1972లో వచ్చింది. శాసనమైన తరువాత ఈ విశ్వవిద్యాలయం ఏ విధంగా పని చేస్తున్నదో ఆర్థిక సౌష్టవం లేకపోవడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటో తెలియజేస్తే బాగుండేది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని యు.జి.సి. నుంచి కాని బాంకులనుంచి కాని మరొక పద్ధతిలో కాని డబ్బు తీసుకోడానికి ఈ విశ్వవిద్యాలయానికి అవకాశం లేకపోతే ఏ పద్ధతిలో పని చేస్తూ వచ్చింది ఇంత కాలం? నామ మాత్రంగా పని చేసిందా? శాసనసభ ముందు ఏ వివరాలూ లేవు. సుమారు నాలుగు సంవత్సరాలైనా తరువాత డబ్బు రావడం విషయంలో కొరతగా ఉందని అన్నారు. డబ్బు రావడానికి ఎవరు అడ్డు వచ్చారు? జెక్నలాజికల్ యూనివర్సిటీ పెట్టినప్పుడు ఇది మంచిదే అన్నాం. మన దేశంలో ఇది బహుశా: ఈ విధమైన విశ్వవిద్యాలయాల్లో ఇది రెండవది అనుకుంటాను. ఏదైనా శాసనంచేసినప్పుడు దానికి అమలులో ఏ విధమైన ప్రతిబంధకాలు ఏర్పడినప్పటికి వాటిని ఇతర రూపాలలో తొలగించడానికి పూనుకున్న తరువాతనే అవసరమైన సవరణ శాసనానికి పూనుకోవాలి. ప్రతిబంధకాలు ఏర్పడడానికి కారణం ఏమిటో చెప్పకుండా ఈ శాసనం తీసుకురావడం సరైనదీ కాదు. నా లెక్క ప్రకారం ప్రతిబంధకాలు రాకూడదు, స్టాట్యూట్ బుక్‌లో ఈ విశ్వవిద్యాలయం నిర్మాణమైనప్పటికి ప్రతిబంధకాలు ఎక్కడ నుంచి వచ్చాయి, ఎందుకు వచ్చాయి? కేంద్ర ప్రభుత్వం నుంచి కాని యు.జి.సి నుంచి కాని బాంకుల నుంచి కాని డబ్బు తీసుకోకూడదని ఇక్కడ శాసన చేయలేదు కదా. సర్వాధికారాలతో విశ్వ విద్యాలయం శాసనం ద్వారా నిర్మించబడ్డప్పుడు అది పని చేయడానికి ప్రతిబంధకాలు వచ్చాయంటే పరిపాలనా యంత్రాంగంలో చాలా అవకతవకలు ఉన్నాయని అనుకోవాలి అర్థం చేసుకోలేదన్న మాట. కంసెన్ట్ ఆఫ్ ది హౌస్ అవుతుంది. ఒక శాసన చేసిన తరువాత అది అమలు కాకుండా వ్యవహరించి, సవరణ వచ్చే వరకు అమలు చేయకపోతే ఈ సభను కించపరచినట్లు అవుతుంది. దీనికి సంబంధించిన వివరాలు పూర్తిగా అందచేయాలని కోరుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:— అధ్యక్షా మహాశయా, ఈ బిల్లును బలపరుస్తూ దీనికి కాస్త పూర్వరంగంలోకి వెళ్ళవలసిన అవసరం ఏర్పడిందని నేను మనవిచేస్తున్నాను. రాజ్యాంగం ప్రకారం మన అసెంబ్లీకి ఉన్న అధికారాను ఆధారము చేసుకొని ఈ జవహర్‌లాల్ నెహ్రూ జెక్నలాజికల్ యూనివర్సిటీని మనం ఏర్పాటుచేసుకున్నాము. ఇది మన రాష్ట్రానికి సంబంధించిన సబ్జెక్టు. మన అసెంబ్లీకి అథారిటీ ఉన్నది. ఆ సందర్భంలో ఇండియాలోనే ఒక మోడల్ యూనివర్సిటీని మనం ఏర్పాటు చేసుకుంటే, దాని ఉద్దేశాలు చాలమంచిని అయ్యింది

కేవలం థియరీయే కాకుండా అదే యూనివర్సిటీలో అన్ని ఫెకల్టీకి కూడా ప్రాక్టికల్ ఏస్పెక్టుతో ట్రెయినింగు ఇచ్చి ఆ డిగ్రీ పుచ్చుకోగానే డైరక్టుగా ఫ్యాక్టరీలోగాని ఇతర వర్క్స్ ఎగ్జిక్యూషన్‌లోగాని వెళ్ళడం కోసం వీలుఅయినటువంటి, ఒక ఆదర్శమైనటువంటి యూనివర్సిటీని మనం ఏర్పాటు చేసుకున్నాము. అసలు మన దేశం ఎప్పుడూ కూడా ఆఖరునే ప్రారంభిస్తూ ఉంటాము. అయినప్పటికీ భారత దేశంలో మొట్టమొదటసారిగా మనం దీనిని ప్రారంభించాము. ఇంగ్లండు గాని, ఫ్రాన్సుగాని, జర్మనిగాని, సోవియట్ యూనియనుగాని అక్కడ ఈ టైపు యూనివర్సిటీనే పనిచేయడమువల్ల ఇంజనీర్సు అందరూ కూడా దేశము యొక్క అభివృద్ధిలో డైరెక్టుగా పాల్గొని దేశానికి ఉపయోగకరంగా ఉంటున్నారనే అనే 12-50 p. m.
దృష్టితో మనం ఈ యూనివర్సిటీ ఏర్పాటుచేసుకున్నాము. చేసుకుంటే సెంట్రల్ గవర్నమెంటులో ఉన్నటువంటి ఆనాటి విద్యాశాఖామాత్యులకి ఇది ఇష్టము లేదు. అట్లాగే యు. జి. సి. చైర్మనుగారికి మన రాష్ట్రీ అసెంబ్లీ అధికారాలను క్వశ్చన్ చేసే అధికారం ఆయనకి లేదు. అందుచేత ఆనాటి నుంచి నేటివరకు కూడా యు.జి.సి. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీని గుర్తించలేదని మాత్రం నేను మీకు మనవి చేస్తున్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వం ఎందుకు దాచిందో నాకు తెలియదుగాని మావునుకి ఈ విషయం చెప్పి ఉండాలి అన్నమాట. ఈరోజువరకు వారు గుర్తించలేదు. కాని ఇండియాలో ఉన్నటువంటి అన్ని యూనివర్సిటీలు, మెజారిటీ యూనివర్సిటీలు మన యూనివర్సిటీయొక్క డిగ్రీలను గుర్తించినవి. గుర్తించడమే కాకుండా ఇది చాలా బాగున్నది అని చెప్పడము కూడా జరిగింది. ఇది మోడల్‌గా తీసుకొని ఇతర యూనివర్సిటీలు పోగుడుతున్న సందర్భంలో కేవలం కొంతమంది వ్యక్తుల యొక్క రుచులకు అనుగుణ్యంగా లేదని, మనం ప్రత్యేకంగా టెక్నలాజికల్ యూనివర్సిటీని ఏర్పాటుచేశాము అనే కోపము కొద్ది మన యూనివర్సిటీని డెవలప్ కానీయకుండా నేటివరకు రికగ్నైజ్ చేయలేదు సరికదా యు. జి. సి. వారు మనకు గ్రాంటు ఏమీ ఇవ్వలేదు. ఈ సందర్భంలో మాత్రం మనయొక్క తీవ్ర అసంతృప్తిని, మనయొక్క కోపాన్ని వ్యక్తీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు ఈ బిల్లు రావడానికి కారణం ఏమిటి అంటే కేవలం మన రాష్ట్రీ బడ్జెటునుంచే వీటిని మీట్ అవుతున్నాము. దీనికి బిల్డింగ్సు లేవు. వర్కుషాపు లేదు. కేంపస్ లేదు. అందుచేత ఈ రాష్ట్రీ బడ్జెటు నుంచి మాత్రమే మీటు అవడంవల్ల మనం అనుకున్న ఆశయాన్ని సాధించ లేకపోతున్నాము. ఇప్పుడయినా యీ ఎమెండుమెంటు పాస్ అయిన తరువాత నయినా రాష్ట్రీ ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటు మీద ప్రివేల్ అయి రికగ్నిషన్ తీసుకొని గ్రాంట్సు పట్టుకొచ్చి దీనిని ఒక ఆదర్శమైనటువంటి యూనివర్సిటీగా డెవలపు చేయడం కోసం ప్రభుత్వం పూనుకుంటుందని, యీ సిస్టమ్ చాలా మంచిదని మద్రాసువాళ్ళుగాని, కేరళవాళ్ళుగాని, యు. పి. బీహారువాళ్ళుగాని మీరందరూ ఆమోదించారు కనుక ప్రభుత్వం తప్పకుండా పూనుకోవాలని కోరుతున్నాను. ఆనాడు నూరుల్ హసన్ గారికి ఇష్టములేదు కనుక దానినే మోడల్‌గా పెట్టుకుంటామని వాళ్ళందరూ అనుకున్నా ఆ పని వెనక్కు పోయింది. అందు

కోసం ఒక మంచిపనిని మనం ప్రారంభించినపుడు మన సమాజ పురోభివృద్ధికి, పైగా టిఫిక్‌గా మన దేశము ముందుకుపోవడం కోసము సిస్టమ్‌లో ఉన్నటువంటి లాప్సెస్‌ను తీసివేసి ఇది ఒక మోడల్ యూనివర్సిటీగా పెట్టుకొని ప్రాక్టికల్ ఏస్పెక్టు శాండ్విచ్ కోర్సెస్ అవీ అన్నీ ఇందులో ప్రవేశ పెట్టి అభివృద్ధి చేద్దామంటే సెంట్రల్లో ఒక వ్యక్తికి ఇష్టములేదు కనుక దానిని డెవలపు కానీయకుండా, దీనిని ముందుకు పోనీయకుండా అడ్డుపెట్టాడు. ఆ పెద్ద మనిషి ప్రస్తుతం లేడు అనుకోండి. ఏమైనప్పటికి అడ్డుపడడం అనేటటువంటిది మన లెజిస్లేటర్‌ని అవమానపరచడం వాళ్ళకు లేని అధికారాలను వినియోగించుకొని మన లెజిస్లేచర్ పాస్‌చేసినటువంటి చట్టాన్ని అమలులో పెట్టేప్పుడు డబ్బు ఇవ్వకుండా పీకి పిసికే పద్ధతిని వారు ప్రవేశపెట్టారు. ఇప్పటికయినా ప్రభుత్వము ఈ విషయాన్ని సెంట్రల్ గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చి అక్కడ నుంచి గ్రాంట్సు తీసుకోవడం కోసం ఇంకా ఈ డిపార్టుమెంటుని పెంచడం కోసం ఇంకా దీనిని అభివృద్ధిచేయడం కోసం ప్రయత్నం చేస్తుందని నేను మనవిచేస్తూ ఈ బిల్లుని నేను బలపరుస్తున్నాను అని తెలియపరుస్తున్నాను.

Sri Syed Hasan:—Sir, as informed earliar, mere starting of educational institutions. i.e. P.G.Centres or Universities are of no use. There is no credit to any Government also. What actually to be seen is whether the standard of education is raised or the Universities or the P.G. Centres which have been started, were able to produce students with sefficient knowledge and qualifications which could be useful for the country or which is also acknowledged or accepted by other countries have to be looked into. We are sorry to know that there is so much confusion found in this regard.

Sir, taking the advantage of the Emergency, they re-shaped the entire Act of the Universities. Earlier there was a Graduates' Constituency and the representatives were sent to the Senate. Similarly, the Legislative Assembly and Legislative Council have to take a person among themselves to send to the University Senate. Taking advantage of the Emergency certain changes have been made and there were no elections. The Act empowred the Government to nominate the persons from the Assembly and the Council. Is it a step towards sdvancement or we are going back has to be seen.

In the Statement of Objects and Reasons, it was stated as follows:

"The Jawaharlal Tehru Technological University Act, 1972 did not contain the provisions similar to those contained in the other University Acts in force inthe State enabling the University to accept funds from the Government of India or the State Government or the University Grants Commission or to borrow money from a Bank or Corporation or imposing on the University any restrictions in respect of its financial matters. It was considered necessary to include such provisions also in the Act of 1972 aforesaid."

As you have seen in papers, the Osmania University is running with Rs.26 lakhs short of income. Because the Vice-Chancellor has influence with the Chief Minister he is running to Government for aid and assistence. Under these circumstancds, there is no repsesentative body and all are nominated members. We must know as to how the money should be borrowed either form the State Government or from the Central Government or from the Bank or Corporation. We must also see that the amount borrowed would be utilised properly.

We have also seen on the other day and I represented that the Vice Chancellor of the Agrioultural University is to retire this month. There are so many charges of corruption and the details are coming, in the Weekly by name "Anti-Corruption". Many details have been published and still details of corruption are coming. If powers are given to only Vice—Chancellor and they are made autonomous overlooking the representative bodies, how would you expect proper functioning of these Institutions? These are the Institutions which produce future generations. If corruption prevails there' what would be the position? If there is no sign of democracy in such Institutions, there is no hope of furtherence of brightness in these Institutions and getting of brighter students.

So, I request that under this situation first bring changes and come back to the democratic method of selecting Syndicate Members and Senate Members. Then you come forward with your proposals for which the Jawaharlal Nehru Technological University (Amenment) Bill, 1977 has been brought before us Till such time I sussest that this Bill be withdrawn.

(శ్రీ) అనంత వెంకటరెడ్డి :— అధ్యక్షా, నేను దీనిని బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేయదలచుకున్నాను. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం చట్టాన్ని 1972 లో సభలో పాస్ చేశాము. ఈ నాలుగు సంవత్సరాలు యీ విశ్వవిద్యాలయం ఎంతో, 22 ఒడుదుడుకులలో, కష్టాలలో నడుస్తున్నది. ఇతర విశ్వవిద్యాలయాలు మన ప్రభుత్వం నుండి, కేంద్ర ప్రభుత్వం నుండి, యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ నుండి ఫండ్స్ స్వీకరిస్తున్నప్పుడు ఈ విశ్వవిద్యాలయానికి కూడా అలాంటి అవకాశం వుండటం అత్యంత అవసరం. కనుక అలాంటి ఫండ్స్ సంపాదించటానికి మనం కృషి చేయాలి. ఇచ్చిన నిధులను కూడ మనం సద్వినియోగ పర్చుకోటానికి కొన్ని రిస్ట్రిక్షన్స్ పెట్టారు. ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకొని మన విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) వి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనలను హృదయపూర్వకంగా అంగీకరిస్తూ వారికి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. పెద్దలు చెప్పినట్లు యిది ఎలాంటి కాంట్రవర్శి లేని సవరణ బిల్లు. వారు చెప్పినట్లు ఈ విశ్వవిద్యాలయం మంచి ఆశయాలతో ఏర్పాటు చేయబడింది. ఇది అభివృద్ధి కావాలి, దానికి కావలసిన ఆర్థిక వనరులు సమకూర్చుకోవాలి. దానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇంకా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రావాలని ఆశ

పడుతున్నాము. కేంద్ర ప్రభుత్వం మంచి వైఖరి అవలంబించి వున్న పరిస్థితిని అవగాహన చేసుకొని ఈ విశ్వవిద్యాలయానికి కావలసిన నిధులను సమకూరుస్తుందనే ఆశ నాకు గట్టిగా వుంది. యూనివర్శిటి గ్రాంట్స్ కమీషన్ నుండి ఇప్పటివరకూ ఏ విధమైన నిధులు రావడం లేదు, వారు గుర్తించలేదు అని సభ్యులు చెప్పారు క్వశ్చన్ ఆఫ్ రికగ్నిషన్ లేదు. మనకు హక్కు వుంది. మనం చట్టం చేసిన తరువాత గుర్తించవలసిన అవసరములేదు. యూనివర్శిటి షుడ్ ఎడ్మిట్ దిస్ యూనివర్శిటీ. కాని వారు గ్రాంటు ఎడ్మిట్ చేయడంలేదు. యు.జి.సి. వారిని ఒప్పించి, కేంద్ర ప్రభుత్వం కూడా సానుభూతి వైఖరి చూపి రాబోయే రోజుల్లో గ్రాంటు వచ్చేట్లు ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను. సి. వి. కె. రావు గారు మాట్లాడుతూ ఆర్డినెన్సెస్ స్పేరింగ్‌గా యుపయోగించాలని చెప్పారు. తప్పనిసరి అయిన పరిస్థితిలో మాత్రమే యి ది వాడుకోవాలని నేను గుర్తిస్తున్నాను. ఆజెండణలేని పద్ధతులలో మాత్రమే వుయ్ విల్ హావ్ టు రెసోర్ ది ఆర్డినెన్సెస్. ప్రస్తుత నిధులు అంగీకరించటానికి కారో చేయటానికి అవకాశం లేదు. ఇతర విశ్వవిద్యాలయాలో ప్రావిజన్ వుంది. ఈ విశ్వవిద్యాలయంలో లేదు కనుక ఇక్కడ ఇప్పుడు ఎడాప్ట్ చేస్తున్నాము. మిలిగిన విశ్వవిద్యాలయాలలో వున్న అంశాలను మాత్రమే పొందుపరచడం తప్ప కొత్తగా ఏమీ లేవని మనవి చేస్తున్నాను. ఉన్నత స్థాయిలో విద్యావకాశాలను, సాంకేతిక విద్యావకాశాలను కలుగచేయటానికి అవకాశం వుంది కనుక ఈ సవరణను ఏకగ్రీవంగా అమోదించాలని కోరుతున్నాను.

Chairman ; The question is:

1.00 p.m. "That this House disapproves the Ordinance called the Jawaharlal Nehru Technological University (Amendment) Ordinance, 1977 promulgated by the Governor on 20th January, 1977."

The motion was negatived and the statutory resolution was lost.

Chairman :—The question is :

"That the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1977 be taken into consideration."

The motion was adopted.

Chairman :—The question is ;

"Clause 2, 3 do stand part of the Bill"

The motion was adopted and Clauses 2, 3 were added to the Bill.

Chairman :—The question is :

Clause 1, Enacting Formula and longa Title do stand part of the Bill.

The motion was adopted.

Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri B. Sriramamurthy:— Sir, I beg to move :

"That the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1977 be passed."

Chairman :—Motion moved.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—ఒక క్లారిఫికేషన్ కావాలి. నేనిది ఏ వ్యక్తి మీదా దురభిప్రాయంతో చెప్పడంలేదు. మనం యిదివరకు ఈ యూనివర్శిటీకి ఇంజనీరింగ్ అనుభవం వున్న టి. ఆర్. దాసుగారిని వైస్‌ఛాన్సలర్‌గా వేయడం జరిగింది. ఇదివరకు వైస్‌ఛాన్సలర్‌ను ఎప్పాయింట్ చేసేటప్పుడు ఒక సాంప్రదాయాన్ని అనుసరించారు. టెక్నికల్ పర్సన్స్‌ను ఎప్పాయింట్ చేస్తూవుండేవారు. తరువాత ఆల్ ఆఫ్ ఎ సడెన్‌గా ఐ.ఎ.ఎస్.ను వైస్‌ఛాన్సలర్‌గా నామినేట్ చేశారు. తప్పులు చేయకుండా, హానెస్ట్‌గా పని చేయటానికి టెక్నికల్‌గా అనుభవం వున్నవారిని వైస్ ఛాన్సలర్‌గా వేయడం ద్వారా వీటి అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు వుంటాయి. వారు ఎక్కువగా కృషి చేస్తారు. కనుక అటువంటి సాంప్రదాయాన్ని వదిలి ఐ.ఎ.ఎస్. వారిని ఎందుకు నామినేట్ చేస్తున్నారో, ఎందుకు యిలాంటి మార్పు చేస్తున్నారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ) బి. (శ్రీ)రామమూర్తి :—ఇది చాలా కాలంక్రింద ఎప్పాయింట్ చేయడం జరిగింది. ఇప్పుడు దాని గురించి డిస్కస్ చేయడం నాకు యిష్టంలేదు. గౌరవ సభ్యులు ప్రకటించిన అభిప్రాయాలు, చేసిన సూచనలు నేను పూర్తిగా గుర్తిస్తూ వున్నాను. ప్రభుత్వం వాటిని దృష్టిలో పెట్టుకొంటుందని మనవిచేస్తున్నాను.

Sri Syed Hasan .—I have also raised a point whether the Government is considering to bring in the legislature any legisiation wherein the democratic process of getting graduates constituency back and also election through the Assembly and Legislative Council will be provided.

(శ్రీ) బి. (శ్రీ)రామమూర్తి :—ఇది టెక్నికల్ యూనివర్శిటీకి సంబంధించిందే కదా, మొత్తంగా దేశంలోని యూనివర్శిటీలలో ఎలక్టెడ్ రిప్రజెంటేషన్ ఏ పద్ధతిలో వుండాలనేది డిస్కషన్ జరుగుతూ వుంది.

(శ్రీ ఫి. జనార్ధన రెడ్డి:—ఈ యూనివర్శిటీ హెడ్ ఆఫీసు వరంగల్లులో వుంటుందని మొదట చెప్పారు. ఇంజనీరింగ్ కాలేజీలు అక్కడే వున్నాయి. దానికి భిన్నంగా హెడ్ ఆఫీసు వేరే చోట పెట్టడం జరిగింది. ఆ యూనివర్శిటీలో చాలా మంది స్టాఫ్ వేరే ప్రాంతాల నుంచి వచ్చి, క్వాలిఫికేషన్స్ లేనివారు కూడా వచ్చి పని చేస్తున్నారని తెలుస్తున్నది. బ్యాంకు నుండి ఒకసారి జారో చేసినప్పుడు తిరిగి ఇచ్చే బాధ్యత యూనివర్శిటీ పైన వుంటుందా, ప్రభుత్వం పై వుంటుందా?

(శ్రీ బి. శ్రీరామమూర్తి:—యూనివర్శిటీ హైదరాబాదులోనే వుంటుంది. ఇంకో చోట వుండే ప్రశ్న లేదు వరంగల్లులో రీజినల్ ఇంజనీరింగ్ కాలేజ్ వచ్చింది అది అక్కడ నడుస్తున్నది. ఆదిగాక అక్కడ యూనివర్సిటీ నడుస్తున్నది కనుక ఈ యూనివర్శిటీ కేంద్రం ఇక్కడ్నుంచి మార్చే ప్రసక్తి లేదు, రాదు కూడా, ఇందులో ఏ విధమైన అనుమానం లేదు. బ్యాంకు నుండి జారో చేసుకోటానికి అవకాశం ఇస్తున్నాము. 50 వేలకు మించి తీసుకోకుండా, ఒకవేళ అవసరం అయితే గవర్నమెంటు ఆమోదం పొందాలని ప్రావిజన్ము. అది అటానమస్ బాడి కనుక వారి బాధ్యతను వారు నెరవేర్చటానికి ప్రభుత్వం సహాయపడుతుంది.

Chairman:—The question is:

"That the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1977 be passed."

The motion was adopted and the Bill was passed.

Half-an-hour discussion

re: Losses Caused by the rates, to the Agriculturists.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ఇప్పుడు ఒకటిన్నర వరకూ బిల్లు తీసుకుందాము. ఒకటిన్నర నుండి రెండు గంటల వరకూ అరగంట చర్చ తీసుకుందాము.

(శ్రీ సి.వి.కె. రావు:— ఇప్పుడు రెండు వరకూ కూర్చుని సాయంత్రం నాలుగు గంటలకు రావడం కష్టం.

Sri K. Ramanadham:—Half an hour disscussion must be fore the closure of the business of the day,

మిస్టర్ చైర్మన్:—బిల్లు సాయంత్రం తీసుకుంటాము. ఇప్పుడు అరగంట చర్చ తీసుకుందాము. దీనికి సి.వి.కె. రావుగారు సమ్మతి స్తే బాగుంటుంది.

(శ్రీ సి.వి.కె. రావు:—నాకు అభ్యంతరం లేదు. సాయంత్రం ఎలాగో సమ్మా వేశం అవుతున్నాము కనుక బిల్లు అప్పుడు తీసుకుందాము, ఇప్పుడు అరగంట చర్చ విషయం తీసుకుందాము.

(శ్రీ సి.వి.కె. రావు:— అధ్యక్షా. ఇది పందికొక్కుల, ఎలకల వ్యవహారం, వాటివల్ల ఎంత నష్టం కలుగుతున్నది అనేదానిపైన చర్చ జరుగుతున్నది. దీనిపై ముందుగా మంత్రిగారు వివరంగా చెబితే బాగుంటుంది. కాని ఇక్కడ ఇందుకు సంబంధించిన మంత్రిగారు లేరు. ఎలుకల మంత్రిగా రెవరండీ?

(శ్రీ) కె. వి. కేశవులు :— ఎగ్రికల్చరల్ మినిస్టరుగారి తరపున నేను సమాధానం చెబుతాను.

(శ్రీ) సి. వి. కె. రావు :— మీరు ఎలుకల మంత్రిగారు కాదండీ, మీరు పిలకల మంత్రి.

మిస్టర్ చైర్మన్ :— ఎగ్రికల్చర్ మినిస్టర్ గారు స్పీకర్ గారి పర్మిషన్ తీసుకున్నారు.

Sri C. V. K. Rao :--Let the Minister make a statement, Then I will talk.

(శ్రీ) కె. వి. కేశవులు :— అధ్యక్షా, మన రాష్ట్రంలో వున్న ఎలుకల సంఖ్య మనుష్యుల సంఖ్యకన్న ఆరేడు రెట్లు వుంటుందని పెద్దలు చెబుతున్నారు. వీటివల్ల ప్రతి సంవత్సరం మనకు ఉత్పత్తి అయ్యే ధాన్యంలో 15 పర్సంటు నాశనం అవుతున్నదని అంచనా. మన రాష్ట్రంలో 96 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంటే దానిలో దాదాపు 12 లక్షల టన్నుల ధాన్యం ఈ ఎలుకల వల్ల, పందికొక్కుల వల్ల నష్టం జరుగుతున్నదని, అందువల్ల మొత్తం రాష్ట్రంలో 181 కోట్ల రూపాయలు నష్టం ప్రతి సంవత్సరం వస్తున్నదని అంచనా వల్ల తెలుస్తున్నది. అధ్యక్షా, నేను నిన్న చొక్కారావుగారు యీ సబ్జెక్టును ట్రాన్సఫర్ చేసినప్పటినుంచి యీ ఎలుకలు విషయంలో స్టడీ చేసాను. కేవలము యీ ఎలుకలు ఏదో తింటున్నాయి అనేది కాదు. యాక్చుయల్ గా దేశానికి అవి ఎంత నష్టము అయిపోతున్నది అనేది ఆలోచిస్తున్నారా, లేదా అనేది చూడాలి. భారత దేశము మొత్తము మీద 800 కోట్లు ఎలుకలు ఉన్నాయి. మన రాష్ట్రములో 25 కోట్లు ఎలుకలు ఉన్నాయని అంచనా. ప్రపంచము మొత్తము మీద శాస్త్రవేత్తల అంచనా ప్రకారము ఉత్పత్తిలో 15 శాతము ధాన్యాన్ని యీ ఎలుకలు నాశనము చేస్తూ 12 కోట్ల రూపాయలను నష్టము చేస్తున్నవి. దీనిని అరికట్టడానికి కేంద్రప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము తగు చర్యలు తీసుకుంటున్నారు. బోనులలో పెట్టి యీ ఎలుకలను చంపడం వంటి శాశ్వతాతలనాటి వస్తున్న అలవాటుల ప్రకారం చంపుతున్నారు. కాని యీ విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వము చాలా కాలమునుండి తగు చర్యలు తీసుకుంటున్నది. వార్ఫర్ 6 అనే మందుతో—అది ఒక విషపదార్థము తోకూడిన దానితో చంపడం జరుగుతున్నది. ఇక్కడ ఇళ్లలో ఉండే ఎలుకలు, పొలాలలో ఉండే ఎలుకలు ఉన్నాయి. ఇళ్లలో ఉండే ఎలుకలు 2 1/2 శాతము నష్టాన్ని కలిగిస్తూ వుంటే పొలాలలో వుండే ఎలుకలు 10 శాతము నష్టాన్ని కలిగిస్తున్నట్లుగా అంచనా వేసారు. వాటిని నాశనం చేయడానికి రెండు పద్ధతులు ఉన్నాయి ఒక పద్ధతి ఏమిటంటే విషపదార్థము పెట్టిలో పెట్టి ఎలుకలను చంపడం. రెండవ పద్ధతి ప్రకారము ఫ్యూమిగేషన్ టాబ్లెట్స్ బోనులో పెట్టి దానిలో మూసివేస్తే అందులో విషంవాయువు తయారవుతుంది. దానితో అవి నాశనం అవుతవి. ఈ కార్యక్రమం చాలా కొద్ది మోతాదులో జరుగుతోంది. అయితే 1976 సంవత్సరం నుంచి సెప్టెంబరులో భారత ప్రభుత్వమునకు కొంత సహాయము చేయడము జరుగుతోంది. కేంద్రప్రభుత్వము 75 శాతము, రాష్ట్ర ప్రభుత్వము 25 శాతము సహాయముద్వారా రాష్ట్రములో 14 జిల్లాలుతీసుకొని అందులో 150 గ్రామాలలో

చాలా ఇన్ సెంటివ్ గా ఇంప్లిమెంటు చేయడము జరిగింది. 14 మంది అసిస్టెంటు డైరెక్టర్లను వారికి కావలసిన సిబ్బందిని కూడా యివ్వడము జరిగింది. ఇది సెప్టెంబరు నుంచి జాన్యువరి వరకు సిబ్బందిని ఏర్పాటు చేయడం పనులు జరగడం జరిగింది. 3, 4 నెలలనుంచి బాగా తీవ్రజరుగుతున్నట్లు అంచనాలుంగా ఉన్నవి. భారత ప్రభుత్వమువారి ఏజెన్సీ కూడా సెపరేటుగా వారి కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే ఎవరు ఎన్ని కార్యక్రమాలు చేసినా సాముహికంగా గ్రామస్తులందరూ కలిసి చేస్తేనే గాని యీ కార్యక్రమం పూర్తి కాదు. ఈ ఎలుకలకు భర్త్ కంట్రోలు లేదు. ఒక ఆడ, ఒక మగ ఎలుక కలిస్తే సంవత్సరానికి 1000 కి పైగా ఎనుకలను ఉత్పత్తి చేస్తాయి. ఈ ఎలుక ఎంత సంతాన వర్ధక జంతువు కే సంవత్సరమునకు 1000 నుండి 8000 వరకు ఎలుకలను ఉత్పత్తి చేస్తాయి. ఇంత తీవ్రంగా ఉత్పత్తి అవుతున్నపుడు ఏదో ఒక తాలూకా చేస్తే అది సరిపోదు. ఈ ఎలుకలను పట్టుకొని ఎక్కడైనా వదిలితే అవి అయిదు మైళ్ల దూరము వరకు నడవడానికి శక్తి కలిగే దిగా ఉంటాయి. రాష్ట్రములో ఒక జిల్లాలో యీ కార్యక్రమము ఆనులు పరుస్తే మరొక జిల్లాలో తలఎత్తడానికి అవకాశము ఉంటుంది. కాబట్టి మొత్తము రాష్ట్రము అంతటా యీ కార్యక్రమాలు ఒకేసారి అమలు జరపాలి అందుకొరకు ప్రత్యేకంగా కార్యకర్తలు సిబ్బంది అందరూ కలిసి చేస్తే బాగుంటుంది. ఈ విషయంలో ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ ట్రయినింగు అనేది రైతులకు యివ్వడము జరిగింది. ఇంతవరకు దీనిలో చేసినటువంటి కృషి తీసుకొని చూస్తే రెండు లక్షల 21 వేలు ఎలుకలు మేము చంపగా భారత ప్రభుత్వము వారి యాజమాన్యము క్రింద ఉన్నటువంటి ఏజెన్సీ ద్వారా 16,14,000 ఎలుకలను చంపివట్లు రిపోర్టు మాదగ్గర ఉంది. ఏమయినా మేము రెండులక్షలు చంపినా. వారు 16 లక్షలు ఎలుకలను చంపినా యీ ప్రాబ్లమ్ సాల్వ్ కాదు నేను బాధపడుతున్నది ఏమిటంటే యీ రోజున 180 కోట్ల రూపాయలు నష్టము జరుగుతున్నది. 85 కోట్ల ఎలుకలు 180 కోట్ల ధాన్యమును నష్టము చేస్తున్నవి. దానికోసము ఆ నష్టము రాకుండా తీవ్రంగా శ్రద్ధ తీసుకోవాలి ఇపుడు ఒక ఎలుకను చంపడానికి ఎంత ఖర్చు అవుతున్నది అంచనా వేస్తే నగటున ఎలుకకు 30 పైసలనుండి 50 పైసలు పెట్టుకున్నా 12 కోట్ల రూపాయల ఖర్చుతో యీ బాధను నివారించడానికి అవకాశము ఉంటుంది. ఫిలిచిన్స్ దేశంలో అయితే కాంట్రాక్టు బేసిస్ మీద ఎలుకలు తోకలు తెస్తే తోకకు రెండు పైసలు చొప్పున యిస్తామని ప్రకటించారు. ఈ విధంగా కొన్ని ఉపాయాలు కనిపెట్టారు వారు. ఇంకొకటి ఏమిటంటే బ్యూటీ కంటెస్ట్ లో ఎంతమంది అందమైన అమ్మాయిలు ఎన్ని తోకలు తీసుకువస్తే అంత అందమైన అమ్మాయిలకి పారితోషికం యిస్తామన్నారు. మనదేశములో అయితే నెల్లూరు జిల్లాలో నాకు వచ్చిన భోగట్టా ప్రకారం ఒక ఎలుకను చంపడానికి 25 పైసలనుంచి 35 పైసల చొప్పున యిస్తూ ఉంటే కొంతమంది యానాదులు యీ ఎలుకలను చంపుతున్నట్లు తెలుస్తున్నది, ఏది ఏమయినా యీ ఎలుకల బాధ నివారణ కోసము సభ్యులు కనక ఏమన్నా సజెషన్స్ యిస్తే దానిని తప్పక స్వీకరిస్తానని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.వి.కె. రావు:—అధ్యక్షా, యిపుడు రాష్ట్రములో ఎలుకల బెడద చాలా తీవ్రంగా ఉన్నది అందుకు సందేహము లేదు. అయితే యీ ఎలుకల గురించి మనము ఆలోచిస్తే వంట యింటిలోనూ తిరుగుతూ ఉంటాయి. సర్వాంతర్యామి అయిన భగవంతుడు కూడా ఎక్కడయినా ఉండకుండా ఉండడము బరుగుతుందేమోగాని యీ ఎలుకలు మాత్రము అన్నిచోట్ల ఉంటాయి. బహుశా యివే భగవంతుడేమో కూడా అనిపిస్తుంది. ఇపుడు యీ ఎలుకల విషయంలో ప్రభుత్వముచారు తగిన శ్రద్ధ తీసుకోవడము లేదు అనడానికి లేదు కాని యీ ఎలుకల బెడద చాలా గొప్పది. మంత్రిగారు ఫీలిపిన్స్ దేశంలో కూడా కొన్ని ప్రయోగాలు చేయడము జరిగింది. అక్కడ ఎలుకల తోకలు కత్తిరించి తీసుకువస్తే బహుమతులు యివ్వడము జరిగింది. అక్కడ 1950 నుండి యీ కార్యక్రమం జరిగి చాలా భాగం అరికట్టడం జరిగింది. మంత్రిగారు యీ ఎలుకలు ఎన్ని పిల్లలను పుట్టించగలవో లెక్కలు చెప్పారు. శాస్త్రరీత్యా రెండు ఎలుకలు 400 నుండి 500 వరకు పిల్లలను పుట్టిస్తాయనేది శాస్త్రములో ఉంది. ఏమయినా యీ ఎలుకలు మన రాష్ట్రంలో 125 కోట్ల రూపాయల విలువగల ఆహార ధాన్యానుల నష్టము కలిగిస్తున్నవి. 95 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను తినివేస్తున్నాయి. పిటీతో విపరీతమైన బెడద. ఇక్కడ ఉన్న స్టేట్ లైబ్రెరిలలో ఉన్న అమూల్యమైన బుక్కులను యీ ఎలుకలు కొట్టివేస్తున్నాయి. శాసన సభ హాస్టల్లలోని మంచాలపైన కంచాలలోను అవి చొరబడి నానా భీభత్సము చేస్తున్నాయి. నేను యీవిషయంలో అగ్రికల్చరల్ డిపార్టుమెంటు వారికి ఫోను చేసాను. ఈ ఎలుకలను చంపే విధము మూడు రకాలుగా చేస్తున్నారు. ఫ్యుమిగేషన్ పద్ధతి ఒకటి. ఇళ్లలో తిరిగే ఎలుకలను యీ పద్ధతి ప్రకారము చంపడము జరుగుతున్నది. కాని యీ పద్ధతి వల్ల కొంత భయము ఉంది. ఆ మందులో ఉన్న విషపదార్థము ఇంటిలోని ఆహార వస్తువులపై సోకుతుందనే భయము ఒకటి ఉంది. డిపార్టుమెంటు ఎంతడబ్బు ఖర్చు పెడుతోందో చెప్పలేదు. ఇ) అన్ని శ్రద్ధ తీసుకుంటున్నాం అన్నారు. మన డిపార్టుమెంటు డబ్బు ఖర్చు పెడితే సక్రమంగా చెనియోగంకావడము లేదని భావిస్తున్నాము. ఇది సర్వాంతర్యామిగా వుంది. వ్యవసాయంలో వున్నవి, యిండ్లలో ఉన్నవి. లెజిస్లేచరు లైబ్రరీలో కూడా చిట్టెలుకలు వున్నవి. నష్టం ఇంతా అంతా అనిగాదు, దానికి తగినశ్రద్ధ వహించాలని కోరుతున్నాను. డిపార్టుమెంటు పెడ్డు కూర్చొని ఆలోచిస్తే మంచిది. డబ్బు నష్టమే కాకుండా జబ్బులు వస్తావి. సంవత్సరానికి 185 కోట్ల నష్టం వస్తున్నది. వడకగడ్డల్లో వంటయింట్లో వుంటున్నవి. వాటివిషయం ప్రభుత్వం పూర్తిగా విశ్లత్యం చేసింది. 1950లో లైవాన్ ఎక్స్‌పెరిమెంటు చేసింది. యితర అభివృద్ధి దేశాలతో దానిబెడద తగ్గిపోయింది. అందుకని డిపార్టుమెంటు ఎట్టిగాయుండి సత్వరచర్యలు తీసుకోవాలి. . ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నవో తెలియడం లేదు. అది వృధా అవుతున్నది. తక్కువ అంచనా వేశారనుకొంటాను. 150 గ్రాములతో ఎక్స్‌పెరిమెంటు చేశామంటున్నారు. యిది సరిగాలేదు. సక్రమైన దృక్పథంతో వాటి బెడదను అరికట్టకపోతే ఆహార 1-00 p. m.

వధార్థాలి నష్టం, జన నష్టం కూడా జరుగుతుంది. వాటివల్ల యేమి రోగాలు వస్తున్నదికూడా పరిశోధనలు జరపాలి. అందుకని ప్రభుత్వం వెంటనే మేల్కొని సత్వర చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నాను.

(శ్రీ యం. నాగిరెడ్డి :— అధ్యక్షా, ఎలకలవల్ల మనరాష్ట్రంలో 190 కోట్లు వేస్టువల్ల 500 కోట్లు, రైతాంగానికి పంట నష్టం జరుగుతున్నది. ఈ విషయంలో డైరెక్టరును వేశాము. డబ్బు ఖర్చు పెట్టామన్నారు. నా ఉద్దేశ్యంలో అంత స్టాఫ్ అవసరములేదు. వాటిమీద మందులు ఎలా ఉపయోగించాలి అనేదికూడా నేర్పి ఆ మందులను రైతులకు వుచితంగా సరఫరాచేస్తే, రైతాంగము చొరవ చేసుకొని అరికట్టడానికి వీలుంటుంది. స్టాఫ్ ద్వారా 150 గ్రామాల్లో వాటిని అరికట్టడానికి ప్రయత్నంచేస్తే, అవి ప్రక్కవూళ్ళకు పోతాయి. ప్రభుత్వానికి 10 20 కోట్లనష్టం అయినప్పటికి తగినటువంటి మందులుకొని రైతులకు ఉచితంగా సప్లయి చేస్తే బాగుంటుంది వి. ఎల్. డబ్ల్యు ల ద్వారా కాని పంచాయతీల ద్వారాగాని సప్లయి చేయించి ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ వై. వెంకటరావు:— అధ్యక్షా, మంత్రిగారు చాలా అంకెలతో చెప్పారు. వ్యవధి తక్కువగా వుంది, కొన్ని సూచనలు చేస్తాను ఎలకలో ఫంటాస్టిక్‌గా మల్టిపుల్ అవుతున్నాయని మంత్రిగారు సెలవిచ్చారు. నివారణకు చర్యలు ఏమితీసుకున్నారో ఎక్కువగా చెప్పలేదు. ప్యూమిగేషను చేయాలన్నారు, అది చేసేప్పుడు ఫీల్డులో ర్యాట్ బరోస్— లైవ్ బరోస్ ఎక్కడయితే వున్నాయో. వాటిలో ప్యూమిగేషను చేస్తే ఎలకలు చస్తాయి. దానిగురించి రైతులకు ఎడ్యుకేటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వము మీద వుంది. రెండవది ఒక ఫీల్డులో చేసినప్పుడు మరోచోటకు అవి మైగ్రేట్ అవుతాయి. మైగ్రేట్ కాకుండా చూడాలి ఖర్చు ఎక్కువ అయినా పెద్ద బ్లాక్స్ తీసుకొని వార్ ఫుటింగ్ మీద చర్యలు తీసుకోవాలి. ఒకసారి ఆ విధంగా చేస్తే యీ బెడద తొలగిపోతుంది. అధికోత్పత్తి పెరుగుతుంది. నేను చేసిన సూచనల గురించి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ కె. చామోదరరావు:— అధ్యక్షా, ఎలకలను చంపడానికి ఏమి చేయాలి అన్నప్పుడు ఎలకల మందులు ఏరూపంలో వున్నప్పటికి రైతులకు వుచితంగా సహాయం చేయాలి. సమితి లెవెలులో గ్రామ లెవెలుదో ఎలకలువున్న గ్రామాల్లో అవి చంపినవారికి, ఎలుక తోక తెచ్చినవారికి యింత యిస్తామని పారితోషికం ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఎలకలను తినేవారు కూడా వున్నారు, అడవి ఎలకలను తినేవారు వున్నారు. ఎలకలను చంపినవారికి అర్ధ రూపాయో, రూపాయో యిస్తే బాగుంటుంది. తినేవారు వున్నారు గాబట్టి ఆ విధంగా అవి పుట్టకుండా అయిపోతాయి. యీ విధంగా ఎలకలు చంపబడినప్పుడు, అధికోత్పత్తి జరగడానికి వీలుకల్పిస్తుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాము.

శ్రీ ఎస్. వెంకటరత్నం:— అధ్యక్షా, మంత్రిగారు మూషికోపాఖ్యానం చేశారు. బాగానే వుంది. ఎలకల గురించి చెప్పాలంటే మామూలుగా గాది క్రింది పందికొక్కు అనే సామెత వుంది. అది బెజ్జం పెట్టి అవసరములేనిది కూడా తింటూ వుంటుంది. మనకు మార్కెటింగు సొసైటీస్, డిస్ట్రిక్టు కోఆపరేటివు సొసైటీస్, అగ్రికల్చరల్ మార్కెటింగు కమిటీస్ కార్పొరేషన్స్ యివి అన్ని వున్నవి. వాటిలో గాదె క్రింది పందికొక్కులు వున్నవి. అపార్థత చేసుకోవద్దు. అవి ఎక్కువగా నాశనం చేస్తూ వుంటవి: వాటిగురించి చాలా శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:— అధ్యక్షా, ప్రపంచ జనసంఖ్య 800 కోట్లు వుంటే ఒక ఇండియాలోనే 800 కోట్ల ఎలకలు వున్నవని మంత్రిగారు చెప్పారు- 180 కోట్ల నష్టం వస్తున్నదని చెప్పారు. ఇంత పెద్దఎత్తున డిపాస్టేషన్ జరుగుతున్నప్పుడు ఆహారపదార్థాలు దెబ్బతినకుండా ప్రభుత్వము తీసుకోవలసిన చర్యలలో తాత్సారము చేస్తున్నారని చెప్పవలసివస్తుంది. డిపార్టుమెంటు, మందులు మొదలయినవి కనిపెట్టేవానికంటే మనగ్రామజనాభా అంతా తలచుకుంటే వాటిని లేకుండా చేయడం సాధ్యమని చెప్పారు మంత్రిగారు. అది వాస్తవమే. ఐతే పత్రికలలో ప్రకటన చేయవలసివుంటుంది. ఎలకను చంపి తోకను పట్టుకొనివస్తే 75 పైసలు యిస్తామని చెబితే రోజుకు ఒక్కొక్కరు 10, 12 ఎలకలను చంపి బి.డి.వో లేక తహశీల్దారు ముందు వేస్తారు. బ్రతుకుదెరువు లేక చాలామంది అగ్రికల్చర్ లేబర్ నిరుద్యోగులుగా వున్నారు. మీరు వుద్యోగాలు యిచ్చేవరకు కనీసం యీ ఎలకలను పడుతూవుంటారు. ఆ విధంగా రోజుకు పది 15 రూపాయలు సంపాదించుకుంటారు. పోతే ఎలకల మాంసంలో ప్రొటీన్స్ వున్నవి. అది బాగా వుపయోగపడుతుంది అంటే చాలామంది ఎలకలు పట్టుకొని తింటూవుంటారు ఎలకల మాంసం బాగుంటుంది. కడుతూరు సెంట్రల్ జైలులో వున్నపుడు 5 పందికొక్కులను పట్టుకొని అందరు డిన్నర్గా తిన్నారు. అనారోగ్యం చేయలేదు. బాగా రుచిగా వుంటుంది. పందికొక్కు మంచిది. అది మంచి ఆహారపదార్థమని చెప్పవచ్చు. దానిలో సంతానోత్పత్తి గుణం వుంది. పిల్లలు లేనివారు వంద ఎలకలు తింటే పిల్లలు పుడతారంటారు. అతిమూత్రం వున్నవారికి ఎలకల మాంసం బాగా పనిచేస్తుంది. మెడికల్ యాస్పెక్టు గురించి చెబుతున్నాను. అందుచేత రైతాంగానికి ఫ్రీగా మందులు సప్లయి చేయడమే కాకుండా ఇంత నష్టాన్ని ఎదుర్కొనడానికి అనేక మెతడ్సు ఆలోచించాలని. వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఏమి చేయబోతుందో మంత్రిగారు ఒక స్టేటుమెంటు చేయాలని కోరుతున్నాను. 1-30 p.m

శ్రీ కె.వి. కేశవులు:—అధ్యక్షా, ఎలుకలు కేవలం ఆహారధాన్యాలనే కాకుండా ఇతర విషయాలలో కూడా నష్టాన్ని కలిగిస్తున్నాయని శ్రీ సి.వి.కె. రావుగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. మీ లైబ్రరీలోనేకాకుండా మా చేనేత పరిశ్రమలో కూడా చాలా నష్టాన్ని కలిగిస్తున్నాయి. చాలా ఎలుకలు చాలా చోట్ల అన్ని పార్టిలతో ఉన్నాయనుకోండి. కాబట్టి ఇది ఒక తీవ్రమైన

సమస్య. ఎలుకల బాధ నివారణ చేయడంలో కేవలం ఒక రాష్ట్రంవారు చేసినంతమాత్రాన పరిపోతుందని నేను అనుకోవడంలేదు. అందుచేత భారత ప్రభుత్వంవారు కొంత సహాయం చేసి ప్రతి స్టేట్‌లో 75% పైనాన్సియల్ అసిస్టెన్సు ఇచ్చి—పరితి రాష్ట్రంలో కొన్ని గ్రామాలను ప్రత్యేకంగా తీసుకొని చేయించే ఉద్దేశ్యం ఏమిటంటే అన్ని గ్రామాలకు ఈ స్కీమును వర్తింపచేయాలని ఉద్దేశ్యంతో దీనిని ప్రారంభించారు. 1976 లో ఇది ప్రారంభించారు. కనుక 3,4 సంవత్సరాలలో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆశిద్దాము. ఒకవేళ భారత ప్రభుత్వంవారు ఏ కారణంచేతనైనా చేయకపోతే మన రాష్ట్రంకేవలం వ్యవసాయ రాష్ట్రం కనుక తప్పకుండా మనమైనా చేయవలసిన బాధ్యత, కర్తవ్యమూ ఉందని నేను సభ్యులకు మనవిచేస్తున్నాను. టన్నుకు 1500 రు.లు యావరేజిన తీసుకుంటే 180 కోట్ల రూపాయల నష్టం ఈనాడు మనకు వస్తున్నది. అనవసరంగా దాదాపు 120 కోట్ల రు.లు పెట్టుబడి క్రింద పోతున్నది. అనవసరంగా 120 కోట్ల రూపాలను నాశనం చేసుకోవలసిన అవసరం లేదు. కేవలం 12 కోట్ల రూపాయలను పెట్టుబడికోసం అంత నష్టపోవలసిన అవసరం లేదు. దానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. దీనిలో మందులు రైతులకు ఉచితంగా ఇస్తే బాగుంటుందనే మాట శ్రీ నాగిరెడ్డిగారు చెప్పారు. ఇది చాలా చక్కని సలహా. కేవలం ప్రభుత్వోద్యోగులద్వారా చేయించడం కష్టం. రైతుల కోఆపరేషను కావాలి. వారే వాలంటరీగా ముందుకువచ్చి మందులు వాడే విధానం నేర్చుకొని వారే చేసుకుంటే బాగుంటుంది. 1976 సెప్టెంబరులో భారత ప్రభుత్వం, మన రాష్ట్ర ప్రభుత్వం కలసి దీనిని బాయింటుగా చేసిన వ్యవహారం కనుక మీ అందరి అభిప్రాయాలు వేకరించి స్టేట్ లెవెల్‌లో కమిటీని కూడా వేయడం జరిగింది. అగ్రికల్చర్ సెక్రటరీ దీనికి అధ్యక్షుడుగా ఉన్నాడు. హెల్తు సెక్రటరీ దీనిలో సభ్యులుగా ఉన్నారు వారి దగ్గర సలహాలు తీసుకొని అది తప్పకుండా చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. మందులు ఉచితంగా ఇవ్వడంలో తప్పులేదని నేను అనుకొంటున్నారు. ఇన్ ప్రిన్సిపుల్‌గా ఒప్పుకొంటున్నాము. అయితే వాడకంలో ఇబ్బంది కలగకుండా సక్రమంగా వాడే విధంగా ట్రెయినింగు ఇచ్చినతరువాత అది చేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. రైతులను ఎడ్యుకేట్ చేయాల ఒక్కమ్మడిగా వీటిని నాశనం చేసే కార్యక్రమాన్ని తీసుకొనవలసిన అవసరం ఉండని మనవిచేస్తున్నాను. పందికొక్కులు వగైరా మాంసము గురించి గౌరవ సభ్యులు చెప్పారు. ఈ బాడు గ్రామాలలో వాటి మాంసము తినేవారు బాగా ఉన్నారు. కొన్ని జాతులవారు ఎలుకలను కూడా తింటారు. వాటి మాంసము ఎంత బాగుంటుందనేది మనం చూడాలి. దాని చర్మం పరిశ్రమాభివృద్ధికి ఏమైనా పనికి వస్తుందేమో కూడా మనం ఆలోచించాలి. కొన్ని దేశాలలో ఎలుకలన్ను పందికొక్కులను, పాములను, కప్పలను కూడా తినేవారున్నారు. వాటి మాంసము రుచికరము అయినదో కాదో మనకు తెలియదు. అందుచేతనే హెల్తు సెక్రటరీనికూడా సభ్యుడుగా తీసుకున్నామని మనవిచేస్తున్నాను. ఎలుకలను నాశనం చేయడం అన్నదే పార్ పుటింగుమీద జరగాలి. ఈ సలహాలన్నీ ఫైనల్ లెవెల్ కమిటీలోకి తీసుకొని సెన్సిబుల్‌గా విచారణ చేసి మాకు రిపోర్టు ఇవ్వండ

జేయాలని మేము వారిని కోరుతాము. కోరిన తరువాత దానికి తగినటువంటి నిధులను కేటాయించే విషయంకూడా తప్పకుండా దృష్టిలో పెట్టుకొని తగినటు వంటి నిర్ణయం తీసుకొనడం జరుగుతుందని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

(Mr. Speaker in the Chair)

MESSAGE FROM THE COUNCIL

re: A.P. Agricultural University (Amendment) Bill 1977.

Mr. Speaker: I have received the following message from the hon. Chairman, Andhra Pradesh Legislative Council:—

"In accordance with Rule 150 of the Rules of Proceedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Agricultural University (Amandment) Bill, 1977 (L. A. Bill No. 3 of 1977) as passed and agreed to by the Legislative Council on 1st April 1977 without any amendment and signed by me."

Constitution of the Rules Committee.

Mr. Speaker:—Under Rule 270 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly I nominate the following as Members of the Committee on Rules:—

1. Sri R. Dasaratha Rama Reddy, Speaker .. Chairman
2. ,, Syed Rahmat Ali, Deputy Speaker
3. ,, P. Narsa Reddy, Minister for Revenue and Legislature
4. ,, A. Veerappa, Chip Whip
5. ,, D. Muniswamy, Minister for Fisheries
6. ,, E. Ayyapu Reddy
7. ,, N. Venkataratnam
8. Smt. D. Indira
9. Sri C.V.K. Rao
10. ,, V. Srikrishna
11. ,, Peter Paul
12. ,, Ananta Venkata Reddy
13. Smt. Fathimunnisa Begum
14. Sri M. Baga Reddy
15. ,, L. Narayana.

Half-an-hour discussion regarding the visit of some officials of sugar factories to foreign countries.

Mr. Speaker:—Before we commence the discussion, I would like to invite the attention of the hon. members to Rule 70, The Rule says that if a notice is signed by more than one member it shall be deemed to have been given by the first signatory only. It is only the first signatory that is entitled to speak,There shall be no formal motion before the House nor voting. Any member who has previously intimated to the Speaker may be permitted to ask a question for the purpose of further elucidating any matter of act. Therefore none of you is entitled.

శ్రీ ఎమ్. ఓంకార్:— అధ్యక్ష, ఒక విషయం. ఎక్కువమంది సంతకాలు పెట్టి మీకు నోటీసు ఇచ్చినప్పుడు ఆ నోటీసుమీద సంతకాలు పెట్టినవారి పేర్లు అన్నీ మీరు చదివితే ఇంతమంది సంతకాలు పెట్టి ఇచ్చారని తెలుస్తుంది. అందులో ఫస్టు మెంబరు మాట్లాడతారు లేకపోతే ఇద్దరు మాట్లాడతారు. మిగిలినవారికి ఇంకా ఏమైనా అనుమానాలుంటే తమ అనుమతితో ఉపప్రశ్నలు వేస్తారు.

Mr. Speaker:—I will not be able to do it now.

శ్రీ కాజా రామనాధం:— పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్. ఇప్పుడు మీరు చెప్పినట్లు క్వశ్చన్సు వేసే అధికారానికి నోటీసు ఇన్ని గంటలముందు ఇవ్వాలని లేదు కదా?

I can ask permission now. That is sufficient notice.

Mr. Speaker:—The rule says:

"A member wishing to ask a question shall make such request in writing before the commencement of the sitting at which the discussion is to take place. If such requests are received from more than four members a ballot shall be held...."

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:— అధ్యక్ష, సంసార పక్షంగా పోవాలి కాని గట్టిగా రూలు అంటే ఎలాగ?

Mr. Speaker:—They are meant to be followed. That is why I have reconstituted the Rules Committe and they will reconsider.

Sri M. Narayan Reddy:—Sir, in this matter for half-an-hour discussion, certain points were raised in writing in the explanatory note to our notice. I have to further clarify those points, in the discussion before the House. It would have been helpful if the hon. Minister had circulated some note touching those points. We must follow the spirit of the rules rather than the letter in them.

Here, when these officers were nominated or their going abroad was approved, Sir when was this done and under what consideration? There is no material on that. The officials were selected from the co-operative sectors. In this connection, we may notice that all our co-operative sugar industries, except one, have been incurring continuous losses for the last 10 to 12 years. There was a Seminar held just a few days before the departure of these officers, in the Jubilee Hall' Hyderabad, on the performance of cooperative sugar factories in our State. There a suggestion was mooted out by me and it was accepted that some of the Chief Chemists, Engineers and Managing Directors may visit Maharashtra where the cooperative sugar factories are being managed excellently well and are earning profits, crushing more than their inherent capacity. Within the next few days the delegation was sent to the U. S. A. to study the sugar industry in Cuba, Jamaica and U.S. A.

My point is two fold: (1) the poor co-operative sugar factories which have been incurring losses would have not afforded this kind of expenditure from their own resources to send the officials abroad; even if it were considered necessary, the Managing Directors were the least qualified persons to have gone abroad to study a technical matter like sugar industry. I could understand if the chemists, engineees or the cane growers of that area had gone abroad to learn some thing for the benefit of the factories.

The system of the working of the sugar factories in Cuba, Jamaica and the U. S. A. is entirely different from that of the co-operative sugar factories here. The best example of cooperative sugar factories for study would have been Maharashtra, our neighbouring State, where they could have made a profitable study tour. That was not done. That may be due to temptation of visiting foreign countiies or some body thought of it. Ultimately, when I read the book written by our Joint Secretary, I find many generalities, ultimately saying that the conditions are different there frome those that are obtaining here.

In this regard, you may kindly note two eminent sugar technologists, one Dr. Mitthal, Director of National Institute of Sugar Kanpur. He is the top most authority not only in our country but in the entire world. The second one Dr. Manohar Rao, Additional Chief Director of Sugar Industry, a highly reputed and technical person. These people could have very well advised us on the sugar industries etc. 1-40 p.m.

The sugar season starts from 1st of October. These people were sent in August and September. A wrong time was chosen, a wrong selection of officers was made and the amount on their tour expenses was wasted. The officers can get away with the things they want and they can over rule the procedures etc. But if some thing is wanted by some non-officials, they create all objections. We have to take a very serious notice of it specially in the changed context of things.

About the appointment of Managing Directors in tne sugar factories, I have a feeling that we have not given sufficient consideration to the needs and special needs and requirements of our factories, when we have been in routine appointing either 1. A. S. or Reveune Officers, in general. It is the management and the business aspect which is important. In Maharashtra. Chemists or Engineers were appointed. Even one famed, Mr. Hiremath, who is a graduate from Poona and well experienced in sugar cane growing, has been the Managing Director of two factories for the last four years. High tributes were paid to his managerial capacity. He is a labour leader also. So the selection of a person to be the Managing Director is highly important. It has been done excellently well in Maharashtra and it was observed not only by me, but several legislators and officers including the Minister. Here also, I feel that wherever necessary. the Managing Directors must to be changed. Otherwise, I can go on record, our cooperative sugar factories would not earn any profit even in future, unless a through over-haul is made in all respects, specially in respect of personnel.

We have asked whether any other private persons, family members, etc. had gone abroad along with the officers. No information has been supplied. It has been rather denied. Even now, I call upon the hon. Minister to say. Some body has gone; long before he took over. He can take us into confidence and say if such a thing has happened. About the discrepancy in expenditure, it has also not been explained. Whenever officers go abroad for months together, there must be some definite rules to govern such tours and their connection with that particular activity. Our Chief Secretary had gone first abroad and so many other officers also for one month or six weeks. If there are some old rules, they may be revised and it must be seem that unless it is absolutely necessary, in the sense that by not sending them, we would incur some loss or it would bring additional benefit or profit to the factory, they may not be sent outside. We must take a fresh look about the functioning of our buracracy. We should not easily succumb to pressures. Soon after their return, the officers were transferred. There was no benefit of their visit or experience.

Therefore, let the hon. Minister have a thorough look into all these things. Let him take advantage of the situation and see that these sugar factories function well by placing competent persons as Managing Directors of sugar factories.

(శ్రీ) కె. బి. నరసప్ప :—అధ్యక్షా, ఇప్పుడే మిత్రులు నారాయణరెడ్డిగారు కొన్ని విశేషాలు చెప్పారు. కాని ఇంతకుముందు ప్రశ్న వేసినప్పుడే దీనిగురించి సమాధానం చెప్పబడింది. కాని కొన్ని ప్రశ్నలు వేశారు. మొత్తంమీద గవర్నమెంటు వీళ్ళను పంపలేదు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సుగర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియావారు ఎవరినైనా యమ్. డి.లను పంపండి అన్న రిక్వెస్టు మీదనే యిక్కడ జైరెక్టరు ఆఫ్ షుగరు మూడుపేర్లు రికమెండు చేశారు. అదికాకుండా Sugar Federation requested the Government of Andhra Pradesh to send the concerned Joint Secretary and the Public Sector Industries Managing Director. ఆ ఇద్దరు ఫెడరేషను వాళ్ళనే (శ్రీ) దొరైస్వామి, (శ్రీ) చక్రవర్తి, జాయింట్ సెక్రటరీ కన్సరన్ను సబ్జక్టు వెళ్ళారు. వాళ్ళు అనుమతించబడ్డారు. కాని ఏదో ప్రయివేటు అఫిషియల్స్ అన్నారు. ప్రయివేటు అఫిషియల్స్ యెవరూలేరు. కాని (శ్రీ) దొరైస్వామి మాత్రం భార్యను తీసుకు వెళ్ళారు. కాని ఆమె స్వంత ఖర్చు మీదనే వెళ్లారు. దానితో ప్రభుత్వానికి ఏమీ సంబంధంలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమెమీద ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. వేరే కొన్ని విషయాలు అడిగారు. డైరీ యెలవేన్సు విషయం, యెయిర్ ఫేర్ విషయం. వాళ్ళకు కొన్ని కన్సెషన్సు ఉన్నాయి. అందువల్ల వేగివేషన్ ఉంది. కాని వేరే విశేషాలు ఏమీలేదు. కాని దీనిలో ప్రభుత్వం ఏమాత్రం చొరవతీసుకొని మేమే ఆఫీసర్సును పంపడంఅన్న ప్రశ్నలేదు. ఇంకా కొన్ని విషయాలు చెప్పారు. వారిని నచ్చాక వేరే డిపార్టుమెంటుకు వేశారు అన్నారు. ఫారిన్ వెళ్లి వచ్చిన వారితో (శ్రీ) రాంజాబుగారిని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుగా ట్రాన్సఫరు చేయడం జరిగింది ఆ జిల్లాలో పాలకొల్లు భీమడోలుల్లో పంచదార ఫ్యాక్టరీలు ఉన్నాయి. కాబట్టి వారి సలహా అనుభవం ఆ రెండు ఉపయోగించుకుంటాయి, (శ్రీ) పి. కె. దొరైస్వామి గారు ఎన్ని దినాలు ఫారిన్ స్టడీ టూర్‌తో ఉన్నారంటే 22 దినాలు ఉన్నారు. ఇంక ఎక్కడెక్కడ ఉన్నారు అంటే అమెరికాలో 2వ తేదీనుంచి 7వ తేదీవరకు, మరల 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు, జమైకాలో 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు, ట్యూబాలో 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు, అంటే మొత్తము 22 దినాలు టూర్‌లో ఉన్నారు. కొందరు ప్రవేటు ఫ్యాక్టరీమ యం.డి.లు వెళ్ళారన్నారు. వీటికొప్పాక ఫ్యాక్టరీ యం.డి. గారు వారి సొసైటీ రికమెండు చేస్తే 50 శాతము వారు ఖర్చు పెట్టుకున్నారు. మిగతా 50 శాతము రెస్పక్టీవ్ సొసైటీ భరించారు. ఇవి కాకుండా టెక్నికల్ పెరసనల్‌ని పంపలేదన్నారు. యఫ్. యస్. ఎఫ్ .యం.డి.గారు తమ చీఫ్ కెమిస్టు (శ్రీ) జి.యల్ .ఎన్ .రావుగారిని కూడా తీసుకు వెళ్ళారు. వారి ఖర్చు యన్ .యస్ .ఎఫ్ . భరించింది. దీనితో ప్రభుత్వము నుంచి ఏమీ ఖర్చు పెట్టడంజరగలేదు. అమెరికా ఇంకాఇతరదేశాలకు వెళ్ళారు. అక్కడకు

వెళ్ళిన స్టడీ టూరులవల్ల ఫలితము ఏమీ లేదని సభ్యులు అంటున్నారు. ఆమెరికాలో ఇప్పుడు చాలా ఎడ్వాన్సు అయింది., technologically and scientifically A comprehensive report has been prepared by the Joint Secretary and it is given to the Members also Sir. దీనినుంచి చాలా ఉపయోగము ఉంది. చెడు ఏమీలేదని నేను చెపుతున్నాను.

Sri M. Narayana Reddy :-I have raised the other points. The Co-operative Sugar Factories are incurring heavy losses for the last so many years. Taking advatange of this discussion and all that, he would have a fresh look into the Management and other things and see that such things are meant for better personnel.

(శ్రీ కె. వెంగళరావు:— నారాయణరెడ్డిగారు చెప్పిన మంచి సూచనలు అన్నీ ప్రభుత్వము దృష్టిలో పెట్టుకుంటుదని మనవిచేస్తున్నాను ముందుముందు ఇవి తప్పకుండా ఆలోచిస్తామని చెపుతున్నాను.

(శ్రీ యమ్. ఓంకార్:— కనీసం ఇంత చర్చ జరిగిన తరువాత ఇప్పుడయినా నాన్ టెక్నికల్ పీపుల్‌ని విదేశాలకు పంపకుండా, అవసరం అయినప్పుడు మాత్రం ఎక్కువ ఖర్చు పెట్టకుండా టెక్నికల్ పీపుల్‌ని పంపించాలని చెబుతున్నాను. ఇకపోతే ఇక్కడ హాంగర్ స్ట్రైకుకు చేస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితి నిధులలో ముఖ్యమంత్రిగారు మాట్లాడితే——

(శ్రీ కె. వెంగళరావు:—ఇది అరగంట డిస్కషనుగాని టీచర్స్ విషయం కాదు.

1-50 p.m.

ANNOUNCEMENT

Mr. Speaker :—I am to announce to the House that I have received a letter from the undersinged, which states: "We the undersigned M. L.A.s. have joined the Janatha Front. Hence we request you to allot seats in the Janatha Front. Hereafter we will function separately as Janatha Front in the Assembly:

1. Sri T. Narasimha Reddy
2. ,, Gomago
3. ,, N. Venkataratnam
4. ,, Ch. Parasurama Naidu
5. ,, Ch. Lakshminarayana
6. Smt. D. Indira
7. Sri G. V. Rathaia
8. ,, Ch. Srinivasa Rao
9. ,, Syed Hassan
10. ,, K. Ranga Das

11. ,, S. Jaipal Reddy
12. ,, A. Sreeramulu
13. ,, E. Ayyapu Reddy
14. ,, C. Narayana Reddy
15. ,, Bozza Venkata Reddy
16. ,, Konda Lakshman Bapuji
17. ,, S. Vittal Reddy
18. ,, P. Basi Reddy
19. ,, Kandal Reddy
20. ,, Venkata Reddy
21. ,, Nanadas
22. ,, Gantana Satyanarayana
3. ,, P. Janardhana Reddy
4. Smt. J. Ishwari Bai
25. Sri S. Papi Reddy
26. ,, Ch. Kasaiah .

The House now stands adjourned to meet again at 4-P. M. to-day, the 4th April 1977.

(The House then adjourned to meet at 4-00 p.m.)

The House reassembled at 4 P.M. with Mr. Speaker in the Chair.

STATUTORY RESOLUTION

re : A. P. Agricultural Indebtedness (Relief) Ordinence 1976.

Sri C.V.K. Rao:—Sir, I beg to move.

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Ordinance, 1976 Promulgated by the Governor on 29th December, 1976."

Mr. Speaker:—Resolution moved.

GOVERNMENT BILLS:

A.P. AGRICULTURAL INDEBTEDNESS (RELIEF) BILL, 1977.

Sri P. Seshavatharam:—Sir, I beg to move.

"The Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Bill, 1977 be taken into consideration".

Mr. Speaker:—Motion moved:

Sri M. Nagi Reddy:—Sir, I beg to move.

"In the long title of the Bill insert the following words between the words 'agricultural labourer' and 'rural astisans' 'Other Labourers".

In clause (b) insert the following words between the words 'agricultural land' and 'and whose principle means'

"or who own a land in the case of persons other than the members of the Scheduled Tribes not exceeding one hectare, if it is wet or two hectares if it is dry, in the case of the members of the Scheduled Tribes not exceeding two hectares if it is wet or four hectares if it is dry,

After claue 3 (b) add the following as new sub-clause 3 (c) and re-number other sub-clauses·

"Other Labourer means a person who does not hold any agricultural land or who own a land in the case of persons other than the members of the Scheduled Tribes not exceeding one hectare if it is wet or two hectares if it is dry, in the case of the member of the Sheduled Tribes not exceeding two hectares if it is wet or four hectares if it is dry and whose means of livelihood is by manual labour either on agricultural land or in an industry or other manual labour or all combined and whose income do not exceed rupees three thousand in an year In aggregate!

In clause 3 (i) delete the following words.

"and subsisting at the commencement of this Act.

In clause 3 (j) in sert the following word·s in between the words 'rural artisan' and 'or a small farmer'

"Other Labourer"

In clause 3 (r) in sert the following words between the words 'any agricultural land' and 'and whose principal means;

"Or who own a land in the case of persons other than the members of the Scheduled Tribes not exceeding one hectare if it is wet and two hectares if it is dry and in the case of the members of the Seheduled Tribes not exeeeding two hectares if it is wet and four hectares if it is dry.

For clause 3 (t) substitute the following:—

"3 (t) 'small farmer means a person who ho'ds an agricultural land which does not exceed in extent.

In clause 4 (i) delete the following words

"with effect on and from the commencement of this Act.

In claue 4 (1) insert the following words between the words agricultural Labourear and 'a rural artisan.'

"Other labourer.

Mr. Speaker.—Amendments moved.

Sri P. Seshavataram, (Minister for Rural Development):—Sri, I beg to move:

In sub-clause (i), after item (Xi) add the following.—

"(xii) any debt contracted by a debtor from a person who is an agricultural labourer, a rural artisan or a small farmer.

Mr. Speaker: — Amendment moved.

(శ్రీ సి.వి.కె. రావు:—అధ్యక్షా, ఈ ఆర్డినెన్సు పాస్ చేసిన తరువాత దానికి అనుగుణ్యమైన రూల్సు ఏవీ ఈ ఆర్డినెన్సుకు తెచ్చి పెట్టలేదు. అటువంటి ఆర్డినెన్సు తీసుకురావడం నిరర్థకం. వచ్చిన ఆర్డినెన్సు వచ్చినట్లుగానే ఉన్నది. అటువంటి దిక్కులేని ఆర్డినెన్సును తీసుకువచ్చి పెట్టడం యెందుకు? తగినటువంటి డెలిగేటెడ్ లెజిస్లేషన్, తగిన నియమాలను అమలు పెట్టకుండా ఉన్నది వున్నట్లుగా గెజిటులో అచ్చు వేయడానికే ఉపయోగపడేటట్లు చేయడం మంచిది కాదు. ఇది శాసనాన్ని గౌరవించడం కానే కాదు. ఎమర్జెన్సీ పోయింది కనుక అటువంటి ఆర్డినెన్సు ప్రొమొల్గేటు చేయకుండా శాసన సభలో సరాసరి లెజిస్లేషను వస్తుందని ఆశిస్తున్నాను. ఆ విధంగా ప్రభుత్వం మామీ ఇస్తుందని నేను విశ్వసిస్తున్నాను. ఏవైనా ప్రత్యేకంగా ఉపద్రవ పరిస్థితులు ఏర్పడినప్పుడు లాభం లేదు, శాసన సభ చేయడానికి వీలు లేదు అనుకొన్నప్పుడు తప్ప మిగతా పరిస్థితులలో ఈ విధంగా శాసన సభను కించ పరచే ఆర్డినెన్సులు తీసుకురావడం మరొక ధపా జరగకూడదని మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ డెఫినిషను సబ్ క్లాజు 8 శాసిల్దారు అన్నప్పుడు "includes a Deputy Tahasildar in independent charge of a Taluk or a Sub-Taluk or any other officer of the Revenue Department not below the rank of the Deputy Tahasildar empowered by the Government to exercise the powers and perform the functions of a Tahasildar under this Act" దీని ప్రకార డెలిగేటెడు లెజిస్లేషను ఏమి వస్తుందో నాకు అర్థం కాలేదు. "It is already clearly stated in this that "either the Deputy Tahasildar independent charge of a Taluk or Sub-Taluk or any other officer of the Revenue Department not below the rank of the Deputy Tahasildar empowered by the Government...." ఈ బిల్లు మొత్తం స్వభావం చూచేటట్లయితే—వ్యవసాయ కూలీలు, గ్రామీణ చేనేత పనివారి ఋణ భారం విషయంలో సహాయపడే బిల్లు. వీళ్ళ యొక్క ఋణభారాన్ని తగ్గించడానికి సహాయ పడడం అన్నమాట. అంతకు ముందు ఉన్న ఋణాలను తీసివేయడం. అంటే మారిటోరియం ప్రకటించడం అన్నమాట. అయితే ఒక విధంగా మంచిదే. ఋణ విముక్తి కలిగించడం. వేద వర్గాలు ఋణాల కొరకు పోయేటప్పుడు డబ్బువున్నవారు, వ్యాపారులు, భూస్వాములు ఈ వేదలను పీడించడానికి, వారి కష్టార్జితాన్ని పీడించడానికి ఋణాలు ఇస్తారు. ఈ ఋణాలు

చెల్లించడానికి విపరీతమైన వడ్డీలు విధించి తద్వారా వారి యొక్క కష్టార్జితాన్ని దోపిడి చేయడానికి పూనుకొంటారు. పేద ప్రజలు ఉన్నంతసేపు ఆ ఋణభారం తప్పనే తప్పదు, కనుక ఋణ భారం అనేది నిరంతరం సంప్రాప్తించేది. కనుక ఋణ బాధ నుంచి విముక్తి కలుగజేయాలి అనేటట్లయితే ఆ మనిషి జీవితానికి రక్షణ ఏర్పాటు చేయాలి. ఋణం అనేది జబ్బులాగా, మశూచిలాగా, అమ్మ వారిలాగా వచ్చి మీద పడేటటువంటిది కాదు. సమాజంలో ధనిక వర్గం, పేద వర్గం అని రెండు వర్గాలు వున్నప్పుడు పేదవాడు ధనిక వర్గానికి అవసరం. అతనిని పీడించడమే అతని యొక్క లక్ష్యం, అతని యొక్క జీవితాశయం సమాజంలో పెద్ద మనిషి. అందుచేత ఒకసారి ఋణం తీర్చేటప్పటికి మళ్లీ ఋణం వారు కాకపోతే ఆ వర్గం మనుష్యులు యిస్తారు ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని నేను హర్షిస్తున్నాను. ఒకసారి ఋణగ్రస్తుడు అయిపోయినట్లయితే ఆ ఋణభారం నుండి విముక్తి చేయడానికి ఒకసారి ప్రయత్నం చేస్తుంది. అతని యొక్క ఆర్థిక స్థోమత పెరిగినప్పుడు ఋణం చేయడు, ఒక మనిషికి బ్యాంకులో డబ్బు వున్నా ఆస్థిపాస్తులు వున్నా ఆ ఆస్థిపాస్థుల నుండి కష్టపడకుండా డబ్బు వస్తుంది. లేదా ఒక మనిషికి పనిపాటలు వున్నప్పుడు ఆ పనిపాటల మీద అతని కుటుంబం జీవించడానికి అవకాశం వుంటుంది. పనిపాటలు ఉన్నప్పుడుకూడ తన బిడ్డల పోషణకు కష్టం వచ్చినప్పుడు, ఏదైనా పెళ్ళి పేరంటం చేసుకోడానికి ఆధారం లేనప్పుడు కలిగిన వాడి దగ్గరకు పోయినప్పుడు కలిగినవాడు సహజంగా ఎక్కువ వడ్డీకి యితని కష్టార్జితాన్ని దోపిడి చేయడానికి ఋణం యిస్తాడు. ఇది ఒక్కసాగితో పోయేది కాదు. ఈ బిల్లు యొక్క వుద్దేశ్యం నెరవేరాలి అంటే ఈ చర్యల వల్ల కానే కాదు. సమాజంలో వున్న వర్గవిభేదాలన్నీ నిర్మూలించాలి. సమాజంలో లేనటువంటి వాడికి సాంఘిక భద్రతను కలుగజేయాలి, ఎప్పుడూ ఆ మనిషి వెళ్లకూడని పరిస్థితి వుండాలి దానికి యిందులో చూపించిన మార్గం ఏమిటి? ఇందులో ఆటువంటి మార్గం లేనే లేదు. పేదవాడు ఋణగ్రస్థుడు కాకుండా ఈ వుద్దేశ్యం నెరవేరాలి అన్నప్పుడు—అంతకుముందు ఋణగ్రస్థుడు అయిన దాని నుంచి విముక్తి చేయడం, యిక ముందు ఋణగ్రస్థుడు కాకుండా తగిన పద్ధతిలో ఆతనికి ఆర్థిక సహాయం అందేటట్లు చేయాలి. అది ఎక్కడ వున్నది? దీనిని పట్టుకొని కంచుకాగడాతో వెతుకుతున్నాను. దీనికి తగిన సవరణ చేయాలి. ఎందుకు చేయలేదంటే అందరూ కోటీశ్వరులు, భూస్వాములు, దోపిడీదారులు, వడ్డీ వ్యాపారస్థులలో రెండు రకాలుగా చేస్తారు—నిజాయతీగల వడ్డీ వ్యాపారస్థులు, నిజాయతీ లేని వడ్డీ వ్యాపారస్థులు. రెండు రకాల వడ్డీ వ్యాపారస్థులన్న మాట. వర్గాధిపత్యం, ధనికవర్గం ఉన్నంతసేపు ఇట్లాగే ఉంటుంది. నేను వారిని తీసివేయాలని అనడం లేదనుకోండి. లేనివారి సంరక్షణ కోసం తగిన ఆధారం చేయవలసి ఉంటుంది. అది చేసాం కదా అనవచ్చు, చేసేది ఏమిటి అనవచ్చు. దీనినుండి కొన్ని రకమైన పరిణామం వస్తుంది. శాసనం చేయవచ్చును. శాసనం ఎవరి మంచికై చేసినామో వారి మంచికే ఉపయోగపడుతున్నదా, ఎవరి అక్రమాలను దోపిడిని అరికట్టాలని అనుకున్నామో వారి మంచికి ఉపయోగపడుతున్నదా అంటే నా ఉద్దేశంలో అవతలవానికే

ఉపయోగపడుతున్నది. శాసనాన్ని సైడ్‌ట్రాక్ చేసే మార్గాలను అనేకం ఉన్నాయి. తిరిగి రుణంకావాలంటే అతని పరిస్థితిఏమిటి? శాసనంలో నిమిత్తంలేని విషయాలు ఇవి. కాని శాసనం వల్ల ప్రయోజనం దీనినిబట్టే ఉంటుంది. బాధ్యతను చట్టం మంచి సిద్ధాంతంతో చేసిన చట్టం. త్యాగవర్ధని చేసాము. త్యాగవర్ధని అన్నాం కాని సంస్కరణ మార్గం మొదలు పెట్టలేదు. ఉద్దేశాన్ని నేను ప్రశ్నించడం లేదు. నేను అన్నీ వ్యతిరేకిస్తానని అంటున్నారు. ప్రజలకు మేలు చేసేవి వేటిని నేను వ్యతిరేకించను. ఈ బిల్లు 21 జిల్లాలలో ఎంతమందికి రుణ విముక్తి కలిగిందని అడుగుతున్నాను. అందులో సవరించవలసినవి ఉన్నాయి. విముక్తి కలిగించిన తరువాత వారికి ఆల్టర్నేటివ్ సహాయం కలుగచేయాలి కదా. ఇప్పుడు అటువంటిది లేనే లేదు. ఇప్పుడు బ్యాంకుల వడ్డీ చూసినా చాలా ఎక్కువగా తలకు మోపిడు అవుతున్నది. ఈ విషయాలన్నీ సమగ్రంగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. డొంకతిరుగుడు మార్గాలలో కాకుండా చేదవానికి అర్థిక సౌలభ్యంకలిగించడానికి పూనుకోవాలి. మిత్రులు ఇంకా చాలా విషయాలు చెబుతారని ఆశిస్తూ ఈ మాత్రం సైం నాకు ఇచ్చినందుకు నేను ఆనందంతో కూర్చుంటున్నాను.

(శ్రీ) వి. రామశర్మ:— అధ్యక్ష, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ రుణ భార నివారణ చట్టం తీసుకువచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తూ ఈ బిల్లును బల పరుస్తూ కొన్ని విషయాలు చెబుతాను. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికవర్గానికి కాని చేతివృత్తులు చేసుకునేవారికి కాని లాభం కలుగుతుందని చెప్పడంలో తప్పు ఏమీలేదు. ప్రవేటు వడ్డీవ్యాపారస్థులు ఇచ్చిన రుణాలు ఈ బిల్లు మూలంగా రద్దు చేస్తున్నారు. ఈ సందర్భంలో వారికి ప్రత్యామ్నాయమైన పరివర్తి సౌకర్యం కలిగించకుండా ఈ చట్టం చేసినందువల్ల లాభం కలుగుతుందనుకుంటే పొరపాటు. ప్రత్యామ్నాయ సౌకర్యాలు ఏమి చేస్తున్నాం అనేది పరిశీలించాలి. గ్రామీణ బాంకులు పెట్టారు. సహకార బాంకులు పెట్టారు. ఇవి కాక జాతీయం చేసిన బాంకులున్నాయి. ప్రత్యామ్నాయ సౌకర్యం కలిం డం కోసం గ్రామీణ బాంకులు పెట్టామని చెబుతునప్పటికి వాస్తవంలో అమలు జరగడం లేదని స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది. గ్రామాలలో ప్రవేటు వడ్డీ వ్యాపారస్తులు కొన్ని కోట్ల రూపాయలు అప్పులు ఇవ్వడంవల్ల వ్యవసాయం నడుస్తున్నది. వారు అధిక వడ్డీలకు ఇస్తున్నారు. వంద రూపాయలకు నెలకు రు. 8 ల నుంచి రు. 10 వరకు వడ్డీ తీసుకుంటున్నారు. ఐనప్పటికి తక్షణావసరానికి అందించేవారు వారు. ఆ విధంగా అందిస్తున్నారు కనుకనే వ్యవసాయం నడుస్తున్నది. ఒక వ్యవసాయ కార్మికుడు ఉన్నాడంటే అతనికి ఇచ్చే సంవత్సరం జీతంతో పాటు రు 1000 లో రు. 1500 లో అప్పు కూడా తీసుకుంటున్నాడు. అటువంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి. గ్రామీణ వ్యవసాయం ఎక్కువ భాగం ప్రవేటు వడ్డీ వ్యాపారస్థుల మీద ఆధారపడి ఉంది. ఇదే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో నాము వ్యాపారం కూడా ఉంది. 24 సేర్లు ధాన్యంఇస్తే నాలుగునెలల్లో 8నుంచి 12 సేర్లు వరకు నాము తీసుకుంటారు.

అంటే 24 నేర్లతో పాటు నాలుగు నెలల తరువాత 12 నేర్లు, మొత్తం 98 నేర్లు తీసుకుంటాడు. ఇటువంటివి గ్రామీణ ప్రాంతంలో నిరాఘాటంగా సాగిపోతున్నాయి. విముక్తి వారికి నిజంగా కలగాలంటే ప్రత్నామాయ వరపతి సౌకర్యం కలిగించాలి. లేకపోతే లాభం బదులు నష్టం కలుగుతుంది. వారికి గ్రామీణ బాంకుల వారు కాని సహకార బాంకులవారు కాని జాతీయం చేసిన బాంకులవారు కాని అప్పులు ఇవ్వరు. ఇచ్చిన అప్పు రద్దు ఐన కారణంగా ప్రవేటు వడీ వ్యాపారస్థులు అప్పు ఇవ్వరు. వారికి అప్పు దొరకకపోతే వ్యవసాయం దెబ్బతినే పరిస్థితి ఉంది. గ్రామీణ బ్యాంకుల వారు 10 కిమీ. లోపల మాత్రమే వ్యాపారం సాగిస్తాం అంటున్నారు. 10 కిమీ లలో బహుళ: పది గ్రామాలుంటాయోమో. మిగత గ్రామాల సంగతి ఏమిటి? మరొక కండిషన్ ఏమిటంటే గ్రామానికి బస్సు ఉండాలి. అందుకు రోడ్డు ఉండాలి, అటువంటి చోట్ల ఇస్తాం అంటున్నారు. అందువల్లనే గ్రామీణ బాంకులు 10 శాతం మాత్రమే అప్పులు ఇవ్వగలిగాయి, 90 శాతం ఇవ్వలేకపోతున్నాయి. పాడి బర్రె కొను క్కోడానికి గొర్రె కొనుక్కోడానికి, వ్యవసాయం నడపించడానికి అప్పులు ఇచ్చే పరిస్థితిలో చారు లేరు. అందువల్ల ప్రత్నామాయ వరపతి సౌకర్యం కల్పిస్తేనే ఈ చట్టం ద్వారా పేదవారికి న్యాయం కలిగించగలము తప్ప లేకపోతే ఈ చట్టాలు కాగితాలమీదనే ఉంటాయి. ఇన్ని కోట్లు రద్దు ఐనవని లెక్కలు చెప్పవచ్చు. కాగితాల మీద ఎన్ని ఐనా చేయవచ్చు. బాంకుల పరపతి విధానంలో కూడా మార్పు రావాలి. 10 కిమీ లకు ఒక బ్యాంకు వంతున ఏర్పాటు చేయండి. ఏర్పాటు చెయకపోతే 20 25 కి.మీ ల వరకు అప్పులు ఇవ్వాలని నిబంధనలు ఏర్పాటు చేయాలి. అక్కడికి రోడ్లు సౌకర్యం ఉండనీ లేకపోనీ ఇచ్చే పరిస్థితి ఉండాలి. నూటికి 80 మందిగా ఉన్న వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తులవాళ్ళకు వాళ్ళందరి అవసరాలకు సరిపోయే విధంగా ఋణం ఇవ్వగలిగినప్పుడు ఈ చట్టము వల్ల లాభము కలిగే అవకాశము ఉంటుంది కాబట్టి దీనిని పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇక పోతే గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికులు సన్నకారు రైతులు—2 1/2 ఎకరాల మాగాణి ఉన్నవారుగాని లేక 5 ఎకరాలు మెట్ట ఉన్నవాళ్లు గాని సన్నకారు రైతుల క్రిందికి వస్తారు అన్నారు—చాకలి, మంగలి, కమ్మరి, చేనేత పని వారు వీరంతా గ్రామాలలో రైతాంగాన్ని కనిపెట్టుకొని ఉండి వాళ్ళ అవసరాలకు తమయొక్క వృత్తులను కొనసాగించుకుంటూ ఉంటారు. వాళ్లు భూమి ఉన్నటువంటి వారు కాదు. భూమి ఉన్న వారికి ఇవ్వమని నేను ఏమీ చెప్పడం లేదు. కాని ఈ వృత్తులు చేసుకుంటూ ఎవరికైతే భూములు లేవో ఎవరికైతే అయిదు ఎకరాలు లోపు ఉన్నవో వాళ్ళను కూడా ఈ పరిధిలోనికి తీసుకు వచ్చి వాళ్ళకు కూడా ఆ రకమైన అవకాశం కల్పించాలి, 76 డిశంబరు 29వ తేదినే ఆర్డినెన్సు జారీ చేశారు. ఇప్పటికి మూడు నెలలు అవుతూ ఉంది. ఈ మూడు నెలల కాలంలో మనం ఎన్ని కోట్ల రూపాయలు రద్దు చేయగలిగినాము. ఆంధ్రదేశంలో ఎంతమందికి సౌకర్యాలు

కల్గించగలిగినాము అనేదానికి సంబంధించిన వివరాలు మంత్రిగారు కలవివ్వాలి. ఈచట్టం సరిగా అమలుజరగాలిఅంటే దీనికి అనుగుణ్యమైన ప్రత్యామ్నాయ పరపతి సౌకర్యం కల్పించటం ద్వారా మనం గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద జనాన్ని వారి వ్యవసాయ కార్మిక వర్గాన్ని గాని సన్నకారు రైతాంగాన్ని గాని చేతి వృత్తులవారిని గాని అనుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ రకమైన పని ఒకటి సాగించాలి. తరువాత నాగు వ్యాపారం ఈ తెలంగాణా ప్రాంతంలో ఇప్పటికీ అమలులో ఉంది. 24 సేర్లకు 12 సేర్లు ధాన్యం తీసుకొనేటటువంటి నాగు వ్యాపారం అమలులో ఉంది కాబట్టి దీనిని కూడా అరికట్టాలి. గ్రామీణ ప్రాంతంలో భూస్వామ్య వర్గం తనకు మిగిలిన ధాన్యాన్ని అంతా కూడా ఈ విధంగా నాగు వ్యాపారం సాగిస్తూ బాగుపడుతూ ఉన్నారు. అందుచేత దీనిమీద తగు చర్య తీసుకొని దీనిని రూపుమాపాలని మనవి చేస్తున్నాను. మాగిటోరియం వచ్చిన తరువాత నేను మా తాలూకాలో నీతిరాల గ్రామం పెదముల సెంటర్ అనే గ్రామాలలో నాగార్జునసాగర్ పునరావాసి పథకం క్రింద ఒక కుమ్మరి మనిషికి 5 ఎకరాల భూమి ఇచ్చారు. డి. ఫారమ్ పట్టా ఇచ్చారు. ఆమె భర్త ఈ అయిదు ఎకరాలు తాకట్టుపెట్టి అప్పుకోసం రిజిస్ట్రేషన్ కూడా చేశాడు. ఈ సందర్భంలో కలెక్టర్ గారి దగ్గరకు వెళ్ళి మరి ఈ రకంగా జరిగింది, మాగిటోరియం ఉంది మీకు తెలియచేసుకోవాలి అని అప్లికేషన్ పెడితే ఏలాంటి చర్యలూ తీసుకోలేదు. తాసిల్ దార్ వెళ్ళి వచ్చారు. వాళ్ళకు రిజిస్ట్రేషన్ చేసుకునే అధికారం ఉంది, వారు రిజిస్ట్రీ చేసుకున్నారు, మేము ఏమీ సహాయం చేసే స్థితిలో లేము. పైనుంచి ఏమైనా వస్తే తప్ప లేకుంటే మనం ఏమి చేయలేము అని వాళ్లు జవాబు చెప్పారు. అందువల్ల చరాస్థితోబాటు స్థిరాస్థికి ఎవరైనా అప్పుల క్రింద తమ భూములను తాకట్టుపెట్టి రిజిస్ట్రేషన్ చేసినా కూడా వాటి అన్నిటికీ కూడా రద్దు చేసి వాళ్ళ భూములను వాళ్ళకు యిప్పించేటట్లుగా, ఈచట్టము అమలులోనికి వచ్చినప్పటినుంచి జరిగిన వాటికైనా వాళ్ల భూములు తిరిగి వాళ్లకు అప్పగించేటట్లు చర్యలు తీసుకోవాలని ఈ చట్టాన్ని పగడ్బందీగా అమలు జరపడానికి ప్రత్యామ్నాయ పరపతి సౌకర్యం కలిగించడంలో బ్యాంకులయొక్క విధానాన్ని మార్పుతీసుకురావడంలో ప్రధాన పాత్ర తీసుకున్నప్పుడే మనం ఈ చట్టాన్ని అమలు పరచగలుగుతాము. దీనివల్ల మంచి ఫలితాలు పేదవారికి దక్కడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఆ రకంగా చేస్తారని కోరుతూ కలవు తీసుకుంటున్నాను.

(శ్రీ పి. వి. రమణ:—అధ్యక్షా, ఈ చట్టము తీసుకువచ్చినందుకు అభినందించవలసిందే. అయితే ప్రాక్టికల్‌గా దీనిని ఆచరణలోకి తీసుకువచ్చేప్పుడు కొన్ని విషయాలు ఎదురవుతున్నాయి. పేదవాడు అయిన, 2 1/2 ఎకరాల లోపు ఉన్న వాళ్లు తీసుకున్న అప్పులన్నీ తిరిగి తీర్చవలసిన అవసరం లేదు. ముఖ్యంగా కొన్ని ఎగ్జంప్షన్స్ ఉన్నప్పటికీ ఆతడు తీర్చవలసిన అవసరం లేదు. ఈ మధ్య మేము ఎలక్షన్స్‌లో తిరిగినప్పుడు కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చినాయి. ఒక హరిజను కూడా తను ఏదో కష్టపడి ఒక రూ. 500 సంపాదించుకున్నాడు. తన తోటి వాడికే అప్పు ఇచ్చాడు. ఈ నాడు ఈ చట్టం రీత్యా అది

కూడా పోయే పరిస్థితి ఉన్నదా? అలాంటివాడు కూడా ఈ పర్యాలోనికి వచ్చినట్లయితే అది కష్టము కలుగజేస్తుంది. వారికి ఏమైనా రక్షణలు కలుగజేసే పరిస్థితి ఉన్నదా? అలాగే ఎవరైనా ఒక ఉద్యోగస్తుడు చనిపోతే ఆయన పిల్లలు చిన్నవాళ్ళయి ఉండి ఆయన భార్యకు ఏ ప్రావిడెంటుఫండో ఏదో వచ్చినట్లయితే ఈ డబ్బు బ్యాంకులో వేస్తే దాని మీద వచ్చే వడ్డీలకు దానికి ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటు ఇస్తే తప్ప పేమెంటు ఇవ్వని ఇబ్బందులు వస్తున్నాయి కాబట్టి దానిని ఎవరికో ఒకరికి అప్పు ఇచ్చినట్లయితే దానిని రద్దు పరచిన కేసులు ఉన్నాయి. అలాంటి చిన్న వాళ్లు ఇచ్చినవి కూడా ఇది వర్తించకుండా ఏదైనా పద్ధతి ఉందా? లేక అది కూడా పోయే పరిస్థితులు ఉన్నాయా? దీనిలో ఎక్కడా రక్షణ కల్పించలేదేమోనని నేను భావిస్తున్నాను. అదే విధంగా రిటైరు అయిపోయిన అధికారులు వారికి వచ్చే ప్రావిడెంటు ఫండుగా వచ్చిన డబ్బును కొంతమంది బ్యాంకులో వేస్తా. కొంతమంది ఏదో అప్పులు యిచ్చుకుంటూ ఉంటారు. వాళ్ళకు కూడా ఇదే సమస్య ఎదురవుతోంది. అన్నిటికంటె ముఖ్యమైనటువంటిది మా ప్రాంతంలో ముఖ్యంగా విశాఖపట్టణం జిల్లాలో అందులో అనకాపల్లి తాలూకాలో జాగరీ మార్కెటులో ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఉంది. అక్కడ రెండు రకాలైన వ్యాపారం జరుగుతూ ఉంటుంది. రైతుకి అప్పు ఇచ్చి ఆ అప్పు బెల్లం రూపంలో వడ్డీతోనవో తీసుకుని దానిమీద నూటికి మూడు రూపాయల కమీషన్ తీసుకొని చేసుకోవడం అక్కడ ఆచారం. అయితే దీంట్లో లఖాధికారిగా ఉన్నతను రైతుకి డైరెక్టుగా అప్పులు ఇవ్వడం అనేది చాల తక్కువ. ఆయన దగ్గర పార్టనర్ అనే పేరుతో 10 నుంచి 100 మంది బాకా ఉంటారు. ఒకాయన రెండు మూడు లఱుల వ్యాపారం వేయగలిగితే ఆయనదగ్గర 20 మందో 50 మందో పార్టనర్స్ ఉంటారు. వాళ్ళు ఎకరా రెండెకరాలు కలిగి ఉండవచ్చు. ఏమీ భూమి లేకుండా ఉండవచ్చు. నాలుగు వేలో 5 వేలో తన చేతిలో ఉంచే ఈ లఖాధికారి దగ్గర 20 వేలో 30 వేలో తీసుకువస్తాడు. తన క్రింద నున్న రైతులకు అప్పులు యిస్తాడు. వసూలు చేసిన డబ్బు వడ్డీ కూడ ఆ లఖాధికారికే చెల్లిస్తాడు. కాని నూటికి మూడు రూపాయల చొప్పున వచ్చే కమీషన్‌లో లఖాధికారి ఇతను రెండూ, ఒకటీ కానీయండి, ఒకటిన్నర ఒకటిన్నర కానీయండి వాళ్ళ పరిస్థితినిబట్టి వాళ్ళు పంచుకోవడం జరుగుతుంది. కాని ఈవేళ ఈ చట్ట రీత్యా ఆ లఖాధికారికి మాత్రం ఏమీ పోవడం లేదు. కాని పార్టనర్ పేరుతో మధ్యవర్తిగా ఉన్నటువంటి చిన్నవాడు, వాడు చిన్న రైతుకి ఇచ్చాడు కాబట్టి ఆ చిన్న రైతు తనకి ఇవ్వక్కరలేదు. వీడు మాత్రం తను తీసుకువచ్చిన 20 వేలో, 50 వేలో ఆ లఖాధికారికి మాత్రం చెల్లించాలి. దానికి ఎలాంటి రక్షణ లేదని నేను అనుకుంటున్నాను. కాబట్టి క్రింద ఉన్నటువంటి వాడికి రక్షణ మనం కలుగచేయడం న్యాయంగానే ఉంది కాని తనవంటివాడే పేదవాడు తన తోటివాడికి అప్పు ఇస్తే అది పోకుండా ఉండేదానికి మార్గం లేకపోయినట్లయితే ఎవరికోసర్థకు మనం తెస్తున్నామో అదే సమాజంలోనే ఉన్నటువంటి వాడికే మరొకడికి మనం నష్టం చేసినవాళ్ళము అవుతున్నాము. తరువాత ఇది వ్యక్తి

గతంగా కొంతమంది వ్యక్తులు ఇచ్చిన అప్పులకు మాత్రమే వర్తిస్తోంది. కోఆపరేటివ్ సంస్థలోగాని కమర్షియల్ బ్యాంకులకుగాని ప్రభుత్వం ఇచ్చే అప్పులకుగానీ వేటికీ ఇది వర్తించదు. వాళ్ళను అప్పులలోనుంచి పైకి తీసుకు రావాలి అంటే న్యాయంగా అది కూడా తీసివేయాలేమో! బహుశ: యు.పి.లో అనుకుంటాను 4,200 ఆదాయం వచ్చేవాళ్ళకు ప్రతివాళ్ళకుకూడా కో ఆపరేటివ్ అప్పులుగానీ కమర్షియల్ బ్యాంకులు ఇచ్చిన అప్పులుగానీ ప్రభుత్వం ఇచ్చినవిగాని వ్యక్తిగతంగా తీసుకున్నవిగాని ఏవి అయినా సరే రద్దు చేసే చట్టాన్ని యు.పి లో తెచ్చారు. ఆ రకంగా న్యాయంగా అప్పులనుంచి విముక్తి చేయాలని అనుకున్నట్లయితే ఏ రకం అప్పులు అయినా సరే వాడు తీర్చలేని పరిస్థితిలో ఉన్నాడు అని అనుకున్నప్పుడు దానిలోంచి బయటపడడానికి అవసరమైన చర్యలు మనం తీసుకోవలసిన అవసరం ఉంది. వాళ్ళకు తిరిగి అప్పులు ఇచ్చే పరిస్థితిని గురించి కూడా నాముందు మాట్లాడిన మిత్రులు మాట్లాడారు. ఆ వివరాలలోనికి నేను పోలేను. అది కూడా కలుగచేయాలి. అప్పులు చాల ఎక్కువ వడ్డీకి ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాడు అంటున్నారు. నిజమే. చాల రకాల వడ్డీలు ఉన్నాయి. వారము వడ్డీ, రోజు వడ్డీ ఇట్లా చాలా రకాలలోన వడ్డీలు ఉన్నాయి. కాని కమర్షియల్ బ్యాంకులోకూడా 3 నెలలకు ఒకసారి అసలుకు వడ్డీ కలుపుతున్నారు. అసలు వడ్డీ కలిపి పీనల్ వడ్డీ వసూలు చేస్తున్నారు ఇది ఏ విధంగా చిన్న రైతుకి ఉపయోగపడుతుందో నాకు అర్థం కావడం లేదు. వీటిని కూడా దృష్టిలో పెట్టుకుని వీటికికూడా సరయిన చర్యలు తీసుకోవాలి అని మనవి చేస్తున్నాను. కాని డిఫరెన్షియల్ ఇంటరెస్టు అంటారు. నిజమే కాని చాల తక్కువమందికిమాత్రం ఇవ్వడం జరుగుతోంది. మిగతావారికి ఇచ్చేది 13, 15, 16 పర్సంటు వడ్డీలకు ఇస్తున్నారు. 3 నెలలకు ఒకసారి అసలుకు వడ్డీ కలుపుతున్నారు. ఇది దృష్టిలో పెట్టుకొని వీరందరకు రుణకలుగచేయవలసిందిగా కోరుతు శలవుతీసుకుంటున్నాను.

Sri E. Ayyapu Reddy :—Mr. Speaker, Sir, Unfortunately this Bill declares a large segment of Andhra Rural people as unworthy of credit without conferring any tangible benefit on them. This bill speaks volumes about the progress we have made during the last 30 years. This Bill also is a monumental representative of 11 years socialism we have achieved under Smt. Indira Gandhi. This Bill is said to be for the purpose of implementing the 20 Point Programme. The 20 Point Programme itself is a sad commentary on the economic state of affairs of India. I just want to quote an incident which I had experienced in America while I was there in May. In the Airport of Atalanta, I met an American. He asked me, "What is your 20 Point Point Programme? You are saying you are abolishing bonded labour. Is there bonded labour in India? What did Nehru do for the last 17 years? Did he not make an attempt to abolish this bonded labour during his regime? We are all thinking that he was a great man, a great humanitarian. Now after 17 years of his regime, you come and say that still there is bonded labour and it requires to be abolished". 4-30 p.m.

I attempted to tell him that this is not the state of affairs but he was not convinced. He was convinced that Nehru overlooked and did not allow bonded labour to be abolished. While he came out, he spoke about India and about socialism of all other countries. This Bill unfortunately is a sad commentary on the state of affairs on the rural economy of Annapurna-Andhra Pradesh. It does not matter, if we are accepting true facts and after trying to remedy the state of affairs, I would be quite happy; but unfortunately this Bill does not confer any benefit what so ever on these poorer sections while declaring them to be unworthy of credit in the market. This Debt Act does not apply to debt due to the State. For a debt due to a Co-operative Society, to a Bank to Government, it does not speak. Above all, this Debt Act does not apply for the prices of goods brought by him. Suppose, he has bought some goods from a shop, then this Act does not apply. Even if he has indebted to a toddy shop or to a liquor vendor, this act does not apply. If he has gone and bought some food grains from his Master, this Act does not apply. There are 12 exemptions in this Act. I want a straight answer from the Government. What is the debt to which this Act apply? The exemptions are twelve in number. Any debt can be brought in under this lap. Any clever lawyer can easily bring any debt under this law. Usually he says "I am borrowing it for the purpose of my family necessity Viz., to purchase clothes. Then this Act has absolutely no application. Does it confer any benefit. What type of benefit of debt which you want to give him? Kindly let me know. Absolutely nothing. Our friends are thinking this is going to help the poor man. No, it does not help the poor man but on the other hand,it is smoothens the credit facilities which he is traditionally enjoying. What is more surprising is that this is applicable only to debt that he has incured prior to 26th December, 1976. Does it apply to any debt which has been incurred subsequent 25th December, 1976? or which is going to be incurred hereafter? No, Kindly see the definition of 'debt'. "Debt' includes any liability owing to a creditor in cash or in kind, whether secured or unsecured payable under a decree or order of a civil court or otherwise and subsisting at the commencement of this Act....It may be sufficient at the commencement of the Act. You cannot abolish future debts. Therefore, this Act applies only to debts which were incurred prior to 26th December, 1976. So a creditor can easily say that this amount has been bought for the necessities of his life Viz., for purchasing clothes. Even if he had said that he took the amount for the purpose of drinking, he saved. This 'debt' includes any debt. Kindly see clause (viii). It says "Any debt which represents

the price of goods or property whether movable or immovable purchased by a debtor or any amount due under a Hire-Purchase agreement. (ix) any advance of money given to a debtor by a Person as the price of goods or property to sold later on by the debt or: కేవు ప్రొద్దున వాడు శనగకాయలు అమ్ముతాను అన్నా ఈ ఆక్టు అప్లయి కాదు. So practically, there is an eloborate procedure. There is a Tribunal, Appellate Tribunal: it only go into the question of pleged articles for recovering ordinarily other debts. He has to go to a Civil Court. The Appellete Tribunal would only pass an order and that order has to be executed in a Civil Court. We all know what amount of delay is incurred for executing the decrees by the courts. During the last 30 years, I have not seen, any decree of a Civil Court having been executed and the amount realised within a period of 3 or 4 years. So the object is laudable. But it is harming on the other hand the very innocent third parties. As Mr. P. V. Ramana said there are some poor ladies who having sold their little land or small property or having lent their small amount to poor people, they are all standing aghast because by one stroke these debts have been abolished. That is the impression we are having in the rural areas.

Unfortunately 'rural artisan' has been defined. It means, a person who does not hold any agricultural land and whose principal means of livelihood is production or repair of traditional tools, implements and other articles or things used for agriculture or purposes ancillary there, and includes a person who normally earns his livelihood by practising a craft either by his own labour or by the labour of all or any of the members of his family in rural area:" 4-40 p. m.

But the dictionery meaning for 'craft' is skill, cunning, decett, trade. So even a money lender can say 'I am a rural artisan'. Because this is a trade. You have not defined 'craft' any where. There are many 'crafts' in the Act. As a matter of fact, the people who have drafted this Bill, unfortunately, have not taken into consideration the very many other provisions and the various other enactments. For example, the Civil Procedure Code has been recently amended. There it was made impossible for any decree-holder to attach the house property or the property of a labour, or that of a agricultural labourer or of an artisan, thereby making it impossible for people to drive him out of his house or to attach the tools of his trade. Therefore this bill requires a Serious reconsideration.

Thank you.

(శ్రీ యు.ఎ. సూర్యనారాయణ రాజు:-అధ్యక్షా, సన్నకారు రైతుల చేతి వృత్తుల, వ్యవసాయ కూలీల ఋణ విమోచనకు ప్రతిపాదించిన బిల్లును సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈ మూడుతరగతులవారు ఏ వ్యక్తి దగ్గర ఋణం తీసుకున్నప్పటికి అది చెల్లించనక్కరలేదని ఆర్డినెన్స్ 1976లో తీసుకు వచ్చారు ఇప్పుడు దానిని బిల్లుగా తీసుకువచ్చారు. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించి చాలామంది వ్యవసాయ కూలీలు డెల్టా ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. వారు అక్కడ కష్టపడి సాలీనా మూడు నాలుగు వందల రూపాయలు సంపాదించి వారి గ్రామాలకు పంపిస్తూ వారికి తెలిసిన వారికి ఇచ్చిన సంఘటనలు వున్నాయి. అటువంటి వారిని కూడ మనీ లెండర్స్‌గా చూస్తే వారు చాలా నష్టపడతారు. అటువంటి వారికి ఈ బిల్లులో రక్షణ లేదు. వీటికి వడ్డీ లేదు. ఇందువల్ల పాలెకాపు, రైతుల సంబంధం చెడుతుంది కనుక ఇలా డబ్బు ఇచ్చిన వారికి రక్షణ కలుగచేయాలని కోరుతున్నాను. ఇటువంటి రూరల్ క్రెడిట్‌కు సంబంధించిన బిల్లును సెలక్టు కమిటికి పంపిస్తే గ్రామాలలోని అనుభవాలు తెలుసుకోటానికి అవకాశం వుంటుంది. ఈ ఆర్డినెన్స్ వచ్చిన తరువాత గ్రామాలలోని ఈ మూడు తరగతుల వారికి ఋణాలు దొరకక చాలా బాధలు పడుతున్నారు. కమర్షియల్ బ్యాంకులు కాని, ఇతర గ్రామీణ పరపతి సంఘాలు కాని నామ మాత్రంగా వున్నాయి కాని వీరికి సహాయపడటం లేదు. రిజర్వ్ బ్యాంక్ రూల్స్ ప్రకారం ముందు 15 పర్సంటు డిపాజిట్స్ సేకరించిన తరువాతనే రుణాలు ఇవ్వటానికి వీలుంది. గ్రామాలలో 1000 కోట్ల రూపాయల వరకు క్రెడిట్ ఇవ్వవలసి వుంటుందని అంచనా వేశారు. ఈ సందర్భంలో గ్రామాలలో వారికి కావలసిన ఋణ సౌకర్యాలు కలుగచేయాలని. అందుకు తగిన మార్గాలు ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ యం. ఓంకార్:—అధ్యక్షా, ఈ బిల్లుయొక్క మంచి చెడ్డలను ఆలోచించేటప్పుడు – ఇది వరకు ఆర్డినెన్స్‌గా తెచ్చి ఒక సంవత్సరం పొడిగించారు. సుమారు ఇరవై నెలల కాలంలో దీనివల్ల వచ్చిన ఫలితాలు ఏమిటో చూడవలసి వుంది. బిల్లు తీసుకురావడం తప్పు అని నేను అనడం లేదు. ఎదో రూపంలో అప్పుల మండి విముక్తి పొందటం, అందుకు ఈ బిల్లును మేము ఆహ్వానిస్తున్నాము. కాని వాస్తవంలో వారికి ఋణ విముక్తి కలుగచేయబడిందా లేక వారి కళ్ల నీళ్లు తుడవటానికి మాత్రమే తీసుకురాబడిందా అని చూస్తే ఈ బిల్లు చాలా మందికి సహాయపడలేదని చెప్పవలసి వుంది. కేవలం డబ్బా కొట్టుకొని ప్రచారం చేసుకోవటానికి మాత్రమే ఇది ఉపయోగపడుతున్నది. గ్రామాలలో సన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలకు పది పర్సంట్ బోగర్ మిత్తికి, వడ్డి వాగులకు ఇచ్చి ధనికులు వారిని దోపిడి చేస్తున్నారు. వడ్డీ వాగులు తగ్గాలని మా మార్క్సిస్టు పార్టీ నాయకులు చెబుతున్నారు. పోలీసు అధికారులు, గ్రామాధికారులు ధనికులకు మద్దతుగా వుంటున్నందువల్ల వారు వేదల నుండి బలవంతంగా అప్పులను వసూలు చేసుకుంటున్నారు. ఈ బిల్లు ప్రైవేటు వ్యక్తుల నుండి తీసుకున్న అప్పులకి వర్తిస్తుందన్నారు. 'పో రేటివ్ సైటీలు, బ్యాంకులు, ఎగ్రికల్చర్ డిపార్టుమెంటు

ఇచ్చిన అప్పులకు ఈ బిల్లు వర్తించదు అని అన్నారు. ఇవి వారికి ఇచ్చిన అప్పుడు ఒక్క సర్కులర్ కూడా లేదు. వాటిని కూడా రద్దు చేస్తే సహాయం చేసినట్లు అవుతుంది. ప్రభుత్వం అదర్శంగా వున్నట్లు అన్పిస్తుంది. వాటిని మినహాయించడం వల్ల ఆగి ఇచ్చిన ఎంత మొత్తం అయినా వాటికి ఇది వర్తింప చేయకపోవడంవల్ల ప్రభుత్వం ఆదర్శవంతంగా లేదని చెప్పటానికి అవకాశం ఏర్పడుతున్నది. కనుక వాటికి కూడా ఈ బిల్లును వర్తింపచేయాలని నేను కోరుతున్నాను. ఇందుకు పోలీసుల మీద గ్రామాధికారులమీద ఆధారపడకుండా ప్రజా ప్రతినిధులతో కూడిన కమిటీలు వేసి ఈ ఆర్డినెన్స్ ప్రకటించిన తరువాత వసూలు చేసిన అప్పులను తిరిగి అప్పు చేసిన వారికి ఆడబ్బు ఇప్పించేట్లుగా చూస్తే బాగుంటుంది. ఆర్డినెన్స్ వచ్చిన తరువాత కూడా బలవంతంగా వసూలు చేసుకున్న సంఘటనలు వున్నాయి. కనుక ఒక కమిటీ వేసి ఆ కమిటీ ఇటువంటి వారిని పరిశీలించి ఆలా వసూలు చాబడిన సొమ్ముకు తిరిగి ఆ వ్యవసాయ కూలీ కు, చేతి వృత్తుల వారికి, సన్న కారు రైతులకు తిరిగి ఇప్పించే పద్ధతి ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. ఆలాంటి మార్పు బిల్లులో ప్రవేశ పెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ. పి. శ్రీరామ్మూర్తి—అధ్యక్షా, గ్రామీనాభివృద్ధి మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లును సమర్థిస్తున్నాను. మొట్ట మొదట లేకపోయినా సన్నకారు రైతులను, చేతివృత్తుల వారిని, వ్యవసాయ కూలీలను కూడా ఈ బిల్లులో చేర్చినందుకు వారికి కూడా ఈ అప్పుల నుండి మినహాయిస్తున్నందు నా సంతోషాన్ని ప్రకటిస్తున్నాను.

అధ్యక్షా, యీ బిల్లువల్ల ప్రభుత్వము యిచ్చినటువంటి అప్పులు తప్పించి 4-50 P.m.
గ్రామాలలో ఆర్థిక సౌకర్యము కలుగజేసేందుకు వీలుగా ఏమీలేదు. ఈ బిల్లు వల్ల భూస్వాములు, పావుకార్లు సహకారము యీ పేద ప్రజలకు ఏ విధంగానూ లేకుండా పోతుంది. అయితే మన భారతదేశములో బ్యాంకులు నేషనలైజేషన్ పనికిరాదు అంటూ కేంద్రంలో వాదించి బయటకు వచ్చినవారే యీ నాడు అధికారములో ఉన్నారు. పేపర్లో చూసాను. ఆస్తులు లేనివారికి బ్యాంకులు అప్పులు యివ్వడానికి వీలులేదనే ఆదేశపత్రం బ్యాంకుల మంచి పంపించడము జరిగింది. ఈ తరుణములో యీ బిల్లును గ్రామాలలో ఉన్నటువంటి ఆర్డినాన్సు అగ్రికల్చరల్ లేబర్, సన్నకారు రైతులను దృష్టిలో పెట్టుకొని మనము బ్యాంకింగు వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలి. పెద్దలు రాజుగారు ఒక విషయం చెప్పారు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలో గ్రామీణ బ్యాంకులు కూడా ఓపెన్ చెయ్యడము జరిగింది. దేశంలో ఉన్నటువంటి ప్రతి ప్రాంతానికి ప్రజానీకం అందరికీ కూడా సహకారం అందేలా గ్రామీణ బ్యాంకులు స్థాపించడము జరిగింది. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ సూత్రాల ప్రకారము ఆస్తులు లేనివారి, మరియు నిరుద్యోగులకు అప్పులు యివ్వరాదని బ్యాంకులకు ఆదేశాలు వచ్చినతరువాత ఎంతవరకూ యీ బిల్లు ఉపయోగపడుతుందో ఆలోచించాలి పూర్వము రోజుల్లో రెవెన్యూ శాఖ ద్వారా తక్కావి బుణాలు సంగతి చూస్తే యీ స్మాల్ ఫార్మర్స్‌కు బుణాలు

అందజేయడము జరిగేది. ప్రతి గ్రామంలోనూ కూడా కోఆపరేటివ్ సొసైటీల ద్వారా యీ సన్నకారు రైతులకు బుణాలు అందేట్లు యీ బిల్లు ద్వారా సదుపాయము కలుగజేస్తే వారికి అభివృద్ధి చేసినవారయి అవుతాము. లేనిపక్షములో యీ బిల్లు బిల్లురాగానే వుంటుంది. అందువల్ల ప్రజానీకము ఇబ్బందులను తొలగించేట్లా యీ బిల్లును రూపొందించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, ఈ బిల్లు ఎయిమ్స్ అండ్ ఆబ్జక్టివ్స్ రీజన్స్ చూపించినట్లు ఉద్దేశ్యము మంచిదే. The State Government has viewed with great concern the exploitation of weaker sections of the community by unscrupulous money lenders and land lords. ఈ ఉద్దేశ్యము నెరవేర్చే నిమిత్తము యీ చట్టము చేస్తున్నారు. కాని ఈ చట్టములో ఉన్నటువంటు ప్రొవిజన్స్ ఆ విధంగా లేవు ఎందుకంటే ప్రతి క్రెడిటు రాతుసుడు కాడు. ప్రతి డెబ్టారు కూడా పుణ్యాత్ముడు కాడు. క్రెడిటర్ సదుద్దేశ్యంతో అవతలవానికి సహాయం చేద్దామని డబ్బు యిచ్చేవాడూ ఉన్నారు. వీళ్ళందరి దగ్గరనుండి తీసుకొని క్రొత్తగి తండనాలు ఆడకూడదు. తరువాత సంగతి చూద్దాము అనుకునే డెబిడర్స్ కూడా ఉన్నారు. నాకో మనుషులు ఏమయితేనేమి, నా పెళ్ళాము ఏమయితేనేమి, కుటుంబం ఎటుపోతే అటుపోయింది అనే దుర్మార్గులు ఉన్నారు. కాబట్టి ఎవరు మంచివారు, ఎవరు కాదు అనే డిస్క్రిమినేషన్ చేయగలిగి ఉండాలి. అది చేయగలిగితేనే యీ ఎయిమ్స్ అండ్ ఆబ్జక్టివ్స్ ఎచీవ్ చేయగలవారము అవుతాము. తీసుకునేవారు ఎవరు అయినా పరే ఒక రోజునవచ్చి అయ్యా నా భార్య జబ్బుతోవుంది. హాస్పటలులో జేరిపించాలి, నాకు ఒక వందరూపాయలు యివ్వండి అంటే వీడెవడు అంటే వయసులవారు ఒక వంద రూపాయలు యిస్తే వాడికి 100 రూపాయలు గోవిందా అన్నమాట. ఆ రకమైన క్లాజు బిల్లులో ఉద్దేశ్యము ఆదికాదు. అన్స్క్రిప్యులస్ మనీ లెండర్స్ నుంచి సేవ్ చేయడానికని ఆబ్జక్టివ్స్ అండ్ రీజన్స్‌లో వుంది. కాని అది డెఫినిషన్ లో లేదు. కాబట్టి క్రెడిటర్ అనే డెఫనిషన్ లో క్లాజ్ నెం 6 లో 'Creditor' means any person from or in respect of whom the debtor has borrowed అనే దాని దగ్గర who is an unscrupulous money lender or a landlord అనేది యాడ్ చేస్తే ఆబ్జక్టివ్స్ మరియు రీజన్స్‌ను ఎచీవ్ చేసినట్లు అయ్యేది. అట్లాగే డెబిటార్ డెఫినిషన్‌లో డెబిటర్ ప్రతీవాడు కూడా సదుద్దేశంతోచేసి వుండడు. అటువంటపుడు యీ డెబిటార్ డెఫినిషన్ Debtor means an Agricultural, a rural artisan of a small former, who has borrowed or incurred any debt for lawful purposes before the commencement of this Act. అనేది కాపుల్ ఫర్ పస్ కి దానిని తీసుకొని ఉన్నట్లయితే ఆది కూడా అన్స్క్రుప్యులస్ మనీ లెండర్ నుంచి లాండ్ లార్డ్స్ నుంచి తీసుకొని ఉంటే యీ బాకీ రద్దు అవుతుంది. అనేది పెడితే ఆబ్జెక్టివ్ అండ్ రీజన్స్ ఎచీవ్ చేసినట్లు అయ్యేది. ఇప్పుడు అది కావడము లేదు. తరువాత యీ 13, 14, 15 సెక్షన్సులో ఛాలా ఉద్దేశ్యము కోర్టుకు వెళ్ళడానికి వీలు లేదు అనే ప్రొవిజన్ పెట్టారు. బహుశా యీ బిల్లు డ్రాఫ్ట్ చేసేటప్పటికి దేశంలో మార్పు జరిగి ఉండదు.

అందుచేత యీ మార్పు జరిగే ముందు దేశంలో ఒక అర్థము పర్థము లేని ప్రొవిజన్స్ ఎమర్జెన్సీ ముందు పెట్టడము జరుగుతూ ఉండేది. డెబ్ట్ అంటే అర్థము యిలా ఉంది.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:—ఇది మామూలు డెబ్ట్ కాదు. ప్లెడ్జ్ అండ్ మార్ట్‌గేజ్‌కి మాత్రము వర్తిస్తుంది.

శ్రీ ఎస్. వెంకటరత్నం:—ఏది ఎలా ఉన్నా ఎమర్జెన్సీ ముందు పాస్ చేసిన ప్రతి యాక్టులోనూ కూడా ఒక రబ్బర్ స్టాంపు ప్రొవిజన్ పెట్టారు. కోర్టులకు వెళ్ళడానికి వీలు లేదని ప్రొవిజన్ పెట్టారు. ఇక్కడ రెండు అప్పలెట్ అథారిటీస్ పెట్టారు. టిబ్యునల్ తాహశీల్‌దారు దానికి న్యాయవిచారణ చేస్తారు. అప్పిలెట్ టిబ్యునల్ కలెక్టరు దానికి న్యాయ విచారణ చేస్తారు. ఇపుడు యీ బిల్లు పరికారము ఎవరు డెబ్టార్ ఎవరు స్మాల్ ఫార్మర్ అనేది యీ తహశీల్‌దారు నిర్ణయించాలి. ఈ తహశీల్‌దార్లు ఎంత వరకు న్యాయం చేస్తారో మనకు తెలుసు. వారు దొరకరు. వారి దగ్గర న్యాయస్థానం ఉంటే ఏమి జరుగుతుందో మనకు తెలుసు. ఎపుడైనా సెటిల్మెంట్ కేసెస్ తహశీల్‌దారు దగ్గర ఉంటే కట్టలు కట్టలు చెదలు తింటున్నాయి. అవి పరిష్కరింపబడలేదు. అందువల్ల యీ తహశీల్‌దార్లు దొరకరు. దొరికినా వారితో డీల్ చేయడం కష్టము. అటువంటి తహశీల్‌దార్లకు యిపుడు టిబ్యునల్ పవర్ యిచ్చారు. దాని మీద అప్పలెట్ అథారటి కలెక్టరు. కలెక్టరుగారికి యిదివరకు 114 పవర్‌లు ఉంటే యిపుడు దీనికి కూడా కలుపుతున్నారు. అటువంటి వారి దగ్గర తీరక లేక 100 కి 99 కేసులలో అన్యాయము జరిగే అవకాశము ఉన్నపుడు కోర్టుకు వెళ్లడానికి వీలు లేదు అనడంతో ఏ పర్‌పస్ కోసము అయితే యీ యాక్టు పెట్టారో ఆ పూర్ పీపుల్ యీ యాక్టు వల్ల పర్‌పస్ సర్వ్ కావడము లేదు. కాబట్టి ఆ ప్రొవిజన్స్ తీసివేయాలని కోరుతున్నాను. ఇపుడు సొమ్ము వుచ్చుకునేవాడు అంతా బీదవాడు అయి ఉండవచ్చు. ఈ ఎమెండుమెంట్ పరికారం యిచ్చే వారు బీద వాడు అయి ఉంటే యీ చట్టము వర్తించదు. చాలా సెన్సిబుల్ ఎమెండుమెంటు గవర్నమెంటు తీసుకువచ్చారు. దానికోసము గవర్నమెంటును నేను హృదయ పూర్వకముగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాస్ :—అధ్యక్షా, యీ బిల్లు ఉద్దేశ్యము మంచిదిగా ఉన్నప్పటికీ ఫలితాలు మాత్రము మంచిగా ప్రజలకు ఎమీ లాభించటము లేదు. పల్లెలలో అంతకుముందు షావుకార్లు భూస్వాములు ఏమైనా అప్పులు యిచ్చినా వారు యీ బిల్లు వల్ల వచ్చే సాధకబాధకాలు ముందే తెలుసుకొని తెలివిగా జాగ్రత్త పడ్డారు. ఏ భూస్వామి అయినా, షావుకారు అయినా కాని తెలివిగా యీ బీద రైతులవద్ద ఏమైనా వస్తువులు కుదువపెట్టికొని అప్పులు యివ్వడము లేదు. ఇప్పుడు నీతిపరులుగా అప్పులు తీసుకునేవారు ఉన్నారనే

నమ్మి ఎవరూ అప్పులు యివ్వడము లేదు. ఒక వేళ యిచ్చినా లోపాయికారిగా మిత్తి, ఇంటరెస్టులు ఏర్పాటు చేసుకుంటారు. ఇంటరెస్టు, అసలు మొత్తము వచ్చిన తరువాతనే వారి దగ్గర కుదువకు పెట్టుకున్న వస్తువులు తీసుకునే అవకాశము ఉంటుంది. ఏమీ లేకుండా ధర్మముగా, న్యాయంగా ఏ ఋణము మనకు వస్తుందని అనుకోవడానికి వీలు లేదు. మెన్న ఓట్ల కోరకు ప్రచారంలో మీరు చెప్పిన విషయాలు వారు అర్థము చేసుకొని భూస్వాములు,

5-00 P. M.

షావుకారులు తెలివిగా ముందే జాగ్రత్త పడ్డారు. దీనివల్ల జరిగిందేమంటే ఎవరైనా పాపం మీద వారు అని నమ్మిచేబదులు యిచ్చిన వారు బాధపడుతారు. షావుకార్లు నష్టపడే అవకాశం లేకుండా జాగ్రత్త పడ్డారు. దీని విషయములో ప్రభుత్వం హెల్ప్‌లెస్ అని చెప్పాలి, ఎలా పరిష్కారం చేస్తుందో తెలియదు, స్లోగన్ గురించి యిది పనికి వస్తుంది. ఎదైనా యాక్టు తెచ్చినప్పుడు, ఋణం ఎగొట్టడానికి మార్గం చూపించినప్పుడు ఎవరికి నమ్మి గుడాలు యిచ్చే పరిస్థితి లేకుండా పోతుంది. చిన్న ఫ్యామిలీకి వంద రెండు వందలు కావాలంటే ఏ మాదిరిగా తెచ్చుకుంటాడు ఈ పరిస్థితిలో షావుకారు వద్దకు పోయినగ పెట్టి తెచ్చుకునే పరిస్థితి యీ బిల్లు ద్వారా ఎక్కువగా తెచ్చిపెట్టారు. ఇది తెచ్చి ఒక రకమైన హామీ పెట్టాలనే పరిస్థితి తీసుకువచ్చారు, బాధలు పడుతూ జీవించేవారికి అప్పు పుట్టని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పరముగా కో-ఆపరేటివ్ సొసైటీస్‌ను పెట్టి ప్రతి గ్రామములో డబ్బు అందించే ఏర్పాటు చేసిన తరువాత యిది పెడితే బాగుండేది. అమ్మ పెట్టదు, అడుక్కోనివ్వదు అనే పద్ధతిలో యీ బిల్లు పెట్టడములో మంచి కంటే చెడు ఫలితాలు ఎక్కువగా వచ్చే పరిస్థితి వుంది, చట్టము చేస్తున్నారు, మంచిదే. కాని భవిష్యత్తులో ప్రతి గ్రామములో తప్పనిసరిగా కో-ఆపరేటివ్ సొసైటి ఏర్పాటు చేసి దాని ద్వారా ప్రతి వాడికి డబ్బు అందించే ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను

(శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా. మారటోరియంకు సంబంధించి యీ బిల్లు ప్రవేశపెట్టారు, ఒక బిల్లు ప్రవేశపెట్టినప్పుడు దానిలో వుండే సాధక బాధకాలను యోచన చేయకుండా చేసినప్పుడు యీ ప్రభుత్వాన్ని ఏమి అనాలో అర్థం కాకుండా వుంది. ఈ రోజు ఏమి అన్నారు. A Bill to provide relief from indebtedness to agricultural labourers. అగ్రికల్చర్ లేబరుకు ఏ విధంగా అప్పు యివ్వదలచుకున్నారు? ప్రైవేటు పార్టీస్ యివ్వవద్దు అన్నారు. యీ రోజు మీరు పర్సనల్ సెక్యూరిటీ మీద యివ్వదలచుకున్నారా? వారు యివ్వవలసి వుంటే ఎగొట్టుమన్నారు, రూరల్ ఆర్టిజన్సుకు గ్రామీణ బ్యాంకుల నుండి యిస్తామన్నారు, ఎన్ని గ్రామీణ బ్యాంకులు వున్నవి? గ్రామీణ ప్రజలకు ఏ విధంగా పని చేస్తున్నవి? ప్రాక్టికల్‌గా పరిస్థితి ఏమిటి అనేది ఎవరు గమనించడం లేదు. చేతి వృత్తుల వారిని ఎగొట్టుమన్నారు, స్మాల్ ఫార్మర్సుకు అలాగే అన్నారు, యీనాడు గ్రామాలలో వుండే ఫార్మర్సుకు ఏ బ్యాంకు లోను దొరకడం లేదు, స్మాల్ ఫార్మర్సుకు యిస్తున్న వారిని యివ్వకుండా చేశారు, కుటీర పరిశ్రమల సహాయం కొరకు ఏదో ఏర్పాటు

చేశారు, 72 వ సంవత్సరము నుండి అది పని చేస్తున్నది. స్మాల్ ఫార్మర్సుకు ఎన్ని బ్యాంకుల నుండి లోన్స్ యిస్తున్నారు? గాంధి చెప్పారు. Cooperative Societies are the backbone for the development of every village. యీ రోజు సొసైటిస్ పొలిటికల్ మెంటివేషేడ్‌గా తయారు అయినవి, భూమి శాకట్టు పెట్టుకొని యివ్వవలసిన దానికి ఏన్‌కంబర్స్ సర్టిపికెట్సు కొరకు రైతులు తిరగలేని పరిస్థితి ఏర్పడి మానివేశారు. హేస్టిగా బిల్స్‌ను తీసుకవచ్చి ప్రజల యిబ్బందులు ఏమిటో చూడకుండా ప్రజలకు అప్పు పుట్టకుండా చేస్తే దీనిని పాస్ చేయాలంటే ఏమి పాస్ చేయాలి ?అన్‌లెస్ the Government clearly tells that there are alternative agencies, there is no use of b.inging this legislation. We are going to provide loans to them. అని చెబితే పర్యా లేదు. ఒక యిన్సిడెంట్ మీ దృష్టికి తెస్తాను. ఒకడు చనిపోయాడు, వాడిని దహనం చేయాలి, ఒక ఎకరం పొలం వాడికి వుంది, దహనం చేయడానికి డబ్బు కావాలి, వంద రూపాయల కొరకు పొద్దిటి నుండి సాయంత్రము వరకు తిరిగారు అప్పు పుట్టలేదు, స్నేహితులందరు చేరి రెండు రూపాయల చొప్పున వేసుకొని దహనం చేశారు, దహనం కొరకు కూడా అప్పు పుట్టని తరిస్థితి తెచ్చి పెట్టింది. మరి యిటువంటి పరిస్థుత్యాన్ని ఏమి అనాలో అర్థం కావడం లేదు. పరిత్యాగ్యాయ పరిస్థితులను కల్పించి యిటువంటి బిల్లును తీసుకువస్తే బాగుంటుందని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ జె. చామోదర రావు:—అధ్యాక్షా, అంగట్లో బెల్లం గుళ్లో లింగానికి సమర్పాయామి అన్నారు, అంటే ఏమి ఖర్చు లేకుండా అంగట్లో వున్నదానిని దేముడికి సమర్పించడం. యీ బిల్లు పరిస్థితి ఆ విధంగానే వుంది, శాసనం చేస్తున్నందుకు వేరు వస్తుంది, యిచ్చినవాడు తీసుకున్నవాడు, వారే బాధపడుతారు, యిచ్చినవాడు బీదవాడు అయినా బాధపడాల్సిందే. ఇది యిందిరా గాంధీగారు చేసిన మంత్రం. మన డబ్బు పోకూడదు. ప్రభుత్వ యంత్రాంగం బాగుండాలి. కాని అది బూచి అని చూపించి అప్పు యిచ్చేవాడిని యివ్వకుండా చేశారు. ఎన్నో కేసులు మా దృష్టికి వచ్చాయి, ఎన్నో దావాలు వేయడం జరిగింది, ఏమి చేశారు ? దీనివల్ల గ్రామాలలో వుండే సహకారభావాన్ని సానుభూతిని, చట్టాల ద్వారా, ఏమి లేకుండా చేసారు. ప్రజలలో ఒకరి మీద ఒకరికి ఉండే సహకారాన్ని, సానుభూతిని అభిమానాన్ని ఈ చట్టాల ద్వారా లేకుండా చేస్తున్నారని గుర్తుంచుకోవాలి. గ్రామాలలో అప్పు పుట్టే పరిస్థితి లేదు. ప్రజలు బాధపడిపోతున్నారు. భూస్వాములు వ్యవసాయదారులకు అప్పు యిచ్చే పరిస్థితి లేదు.యీనాడు వారిని ఆదుకోవలసిన పరిస్థితి వుంది. ప్రభుత్వం ఏవిధంగా వ్యవహారం చేస్తుంది. గ్రామీణ బ్యాంకులను ప్రతి గ్రామములో పెటారా? ఇకపోతే అసలు పది సంవత్సరాలకు పూర్వము లేక ఎప్పుడో బి.సి. వాటి గ్రామాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని యీ బిల్లు యింటర్‌డ్యూస్ చేసి వుంటారు. ఈ పది సంవత్సరాలలో గ్రామాలకు పోయి వుంటే యీ బిల్లు తీసుకురారు. గ్రామాలలో ఒకరినొకరు పూర్వంలాగా ఎక్స్‌ప్లాయిట్ చేసే వద్ధతి లేదు.

పాలేరు వుంటాడు. వేయి రూపాయలు అప్పు యివ్వమని తన యజమానిని అడుగుతాడు. అతను ఎక్కడి నుండో అప్పుతెచ్చి యితనికి యిస్తాడు. మిత్తి వుండదు. అలాంటి దానిని ఎగ్గొట్టాలంటే ఎట్లా? కోర్టుకు పోయి అప్పులు వసూలు చేసుకున్నవి నేను చూడలేదు. అలాంటి పరిస్థితి గ్రామాలలో లేదు. మీరు ఎగ్గొట్టమన్నా వారు యథావిధిగా నమ్మకముతో వ్యవహరిస్తారు. అయితే డివైడ్ అండ్ రూల్ పద్ధతి మంచిది గాదు దానివల్ల గ్రామాలలో వర్గ విభేదాలు సృష్టిస్తున్నారు, అది సరైన పద్ధతి గాదు, తిరిగి వర్గ విభేదాలను పూడ్చాలంటే
5-10 p.m. సామాన్యమైన విషయం గాదు. దానిని మనం ఎదుర్కోవలసిన పరిస్థితి వస్తున్నది, ఇది తీసుకొచ్చి కలసి ఉన్నవాళ్ళను కొట్లాడుకునే వారిగా చేయడం మంచిది కాదని, సరైనది కాదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ పరకాల శేషావతారం:—అధ్యక్షా, ఈబిల్లులో ప్రసంగించినటువంటి అనేక మంది గౌరవ సభ్యులు మూడు విధాలుగా తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. మొత్తం మీద ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యాన్ని యావన్మంది సభ్యులు సభ్యులుకూడా ప్రస్తుతించినందుకు, ఈ బిల్లుతోపాటు ఆప్పుడు ప్రవేశపెట్టినటువంటి అమెండుమెంట్సునుకూడా అభినందిస్తూ చెప్పినందుకు గౌరవసభ్యులకు నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను. అసలు ఈ బిల్లువల్ల ఎంతమందికి లాభం వస్తుంది? ఎందుకు ప్రవేశపెట్టినట్లు అని ప్రాథమికమైనటువంటి విషయాలమీద కొన్ని ప్రశ్నలు వేయడం జరిగింది. భారత దేశంలో రూరల్ ఇన్ డెబ్ట్ నెస్ మీద రెండు దశాబ్దాల రిపోర్టు చూస్తే జాతీయస్థాయిలో సగటున ఉన్న రుణభారం 11.1 ఉంటే ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లో 17.7 ఉంది. మన భారత దేశంలో రుణభారంతో కృంగుతున్నటువంటి రాష్ట్రాలలో మనది నాల్గవ రాష్ట్రంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా వ్యవసాయ కుటుంబాలలో రుణభారం ఉన్నటువంటివారిని చాలా తక్కువ దృష్టితో చూస్తున్నారని, మనం దేశంలో ఎక్కువగా కృంగుతున్నామని సభవారి దృష్టికి తీసుకువస్తున్నాను. రెండవ విషయం—ఎంతమందికి ఇది వర్తిస్తుంది? ఎలాగ వర్తిస్తుందని గౌరవసభ్యులు అడిగారు. నేను మనవి చేస్తాను. ఆర్డినెన్సుకు పూర్వం, మారటోరియం ప్రకటించేనాటికి మన రాష్ట్రంలో 22 వేల దావాలు పడ్డాయి. 1408 డిక్రీలు జరిగాయి. సుమారు 6 కోట్ల రూపాయలు నిలిచిపోయింది. అయితే ఇది ఏ రకంగా వర్తిస్తుందని గౌరవ సభ్యులు అడిగారు?

(శ్రీ కె. అయ్యపురెడ్డి:—మీరు చెప్పినటువంటివి—ఆర్డినెన్స్ పాస్ చేసిన తరువాత అప్లికేషనులుపెట్టి స్టేలు తీసుకొని వచ్చారు. ఫైనల్ డెసిషను కాలేదు. క్లాజు 8, 9 క్రింద అప్లయి అవుతుందా లేదా అనే చర్చ లేకుండా స్టేలు ఇచ్చారు. ఇప్పుడు ఈ క్లాజు 8, 9 క్రింద అన్నీకూడ ట్రాన్సిసేస్తున్నారు. ఆ వివరాలుకూడా తెప్పించండి. చర్చనైన డిక్రీలు అమలు జరుగుతున్నాయి. స్టేలు వెకేట్ అవుతున్నాయి.

శ్రీ పరకాల శేషావతారం :—ఇది సమాచార శాఖ సేకరించిన లెక్కల ప్రకారం చెప్పిన విషయం. మన రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామ ప్రాంతాలలోని వ్యవసాయ కుటుంబాల సంఖ్య 62.90 లక్షలు అయితే వ్యవసాయం మీద జీవించేవారి సంఖ్య 101.2 లక్షలు. వ్యవసాయ కార్మికులు 15.45 లక్షలు, చేతి వృత్తులు చేసుకొని జీవించేవారి సంఖ్య 2.18 లక్షలు. ఇతర వృత్తులు చేసుకునే కుటుంబాలు 8 04 లక్షలు. ఇంతమంది ఈ చట్టం యొక్క పరిధిలోకి వస్తారనే విషయాన్ని సభ్యులు గ్రహించాలని కోరుతున్నాను. ఈనాడు మనకు సర్వే లెక్క ప్రకారం 5 ఎకరాల మెట్ట, 2 1/2 ఎకరాల మాగాణి క్రింద వచ్చే వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు. ఆర్టిజాన్ కాటగిరీ క్రిందకు వచ్చే వారు ఎంతమంది ఉన్నారు అని లెక్క వేస్తే కల్టివేటర్స్ క్రింద 65.74 కోట్ల రూపాయలు, అగ్రికల్చర్ లేబరు క్రింద 22.40 కోట్ల రూపాయలు, ఆర్టిజాన్స్ క్రింద 4.15 కోట్ల రూపాయలు, ఇతరులను తీసివేస్తే మొత్తం సుమారు 107.9 కోట్ల రూపాయలు దీని క్రింద వర్తిస్తుందేనే మాట నేను మనవి చేస్తున్నాను

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— లేబరు, ఆర్టిజాన్ నెంబరు బాగానే ఉంది. చాలా సంతోషం. వారికి ఏ డెట్ నుంచి రిమూవ్ చేసారు ?

శ్రీ పరకాల శేషావతారం :— ప్రయివేటు మనీ లెండింగు ప్రభావం ఏ విధంగా ఉందో కూడా చెబుతాను. 1951-52 లో గవర్నమెంటు ద్వారా ఇచ్చినటువంటి రుణాలు 3 1 కోట్లు రూపాయలు, 1961-62 లో 2.25 కోట్లు, 1971-72 లో 2.21 కోట్లు. కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా ఇచ్చినది— 1951-52 లో 2.9 కోట్ల రూపాయలు 1961-62 లో 6.61 కోట్లు. 1971-72 లో 9.37 కోట్లు. కమర్షియల్ బ్యాంక్సు ద్వారా 1961-62 లో 14 కోట్లు, 1971-72 లో 1.98 కోట్లు. మొత్తం 18.51 కోట్లు. ఇక మనీ లెండర్సు నుంచి వచ్చే క్రెడిట్ చెబుతాను. 1951-52 లో 68.16 కోట్లు, 1961-62 లో 75.59 కోట్లు 1971-72 లో 46. 2 కోట్లు. లాండు లార్డ్సు, ప్లీడర్సునుంచి తీసుకున్నది — 1951 లో 8.1, 1961-62 లో 10 58, 1971-72 లో 28.25 కోట్లు. బంధువుల దగ్గరనుంచి, స్నేహితుల దగ్గరనుంచి తీసుకున్న రుణాలు—1961-62 లో 2.12, 1971-72 లో 12.57 కోట్లు. ఇతరుల నుంచి తీసుకున్నది—2.9, 2.72, 3.85 కోట్లు. మొత్తం మీద ఈనాటికి ప్రయివేటు మనీ లెండర్సు ఇచ్చినది 46.82 కోట్లు ఉంది. లాండు లార్డ్సు దగ్గరనుంచి తీసుకున్నది 23.25 కోట్లు ఉంది. కనుక అది ప్రధానమైన భూమిక నిర్వహిస్తున్నదని దీనివల్ల తెలుస్తున్నది. అయితే ఈ విధంగా రుణం విముక్తి చేస్తున్నాము. మళ్ళీ వారికి రుణం కల్పించడానికి ఏమి అవకాశాలు కలుగజేసారని గౌరవ సభ్యులు అడిగారు. ఈ వేళ ప్రయివేటు ప్రయిమరీ కో-ఆపరేటివ్ సొసైటీల నుంచి 71.55 కోట్లు ఇస్తున్నాము. ఇందులో సహకార సంఘాలలో ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసిన వెంటనే సభ్యులుగా చేరాలని గౌరవ సభ్యులందరికీ తెలిసినదే. ఈనాడు సహకార సంఘాల

ద్వారా, లాండు డెవలప్ మెంటు బ్యాంకుల ద్వారా కాని క్రెడిట్ సొసైటీల ద్వారా కాని మనకు దొరికే రుణాలలో 75 శాతము చిన్నవాళ్ళకు ఇవ్వాలనే నియమం పెట్టిన సంగతి మనకందరకూ తెలుసు.

అందుచేత ప్రయిమరీ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా 71.55 కోట్లువస్తే అందులో 75 శాతం చిన్నవాళ్ళకు యిస్తున్నామనుకుంటే 51 64 కోట్ల ఋణం వ్యవసాయ రుణాల క్రింద యివ్వబడుతున్నది. ప్రయిమరీ లాండ్ డెవలప్ మెంటు బ్యాంక్సు ద్వారా 75 కోట్లు, అంటే ప్రభుత్వం లోన్సు ద్వారా 10.75 కోట్లు. మొత్తం 189 85 కోట్లు యీ చిన్నవాళ్ళకు యిస్తున్నాము అనేటువంటిది నేను మీకు మనవి చేస్తున్నాను ఆ విధంగా తీసుకొన్నప్పుడు మనకు 107.30 కోట్లు అవసరం వున్నదని యిందాక మనవిచేశాను. కాని యీ సహకార సంస్థల ద్వారా యిస్తున్నటువంటి వాళ్ళకు అందుబాటులో ఉన్నటువంటి ధనం 189 కోట్లు. అందుచేత యిందులో యింకో విషయం యివ్వాళ్ళ దేశంలో ఉన్నటువంటి గ్రామీణ జీవితంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి యీ అప్పు మాపి చేసేటువంటి అవకాశం యివ్వాలని చాలామంది సభ్యుల కోరిక. అయితే ప్రతిఒక్కరికి యివ్వాలనే నియమం అది కేవలం మన రాష్ట్రి ప్రభుత్వానికి వీలైన విషయం కాదు. అందరిని స్పృశించాలంటే కనకరెంటు లిస్టు ప్రకారం భారత ప్రభుత్వం యొక్క అనుమతి పొందవలసివుంటుంది. ఇది కేవలం మన రాష్ట్రంలో చేసినటువంటి శాసనం. ఈ విధంగా చూసినప్పుడు యీ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉత్పత్తి శక్తులను మాత్రమే మనం మొట్టమొదట ముట్టుకొన్నాం. అందులో చిన్న వ్యవసాయదారులు, వ్యవసాయం మీద ఆధారపడే వ్యవసాయ కూలీలు, వ్యవసాయానికి సంబంధించిన చేతివృత్తులు చేసుకునే వాళ్ళు యీ విధంగా గ్రామాలలో అనేక సంఘాల ద్వారా సేవచేసే వారందరిని కూడా ముట్టుకొన్నాం. అంటే అర్థం ఉత్పత్తి శక్తులను మాత్రం ముట్టుకొన్నాం తప్ప ఉత్పత్తికి సంబంధం లేనటువంటి అన్ని వర్గాల రుణాలను కూడా యివ్వాళ్ల ముట్టుకునే ఉద్దేశ్యం లేదు. అలాంటి అవసరం కలిగితే సభవారు తీర్మానంచేస్తే భారత ప్రభుత్వం వారు వప్పుకొంటే అవన్నీ కలిసి చేసుకునేటువంటి రోజు వస్తుందేమో నాకు తెలియదు కాని ప్రస్తుతం యిక్కడ వున్న పరిస్థితులనుబట్టి గ్రామీణ జీవితంలో కోట్లాది కుటుంబాలయొక్క, సుమారుగా లెక్కపెడితే రెండుకోట్ల పైచిల్లర ప్రజానీకం యీ రాష్ట్రంలో యీ కారణంవల్ల లాభపడి, రుణవిమోచన కలిగి, వీళ్ళకు అంటే చిన్న రైతు అనేవాడు కనీసం ఉన్న భూమిని అమ్ముకోని పోకుండా యీ విధంగా గట్టుణపొంది, తాను అభివృద్ధి పొందే అవకాశాలు కలగడానికి యీ చట్టం పూర్తి అవకాశం యిచ్చింది. ఇంతక అయ్యపరెడ్డి గారు చెప్పారు, యిది ఎక్కడ వర్తిస్తుంది, ఏ రకంగా వుంది అని. ఇది రాయలసీమ ప్రాంతంలో చాలా పొచ్చుగా వుంది అసలు చిన్న రైతు అనే వాడు రాయలసీమ ప్రాంతంలో రోజురోజుకు నశించిపోతున్నాడు. ఈ పచ్చే రుణాలకు, ఆ ప్రామిసరీ నోట్లు చేసుకునేటువంటి సాహుకారుల యొక్క దౌర్జన్యానికి యీ రైతులు చాలా గురి అయిపోతున్నారు. ఇప్పటికే అలాగ్యం అయిపోయింది

కనుక యీ బిల్లును ఎట్టి ఆక్షేపణ లేకుండా ఆమోదించి యీ వేద ప్రజానీకం యొక్క, చిన్నవాళ్లయొక్క రక్షణకు శాసన సభ్యులందరూ కూడా తోడ్పడ వలసినదిగా నేను కోరుతూ, మిత్రులందరూ ఎమెండిమెంట్సు ఉపసంహరించు కోవాలని, ప్రభుత్వం యిచ్చిన ఎమెండుమెంట్సును మాత్రం బలపరచవలసిందని కోరుతున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ :—ఎమర్జన్సీలో మారిటోరియం ఆర్డినెన్సు ప్రకటించిన తర్వాత, ఈ ఆర్డినెన్సుకు విరుద్ధంగా వేదల దగ్గరనుంచి వసూలుచేసిన డబ్బు ఏదైతే ఉన్నదో దానిని తీరిగి వాపసు యిప్పించడానికి గ్రామాలలో ప్రజాకమిటీలను నియమిస్తారా? ఇవే కమిటీలు డబ్బు వాపసు యిప్పించేంతవరకే కాక ఈ చట్టం అమలులో ఉన్నంతవరకు దానిని అమలు జరిపేందుకు పూనుకోడానికి అధికారం యిస్తారా? 5-20 p.m.

(శ్రీ పి. శేషావతారం :—దీనిని ప్రభుత్వం అప్పుడే ఆలోచించింది. ప్రభుత్వం ద్వారానే ఏ రకమైన కమ్ప్లయింట్సు వచ్చినప్పటికి కూడా వెంటనే చర్య తీసుకోడానికి కావలసిన ఏర్పాట్లు అన్నీ కూడా చేశాము. అందుచేత అలాంటివి ఏమన్నా వుంటే ప్రభుత్వానికి తెలియపరచవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—మంత్రిగారు సమాధానం చెబుతూ పద్నియేటు మనీ లెండర్సు దగ్గిర 82 కోట్లు రూరల్ ఇంబెటెడ్‌నెస్ వుంది, దానికి అంతా కూడా వర్తిస్తుంది అన్నారు. ఇది అశ్వత్థామ హత కుంజరమా అన్నట్లుగా వుంది. ఆ కుంజరము అన్నమాట దాపెట్టడం. ప్రయివేటు మనీ లెండర్సుకు ఈ క్లాజెస్ 1 నుంచి 11 వరకు ఉన్నటువంటి వాటిలో వున్న డెట్సును వసూలు చేసుకోవచ్చును. Please see sub-clause (viii)of clause 3 (i):—"any debt which represents the price of any goods of property whether movable or immovable purchased by a debtor....." వాడు సర్వసాధారణంగా తన అవసరం నిమిత్తం అప్పు చేసి వుంటాడు. తర్వాత నేను యిది అమ్ముతాను, అది అమ్ముతాను. సీజన్‌లో ప్రతి యిస్తాను, మిర్చి యిస్తాను, టొబాకో యిస్తాను అని చెప్పి అప్పులు తెచ్చుకుంటాడు. ఆ అప్పులకు వర్తించదు. చెవులుపట్టి వసూలు చేసుకొంటాడు. ఇలాంటి మినహాయింపులు పోతే వాడు చెల్లించకూడదని అప్పు ఏగో నాకు అర్థం కావడంలేదు.

(శ్రీ పి. శేషావతారం :—దీని పేరే వ్యవసాయ రుణ విమోచన చట్టం, అందుచేత అన్ని రుణాలకు యీ చట్టం వర్తించడం అనేది అసంభవం.

(శ్రీ బి. రామశర్మ:— అధ్యక్ష, ఇప్పుడు ఈ చట్టం అమలులోకి వస్తే ప్రత్యామ్నాయ పరిపతి సౌకర్యం ఏవిధంగా కల్పించదలచుకున్నారో క్లారిఫై చేయమని కోరుతున్నాను.

శ్రీ వి. శేషావతారం:— వ్యవసాయానికి సంబంధించినంతవరకు లేక చిన్నత రహా చేతివృత్తులవారికి సంబంధించినంతవరకు సహకార సంస్థలద్వారా ఇవ్వబడు తున్న రుణాల మొత్తం చూచినట్లయితే మనం దానిని సరిగ్గా టోటల్‌గా చేసుకోవాలే తప్ప మనకు ఇవ్వాల్టికి చట్టంమేరకు వచ్చేటువంటి వాళ్ళకు రుణ సౌకర్యాలకు కావల సింది ఇంత, సహకార సంఘమే దానిని కాపాడకలుగుతుంది అనే విషయం ఇప్పుడు లెక్కలద్వారా రుజువుపరచాను.

Mr. Speaker:—The question is:

"That this House disapproves the Ordinance called the Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Ordinance, 1976 promulgated by the Governor on 29th December 1976".

The motion was negatived.

Mr. Speaker:—The question is::

"That the Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Bill, 1977 be taken into consideration".

The motion was adopted.

Mr. Speaker:—There are no amendments to clause 2, The question is:

"That Clause 2 do stand part of the Bill".

The Motion was adopted. Clause 2 was added to the Bill.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:— అధ్యక్ష ఈ క్లాజు 2 బిల్‌లో ఏమి ఉన్నదంటే

"agricultural labourer means a person who does not hold any agricultural land and whose principal means of livelihood is by manual labour on agricultural land, in the capacity of a labour on hire or on exchange' whether paid in cash or in kind or partly in cash and partly in kind".

ఇవి ఇచ్చారు. దానిలో వస్తున్న చిక్కు ఏమంటే ఎగ్రికల్చర్ లాండు ఏమీ లేకుండా ఉండి అచ్చం మానుష్యవల్ లేబర్‌గా పనిచేస్తున్న వాడికె వస్తుంది. అయితే ఎగ్రికల్చర్ లేబర్‌కు ప్రభుత్వం అనేక బంజర్లు ఇవ్వాలని అనుకొన్న తర్వాత,లాండు వీలింగులో మిగిలినటువంటి సర్ప్లస్ భూమిలో ఒక ఆర ఎకరమో, ఎకరమో ఇచ్చిన ప్పటికి కూడా వాడు కూలీగానే ఉంటాడు. అందుకని నా ఎమెండుమెంటు ఏమంటే

"agricultnral labour means a person who does not hold any agricultural land or who own a land in the case of persons other than the members of the schedule tribes not exceeding one hectare, if it is wet or two hectares if it is dry, in the case of the members of the scheduled tribes not exceeding two hectares if it is wet or four hectares if it is dry...,"

మనము బంజరు భూమి పంపిణీ రూల్సుప్రకారం హరిజనులకు రెండున్నర ఎకరాల మాగాణి భూమి కాని ఐదు ఎకరాల మెట్టభూమి కాని ఇవ్వడానికి కూడా అవకాశము ఉన్నప్పుడు అగ్రికల్చర్ లేబర్‌కి అరఎకరమో, నాలుగోవంతు ఎకరమో ఉండవచ్చు. దీనికి మించకుండా అగ్రికల్చర్ మీద ఆధారపడేవారు అగ్రికల్చర్ లేబర్ అని ఉండాలితప్ప 'ప్యూర్‌లీ అన్' అగ్రికల్చర్ అంటే అరఎకరం, ఎకరం వున్నవారు ఆ ప్రొవిజను పెట్టడంవల్ల అగ్రికల్చర్ లేబర్ క్రింద రారు అంటారు. ఫార్మరు క్రింద పెడతాము అంటే నీవు అక్కడ జీతానికి కూడా వుంటున్నావు కాబట్టి ఈ అగ్రికల్చరర్ లేబల్ క్రింద పనిచేస్తున్నావు దానిక్రింద రావు అంటున్నారు. కాబట్టి ఈ ప్రమాదాల దృష్ట్యా ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యానికి అనుగుణంగా నా అమెండుమెంటు పెట్టడానికి అంగీకరించమని మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ) పి. శేషావతారము:— ఇది అగ్రికల్చర్ లేబర్‌కే నష్టము తీసుకువస్తుంది. ఎంచేతఅంటే ఇప్పుడు మనము ఈ చట్టములో ఋణాలన్నిటినీ వ్యవసాయ కూలీలకు వర్తింపచేశాము. సన్నకారు రైతులకు వర్తింపచేశాము, గ్రామీణ చేతివృత్తి పనివారలకు కూడా వర్తింపచేశాము. కనుక వారు అనుకున్నటువంటి కోరిక నెరవేరిపోయింది. వారు బాధపడనక్కరలేదు. ఇప్పుడు యస్.యఫ్.డి.ఏ. స్కీములో వ్యవసాయ కూలీలకు మనము 33-1/3 శాతము సబ్సిడీ ఇస్తున్నాము. ఇప్పుడు వారిని వ్యవసాయదారుల క్రింద పరిగణించితే వారికి 25 శాతం మాత్రమే సబ్సిడీ వస్తుంది. అందువల్ల వారు నష్టపోతారు. అంచేత ఈ ఎస్ ఎఫ్.డి.ఏ., యం.ఎఫ్.డి.ఏ. ప్రోగ్రాములు అనవసరంగా పాడు చేసుకున్నవారు అవుతారు.

(శ్రీ) యం. నాగిరెడ్డి:— అగ్రికల్చరల్ లేబర్ అంటే విశాఖ్ ఎని లాండు అన్నారు. అర ఎకరము వుంటే సన్నకారు రైతు క్రింద ఎలా వస్తాడు. నా పాయంటు అర్థము చేసుకోండి, ఇది చాలా కాంప్లికేటెడ్ ఇస్యూ. అగ్రికల్చరల్ లేబర్ అంటే డెఫినిషన్ ఏమీ భూమిలేనివాడు అన్నారు. అర ఎకరం వుంటే కూడా స్మాల్ ఫార్మర్ క్రింద రాడు. త్రిశంకు స్వర్గములా వుంది. అన్ని విధాలా నష్టపోతున్నారు.

(శ్రీ) పి. శేషావతారం:— అధ్యక్షా , నష్టము లేదు. రెండున్నర ఎకరాల లోపు అర ఎకరం వున్నా సన్నకారు రైతు క్రింద వస్తాడు. మీకు ఆ బెంగ ఏమి అక్కరలేదు.

Mr. Speaker:—The question is:

"In clause 3 (b) insert the following words between the words 'agricultural land' and 'and whose principal means'.

'or who own a land in the case of persons other than the members of the Scheduled Tribes not exceeding one hectare, if it is wet or

two hectares if it is dry, in the case of the members of the Scheduled Tribes not exceeding two hectares if it is wet or four hectares if it is dry'.

The amendment was negatived.

5-30 p.m.

-దీనిని పెట్టడంలో నా వుద్దేశం ఇదివరకు హోమ్‌స్టెడ్ ఆక్టు చెప్పేసి నరసా రెడ్డిగారు పెట్టారు అదే ఆనుకుంటాను. పెట్టినప్పుడు అగ్రికల్చరల్ లేబర్, ఆర్టిజాన్సు అని పెట్టారు. ఆరోజు నేను మొత్తుకున్నాను. మీరు కూడా కొంచెము కన్సిడర్ చేసినా కాని నరసారెడ్డిగారు కన్సిడర్ చేయలేదు. అగ్రికల్చరల్ లేబర్, ఆర్టిజాను అన్న తరువాత ఇప్పుడు ఇందులో అగ్రికల్చరల్ లేబర్ క్రింద స్మాల్ ఫార్మర్ ఆర్టిజాన్ క్రింద కుమ్మరి, కమ్మరి, వడ్రంగి ఈ ముగ్గురు మాత్రమే వస్తున్నారు. ఇక సాలీలు రావడం లేదు. నేతపనివారు రావడం లేదు. ఇంకా ఇతర వృత్తులు చేసుకొనే వేదవారు రావడం లేదు. ఇంకొక విషయం ఎవరికయినా అర ఎకరం లేక ఎకరం భూమి వుంటే ఆ భూమి మీద వారు జీవించడానికి చాలదు కనుక ఏ క్వారీలోనో లేక ఫ్యాక్టరీలోనో పనిచేస్తూ వుంటారు. అప్పుడు నీవు ఫ్యాక్టరీ వర్కరువి అగ్రికల్చరల్ లేబర్ క్రింద రావు స్మాల్ ఫార్మర్ క్రింద రావు అని హోమ్ స్టెడ్ ఏక్టు ప్రకారం కొట్టేస్తారు. ఇప్పుడు ఈ బిల్లు ప్రకారం కూడాను ఏమి వచ్చిందంటే ఏ రెండు నెలలో ఎక్కడేనా పనిచేస్తే అక్కడనుండి మస్తర్ రోల్ తెచ్చినీవు అగ్రికల్చరర్ లేబర్ క్రింద రావు. నీవు ఇండస్ట్రియల్ వర్కరువి అంటారు. ఆర్టిజాను అంటే ఆర్టిజాను క్రింద రాడు. ఆర్టిజాను అంటే పాలివారు రారు. చాకళ్లు, మంగళ్లు రారు. ఇంకా ఏవయితే వేదవర్గాలు, వీకర్ సెక్షన్స్ వున్నాయో వారంతా కూడా కవరు కాకుండా వుండే ప్రమాదం వుంది. కాబట్టి మిగతా వేదవారు కూడా కవరు కావాలంటే నేను పెట్టినటువంటి అమెండుమెంటు అవసరం. హోమ్ స్టెడ్ ఆక్టులో ఇప్పటికే అన్యాయం జరిగింది. ఇప్పుడు మీరు దీనిని అంగీకరించకపోతే మీరు అనుకున్నటువంటి రజకులు, మంగళ్ళు కూడా రారు. ఇంకా ఇతర చేతి వృత్తులు చేసుకొనేవారు కూడా రారు. "అదర్ లేబరర్స్" అన్నదానికి డెఫినిషను నేను పెట్టినది వుండాలని చెపుతూ దీనిని అంగీకరించమని కోరుతున్నాను. మరొక్క విషయం. ఇప్పుడు అరఎకరం, ఎకరం బంజరు వుంది. అది ఒకటి వారికి చాలదు. అప్పుడు ఆ మనిషిగాని, తన కొడుకునుగాని ఓ భూస్వామిదగ్గర పాలేరుగా వుంటారు. నీవు జీతానికి పనిచేస్తున్నావు కాబట్టి అగ్రికల్చరల్ లేబర్ క్రింద రావు, ఆర్టిజన్ క్రిందా రావు. స్మాల్ ఫార్మర్ క్రిందా రావంటారు. జీతానికి పనిచేస్తున్నారు కాబట్టి దేనివేటితో దీనిక్రిందా రాకుండా కొట్టివేయడానికి అవకాశాలు వున్నాయి. ఇప్పుడు రెండున్నర ఎకరాల మాగాణి ఐదు ఎకరాల మెట్టభూమి ఇవ్వాలనే సదుద్దేశము వున్నప్పుడు దీనిని చేయాలంటున్నాము. జనతా పార్టీవారు అప్పుడే వారి సిద్ధాంతము మార్చేశారు. మీరు నా ఎమెండుమెంటు ఆంగీకరించకపోతే దీనివల్ల ఎవరికి వుపయోగము కలగదు.

(శ్రీ) పి. శేషావతారం :— అధ్యక్షా, నాగిరెడ్డిగారు పడుతున్న ఆవేదన నేనుకూడా పడుతున్నాను. కాని వారు చెప్పేదానిలో రెండు విషయాలు వున్నాయి. ఒకటి అండర్ లేబరర్స్ ఇందులో కవర్ కారేమో అన్న అభిప్రాయం. విలేజి ఆర్టిజాన్స్, చేతి వృత్తుల వారు అన్నప్పుడు కమ్మరి, కుమ్మరి, మేదరి, బ్లాక్‌స్మిత్, పాటరు మొదలయిన వారు కూడా వస్తారు.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—వీవర్సు వస్తారా, రజకులు వస్తారా, బార్‌బర్సు కూడా వస్తారా ?

(శ్రీ) పి. శేషావతారం :—బార్బర్సు కూడా రావచ్చు. వీలయినంతవరకు టందరినీ కవరు చేయాలనే. అయ్యప్పరెడ్డి గారితో సంప్రదించి తప్పకుండా అందరినీ కవరు చేసే అవకాశం వుంటుందని చెపుతున్నాను. రెండవ విషయం యస్. టి. క్రింద చెప్పారు. దాని గురించి పూర్తిగా టి. 2 లోకొచ్చాము.

In "the case of the members of the Scheduled Tribes two hectares, 3-40 p. m.
if it is wet, or four hectares, if it is dry.... అనే మాట కలిపాము. అందుచేత వారి ఆమెండ్‌మెంట్ అవసరం ఇక్కడ లేదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—The question is :

"After clause 3 (b) add the following as new sub-clause 3 (c) and re-number other sub-clauses.

'Other Labourer means a person who does not hold any agricultural land or who owns a land in the case of persons other than the members of the Scheduled Tribes not exceeding one hectare, if it is wet or two hectares if it is dry, in the case of the members of the Scheduled Tribes not exceeding two hectares if it is wet or four hectares if it is dry and whose means of livelihood is by manual labour either on agricultural land or in industry or other manual labour or all combined and whose income does not exceed rupees three thousand in an year in aggregate.

The amendment was negatived.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :— క్లాజ్ 8 (i) లో my amendment is that the words "subsisting at the commencement of this Act" should be deleted. At the commencement of the act అంటే ఈ యాక్టు వచ్చే నాటికి ఎవరికి అయితే అప్పులు ఉన్నాయో అవి అర్థం వస్తుంది. అందుచేత ఈ అప్పులన్నీ ముందు తారీఖులు వేసి వ్రాయించుకుంటున్నారు, ఈ తారీఖుతో ఎవరయితే అప్పులు ఉన్నారో అవి ఈ చట్టం క్రింద వస్తాయి. ఏ కాటగిరి అయితే చెప్పారో వారికి యింకా ముందు ఉన్నవి కూడ వస్తాయా అనేది ప్రశ్న. ఈ చట్టం ప్రకారం యిక ముందు అలాంటివారికి అప్పులుంటే బిల్లులో కాటగిరి చేసిన వారు ఉంటే చెల్లకుండాపోయే పరిస్థితి వస్తున్నది. ఇవ్వవలసిన పరిస్థితి వస్తున్నది.

ఈ చట్టం వచ్చిన తరువాత ఏ కాటగిరి టయితే-అగ్రికల్చర్ లేబర్, స్మాల్ ఫార్మర్స్, ఆర్టిజాన్స్ గాని-ఉన్నారో వారికి ఎప్పుడు పెట్టినా వర్తించేటట్లు ప్రొవిజన్ ఉండాలి. కనుక-at the commencement of the actఅనేది తీసివేస్తే ఎప్పటికి ఉంటుందని నా అభిప్రాయం. లేదు, యింకా ఫీజిబుల్‌గా పెట్టాలంటే పెట్టండి. అభ్యంతరం లేదు.

(శ్రీ పి. శేషావతారం :—వారి ఉద్దేశంతో ఏకీభవిస్తున్నాను. వారి ఉద్దేశాన్ని పూర్తిగా చట్టం నెరవేరుస్తుంది. వారు చెప్పినట్లు at the commence. ncement of the Act అనేది డిలేట్ చేస్తే నష్టం వస్తుంది, చట్టం అయ్యేనాటికి అంటే అర్థం It shall be deemed to have come into force on the 29th December 1976. 1969 లో ఒక ఆర్డినెన్సు వచ్చినది. కోర్టు డిగ్రీసు అన్నీ నిలబడిపోయి ఉన్నాయి. 1976, డిశంబరు 29 వ తేది ఈఆర్డినెన్సు వచ్చినది, అనాటితో యిది ఫోర్సులోకి ఉన్నట్లుగా పరిగణించబడు తుంది. వారు అనుకొన్న భయానికి తావు లేదని. మనవి చేస్తున్నాను. ఇది డిలిట్ చేసినట్లయితే పర్మనెంట్‌గా ఈ అప్పులు చెల్లవు అంటే నిరంతరం యిచ్చేవాడు లేడు. నిరంతరం ఎగగొట్టేవాడు ఉండవచ్చు కనుక నిరంతరం ఎగగొట్టడం అనేది ఏ చట్టం చేయదు ఆ పని. వారు అనుకొన్న భయానికి మాత్రం ఆస్కారం లేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ యం. నాగిరెడ్డి :— క్లాసిఫై చేయించుకుంటున్నారు.

Mr. Speaker:—The question is:

"In clause 3 (i) delete the following words:

'and subsisting at the commencement of this Act-'

The amendment was negatived.

Mr. Speaker:—The question is:

"In sub-clause (i), after item (xi) add the following -

'(xii) any debt contracted by a debtor from a person who is an agricultural labourer, a rural artisan or a small farmer."

The amendment was adopted.

(శ్రీ యం. నాగిరెడ్డి :—ఇది కాన్‌సిక్వెన్షియల్ ఎమెండుమెంటు. అదర్ లేబర్సును చేర్చమన్నాము.

(శ్రీ వంక సత్యనారాయణ :—నేనుకూడా అమెండుమెంటు యిచ్చాను. ఆది ఆమోదించవచ్చు. ఆ వ్యాఖ్యానం అందరికి వర్తించేటట్లు చేయమన్నాము. మంత్రిగారు ఏమి చెబుతారో చెప్పమనండి.

(శ్రీ పి. శేషావతారం :—వారు అనుకొన్న భయాలు ఇందులో లేవని వమ్మక్కరంగా చెప్పగలుగుతాను. దేశంలో ఉన్న అందరిని యిందులో యిమడ్చాలంటే అది స్టేట్ సబ్జక్టు కాదు. అందుచేత ఆ పర్‌స్పెక్టివ్‌లో మనం లేము.

Mr. Speaker:—The question is:

"In clause 3 (j) insert the following words in between the words 'rural artisan' and 'or a small farmer.'

'Other labourer.'

The Amendment was negatived.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—ఇది కూడ చాల ముఖ్యమైనది. My amendment is that the following may be inserted between the words 'any agricultural land' and whose principal means'—

"Or who owns a land in the case of persons other than the members of the Scheduled Tribes not exceeding one hectare if it is wet and two hectares if it is dry and in the case of the members of the Scheduled Tribes not exceeding two hectares if it is wet and four hectares if it is dry."

If you read the clause as it stands now—"rural artisan" means a person who does not hold any agricultural land and whose principal means of livelihood is production or repair of traditional tools, implements and other articles or things used for agriculture or purposes ancillary thereto....."అని పెట్టారు. కమ్మరం, వడ్రంగం చేసే ఆర్టిజాన్‌కు అర ఎకరం, పావు ఎకరం ఉండవచ్చు. Who does not hold any agricultural land అంటే పొలం వుంటే ఆర్టిజాన్ క్రింద లెక్క రాదు. ఈ రైతులు నాగళ్ళు, కొడవళ్ళు చేసినంత మాత్రంచేత దీని క్రింద బ్రతకడం లేదు. ఇతర్రాహా ఆదాయం వుంటుంది. అర ఎకరం పొలం వుండవచ్చు. లేకపోతే యింకో పని చేయవచ్చు Who does not hold any agricultural land అని ఆ మాట ఎందుకు పెట్టాలి. బంజరు రూల్సు ప్రకారం రెండున్నర ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట వుండవచ్చు. వారు లాండ్‌లెస్ పూర్ క్రింద లెక్క. అంత లోపల భూమి ఉన్నప్పటికి ఆర్టిజాన్‌గా పనిచేస్తున్నప్పటికి వారికి కూడ అనువర్తింపజేయాలి అని నా అమెండ్‌మెంట్. అది ఆలోచించాలి.

(శ్రీ) పి. శేషావతారం :—తెలుగు ట్రాన్స్‌లేషను చదివితే బాగా వుంటుంది. గ్రామీణ పనివారు అనగా ఎటువంటి వ్యవసాయ భూమినిగాని కలిగి వుండక సంప్రదాయకమైన పని ముట్లు, పరికరములు యితర వస్తువులు వుత్పత్తి లేక మరమ్మత్తు ప్రధాన జీవనోపాధిగా వున్న వ్యక్తులు అని అర్థము, అతడే వ్యవసాయదారుడు, అతడేమనిలెండర్, అతడే వ్యవసాయ కూలి, యిన్ని కాటగిరీస్ ఏ ఒక్కడు రాడు. వస్తే ఏదో ఒక కాటగిరి క్రిందకు వస్తాడు.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—పల్లెటూరిలో ఆర్టిజాన్‌కు అర ఎకరం, 25 సెంట్లు భూమి వుండదా ?

(శ్రీ) పి. శేషావతారం :—భయపడనక్కరలేదు. అర ఎకరం ఉంటే వాడికి స్మాల్ ఫార్మర్ అనేది వర్తిస్తుంది.

Mr. Speaker:— Tne question is.

"In clause 3 (r) insert the following words between the words 'any agricultural land' and 'and whose principal means,:

'Or who owns a land in the case of persons other than the members of the Scheduled Tribes not exceeding one hectare if it is wet and two hectares if it is dry and in the case of the members of the Scheduled Tribes not exceeding two hectares if it is wet and four hectares if it is dry.'.

The amendment was negatived·

5-50 p. m. శ్రీ యం. నాగిరెడ్డి :— ఈ డెఫినిషన్స్ అన్నీ యెవరూ దీని క్రింద రాకుండా ఉండడానికి చేసినవి. The clause as it now stands reads, "Small farmar" means a person whose principal means of livelihood is income derived from agricultural land ond who holds and personally cultivates, or who cultivates as a tenant or sharecropper or mortgagee with possession, agricultural land which does not exeeed in extent,-అన్నారు. అగ్రికల్చర్ లేబర్ అంటే భూమిలేని వాడు అన్నారు. స్మాల్ ఫార్మర్ క్రింద వచ్చిన వారు యెకరం, అరయెకరం యెకరం అర యెకరం ఉంటే దానితో బ్రతకలేక వేశావశారంగారి యింట్లో పాలేరుగా ఉంటే పాలేరుతనం మీద ఆదాయం వస్తున్నది కాబట్టి ప్రధాన జీవనోపాధి వేషావశారం గారి ఇంట్లో పాలేర్లు కాబట్టి స్మాల్ ఫార్మర్ క్రింది రాదు అని చెబుతారు. వాడికి రెండు విధాల వృత్తి వుంటుంది. స్మాల్ ఫార్మర్ గా ఉన్నటువంటి మాడి పిల్లవాడు పనికూడ చేయవచ్చు. అందుచేత అది తీసివేసి నేను యిచ్చిన అమెండుమెంట్— ''Small farmar' means a person who holds an agricultural land which does not exceed in extent,—' అని పెట్టినట్లయితే కాంప్లికేషన్ లేకుండా ఉంటుంది.

శ్రీ పి. వేషావశారం:— కాన్ఫ్లిక్ట్ ఏమీ లేదు. వ్యవసాయ భూమిపై ఆధారపడ్డ వారే కాకుండా సంవత్సరానికి రూ. 1200 లు మించకుండా వచ్చేవారు మాత్రమే. పట్టణంలో సినిమా హాలు కట్టుకొని గ్రామంలో రెండున్నర ఎకరాలు మాత్రమే ఉన్నవారు స్మాల్ ఫార్మర్ కారు. అందువల్ల ఆ విధంగా ఉండడం అవసరం.

The quesiton is:

"For clause 3 (t) substitute the following:—

"3 (t) 'small farmer means a person who holds an agricultural land which does not exceed in extent:-"

The amendment was negatived.

Mr. Speaker :—The question is:

"That Clause 3 as amended do stand part of the Bill.

The motion was adopted and clause 3 as amended was added to the Bill.

CLAUSE 4

Mr. Speaker:—The question is:

"In clause 4 (1) delete the followidg words:

'with effect on and from the commencement of this Act."

The amendment was negatived.

Mr. Speaker:—The question is:

"In clause 4 (1) insert the following words between the words 'agricultural labourer and 'a rural artisan -

"other labourer."

The amendment was negatived.

Mr. Speaker:—The question is:

"That Clause 4 do stand part of the Bill.

The motion was adopted and Clause 4 was added to the Bill.

Clauses 5 to 19

Mr. Speaker :— The question is

"That clauses 5 to 19 do stand part of the Bill.

The motion was adopted and Clauses 5 to 19 were added to the Bill.

Mr. Speaker:—The question is :

"That Clause one and Enacting Formula do stand part of the Bill."

The motion was adopted and Clause 1 and Enacting Formula were added to the Bill.

Mr. Speaker :—The question is:

"In the long title of the Bill interest the following words between the words 'agricultural labourer' and 'rural artisans'—

'Other Labourers."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That the Long Title do stand part of the Bill."

The motion was adopted and Long Title was added to the Bill.

Sri P. Seshavatharam :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Agricultcral Indebtedness (Relief) Bill, 1977 be passed."

Mr. Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh Agricultdral Indebtedness (Relief) Bill, 1677 be passed."

The motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1977,

Sri P. Narasa Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1977 be taken into consideration."

Mr. Speaker :– Motion moved.

Sri P. Narasa Reddy :—Sir, with your permission I would like to submit that there are one or two typing errors in the Bill that has been circulated. Instead of "Explanation 1" it is printed as "Explanation 2". The portion "....the period during which a person served as a Member...." that has been misprinted and there is a repetition of the portion "where after general election of the State of Hyderabad...." I requested that these may be corrected.

Sri M. Nagireddy:— Sir, I beg to move.

"In Clause 4 (1) substitute the words 'four years for the words 'five years.

"In provise to Clause 4 (1) substitute the words 'fifty rupees, for the words 'twenty five rupees".

"For the proviso to clause 4 (1) substitute the following, 'Provided that where any person has served as aforesaid for a period exceeding four years, there shall be paid to him an additional pension of fifty rupees per mensem for every year in excess of four years, so, however, that in no case the pension payable to such person shall exceed five hundred rupees per mensem,"

Provided that a part of an year shall be calculated as one complete year while computing the number of years served,.

"After Clause 4 (3) add the following proviso.

"Provided a person shall not be eligible for grant of pension under the provisions of this Act in case he is an income-tax payer to the Government.

"After Clause 4 (3) add the following as new sub-clause.

"In case the Legislator is a male person and died before the commencement of the Act or after, and in case his wife is alive, she shall be entitle for half of the pension amount to be paid to the deceased person.

"After clause 4 (3) add the following as new sub-clause.

"The pensioner shall be entitled for free medical aid on par with the member of the Legislative Assembly or Legisltive Council.

Mr. Speaker:—Amendments moved.

Sri P. Narasa Reddy:— Sir, I beg to move.

"For the first Explanation occurring in clause 4 (I,) substitute the following.

'Explanation I—For the purpose of this sub-section, the period during which a person served as a member of the Legislative Assembly or Legislative Council of the state of Madras as it existed immediately before the 1st October. 1953 or as a member of the legislative assembly of the state of Hyderabad as it existed immediately before the 1st November, 1956 shall also be taken into acconnt in computing the number of years.

Mr. Speaker:—Amendment moved.

(Mr Deputy Speaker in the Chair.)

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—అధ్యక్షా, శాసన సభ సభ్యులు. శాసన మండలి సభ్యులు ఎన్నికై వచ్చిన తరువాత తిరిగి ఎన్నికలలో రాకుండా ఉండేవారికి పెన్షన్ ఇవ్వాలనే ఉద్దేశంతో తెచ్చిన బిల్లు యిది. ఇందులో కొన్ని మంచి లక్షణాలు, కొన్ని చెడ్డ లక్షణాలు కూడా ఉన్నాయి. అయ్యవు రెడ్డిగారివంటి వారు రిటైర్ అయినప్పటికి బాగా సంపాదించినవారు. డబ్బు కలవారు కనుక ఇబ్బంది లేదు కాని మెడ్యూలు కులాలకు, వీకర్ సెక్షన్స్‌కు చెందిన వారు ఎవరైనా ఒకసారి శాసనసభ్యునిగా వచ్చిన తరువాత తిరిగి ఎన్నికై రాకపోతే వారికి సాధారణంగా ఆస్తిపాస్తులు ఉండవు కనుక తిండి గడిచే పరిస్థితి కూడా ఉండదు.

ఏదైనా ఉద్యోగం చేసుకుందామన్నా డైలంబార్ అవుతుంది. పొలానికి వెళ్ళి పనిచేసే స్థితిలో కూడా వారుండరు. అందరికీ పెన్షను ఇవ్వాలని అనడం ఇందులోని చెడ్డ విషయం. ఇన్‌కం టాక్స్ ఎసెసీగా ఉన్నవారికి పెన్షను అక్కరలేదని నేను ఒక సవరణ ఇచ్చాను. వారికి కావలసిన ఆస్తి ఉంది కనుక అవసరం లేదు. ఇన్‌కం టాక్స్ ఎసెసీ కానివారిలో కూడా తేడాలు ఉండవచ్చును. అసలు ఆస్తి లేనివారిలో కూడా తేడాలు ఉండవచ్చును. వృద్ధాప్యంలో ఇతరత్రా వచ్చే ఆదాయం లేనప్పుడు బ్రతకడమె కష్టం అవుతుంది. లెజిస్లేటివ్ కౌన్సిలు ఏర్పడినప్పుడు లాటరీ వేసినప్పుడు కొంతమందికి రెండు సంవర్సలు, కొంతమందికి నాలుగు సంవత్సరాలు, కొంతమందికి ఆరు సంవత్సరాలు వచ్చింది. ఐదు సంవత్సరాలు చేస్తే తప్ప ఈ బిల్లు ప్రకారం పెన్షను రాదు. ఇప్పటినుంచి వచ్చే వారికి ఆరు సంవత్సరాలు చేయాలని కూడా అన్నారు. ఒకటి రెండు సంవత్సరాలైన తరువాత బై ఎలక్షన్సులో వచ్చినవారుండవచ్చు. ఐదు సంవత్సరాలు మినిమం పెట్టినందువల్ల కొంత ఇబ్బంది ఉండవచ్చును. నాలుగు సంవత్సరాలు పెట్టి రూ. 50లు చొప్పున సంవత్సరానికి పెంచితే బాగుంటుందని ఒక అభిప్రాయం. ఐదు సంవత్సరాలకు రూ. 250లు, ఆ పైన సంవత్సరానికి రూ. 25లు మొత్తంగా పెట్టిన రూ. 500 చేరాలంటే 15 సంవత్సరాలు మెంబరుగా ఉంటే తప్ప చేరలేడు. అంటే మూడుసార్లు మెంబరుగా చేసి ఉండాలి. రెండుసార్లు చేసినవాడు రూ. 500లు చేరేట్లు ఉండాలి. సంవత్సరంలో భాగం సంవత్సరం క్రింద ట్రీట్ చేయాలి. కనీసం ఆరు నెలలలోపల ఉన్నది తీసివేసినా ఆరు నెలల పైగా ఉన్నది సంవత్సరంగా ట్రీట్ చేయాలి. అనేక రకాలైన ఉద్యమాలు వచ్చినపుడు మధ్యలో రాజీనామా ఇవ్వడం వంటివి జరుగుతూంటాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని సంవత్సరంలో భాగాన్ని పూర్తి సంవత్సరంగా తీసివేయాలని చెబుతున్నాను. ఈ విధంగా పెన్షన్‌తోపాటు మెడికల్ ఎయిడ్ సౌకర్యం కూడా వారికి కలిగించాలి. దానికి వేరే ఖర్చు అయేది ఉండదు. బస్సు పాస్, రైల్వే పాసులు లేకపోయినా వారికి మెడికల్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. సరే ఇంకొక ఎమెండ్‌మెంటు కూడా ఇచ్చినాను. కొంచెం అది ఒక రకంగా అనుకుంటున్నప్పటికీ అది న్యాయమే. ఇప్పుడు ఎన్.జి.ఓ.లుగాని ఇంకొకరుగాని ఒక ఉద్యోగం చేసిన తరువాత చనిపోతే వాళ్ల కుటుంబంలో భార్యకు సగం పెన్షన్ ఇస్తున్నారు. ఎందుకంటే కుటుంబం బ్రతకాలి కాబట్టి. అందుచేత మేల్ లెజిస్లేటర్లకి కూడా—మహిళా సభ్యురాలుండి ఆమె చనిపోతే భర్తకు ఇవ్వమననుగాని ఎందుచేతనంటే మన హిందు సమాజంలో భారత దేశంలో భర్తమీదనే భార్య ఆధారపడేటటువంటి గతి ఇంకా ఉన్నది కాబట్టి— మరి లెజిస్లేటరుగా ఉండి పెన్షన్ తీసుకుంటూ చనిపోయినప్పుడు భార్య ఇంకా రెండేళ్ళో మూడేళ్ళో బ్రతికి ఉండే పరిస్థితులలో ఆమెకు దిక్కు దివాళంలేని పరిస్థితి అయ్యేదానికంటే ఆమెకు కూడా సగము పెన్షన్ ఇచ్చేటటువంటి పరిస్థితి పెడితే మంచిదేమో అని నా అభిప్రాయం. ఇది

దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేయాలి అని మనవి చేస్తున్నాను. ఇట్లాగే ఇన్‌కమ్ టాక్సు పేయర్‌గా ఉన్నటువంటివాళ్ళకు తీసివేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. రామారావు :—అధ్యక్షా, ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తూ రెండు మాటలు మాత్రం చెప్పదలచాను. ఈ పెన్షన్ అనేది శాసన సభ్యులు రిటైరు అయిన తరువాత వాళ్ళయొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికా లేక అది గౌరవ వేతనంగా ఇవ్వడానికా అనేది ముఖ్యంగా ఆలోచించాలి. వారు రాజకీయాలలో నిమగ్నం అయి వృత్తులు వగైరాలు మానుకొని నిరంతరం ప్రజాసేవలో లోను అయి వారి ఆస్తులు ఆదాయాలు పోగొట్టుకొని రాజకీయాలలో తిరిగి శాసనసభ్యులుగా కొన్ని సంవత్సరాలు చేసి కారణాంతరాల చేత విరమించుకొని ఇంటికి పోయిన తరువాత వేరే వృత్తి లేకుండా జీవనాధారం లేకుండా ఉండేవారికి ఇది ఎక్కువవుపయోగపడుతుందని చెప్పడంలో అభ్యంతరం ఏమీ లేదు దానిలో అసత్యం ఏమీ లేదు. లోగడ చేసినటువంటి శాసన సభ్యులకు ఈరోజునుంచి వారికి పెన్షన్ ఇవ్వడంలో రాజకీయంగా దేశసేవ చేసిన వారిని ప్రభుత్వం గుర్తిస్తున్నారు అనేటటువంటిది ఒక ముఖ్యమైన సంగతి. నేటినుంచి ఇచ్చే భత్యము కూడా అలాంటిదే. రాజకీయంగా ప్రజాసేవ చేసినటు వంటివారికి ఒక గుర్తుగా లేదా వారి జీవితానికి, ఇతరత్రావారి పరిస్థితులు మెరుగుపరచడానికి గాను ఏర్పడేటటువంటి భృత్యంగా దీనిని మనం పరిగణించవచ్చును. ఇది ఎంతైనా ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. ఏలాగో ఒక పెన్షన్ అనే రూపములో ఇస్తున్నారు కాబట్టి ఈ పెన్షన్ ఇతర ఉద్యోగులకు ఇస్తున్న పద్ధతిలోనే వీరికి కూడా ఇస్తూ వారి తదనంతరం వారిమీద ఆధారపడే భార్యలకు కూడా దాంట్లో కాస్తో కూస్తో ఏర్పాటు చేయడం అనేది ప్రభుత్వం యొక్క బాధ్యత అని నేను మనవిచేస్తున్నాను. ఇతరులకు ఇస్తున్నట్లుగానే వారి కుటుంబానికి, కుటుంబ సభ్యులకు మెడికల్ ఎయిడ్ అనువర్తింపజేయడం చాల ఉత్తమం అనిచెప్పి నేను మనవి చేస్తున్నాను. దీనిని ఒక ప్రజాహిత కార్యక్రమంగా రూపొందించి ప్రభుత్వమువారు ప్రజా ప్రతినిధులకు ఇది ఏర్పాటు చేశారు. కాబట్టి చేసేది సక్రమంగానూ, సంపూర్ణంగానూ ఉండే నిమిత్తం ఇది వారికి యావజ్జీవిత పర్యంతం ఎంతో ఉపయోగపడే రీతిలో ఇది చేయాలి. ఒక సంవత్సరం లెజిస్లేటర్‌గా చేసి దురదృష్టవశాత్తు వారు పరమపదించినట్లయితే వారి సంగతి కూడా ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఎట్లాగైతే అయిదు సంవత్సరములు మించినవారికి 25 రూ. ల చొప్పున లేదా 50 రూ. ల చొప్పున దృత్యం ఏర్పాటు చేస్తున్నారో అదే విధంగా ఒక సంవత్సర కాలం గాని లేదా రెండు సంత్సరాల కాలం గాని చేసి పరమపందించినవారికి కూడా ఏదైనా ఇందులో సూచన కల్పించాలి. ఎక్కువ ఆదాయం ఉన్న వాళ్లకు లేదా ఇన్‌కమ్ టాక్సు, ఎన్. టి ఉన్న వాళ్లకు దీంట్లో పగం మాత్రం ఇవ్వడం ధర్మం అని మనవిచేస్తున్నాను. ఎందుకంటే ఇది కేవలం ఆదాయం రూపంలో 6-00 p.m.

వారికి ఇవ్వడం లేదు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు సర్వీస్ చేసినవాళ్లకు గుర్తుగా ఇస్తున్న భృత్యం మాత్రమేగాని ఇది ప్రత్యేకించి వారి కుటుంబానికి సంపూర్ణంగా సహాకారం చేస్తుందని నేను అనుకోవడంలేదు. కాబట్టి ఆ చిన్నాంగా ఉండేటటువంటిది కాబట్టి వారికి ఏ రూపంలో అయినా ఇది సహాయపడడానికి గాను లేదా ఇది గుర్తుగా ఉండడానికిగాన ధన రూపంలో ప్రభుత్వం సహాయం చేయాలని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ గామాగో :— గౌరవ ఉపాధ్యక్షా, నేను శాసన సభ్యులకు పెన్షన్ ఇవ్వాలి అనేటటువంటి బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఇది చాల దారుణం అయినటువంటి విషయం, కటిక దరిద్రములో ఉన్నటువంటి భారత దేశంలో తినడానికి తిండి లేకుండా కట్టుకోడానికి గుడ్డలేకుండా తలదాచుకుంటానికి కొంపలు లేకుండా నూటికి 40 మందికి పైగా అర్ధాకాలితో అలమటించిపోతున్నటువంటి ఈ సందర్భంలో వారికి ప్రతినిధులమని చెపుకునేటటువంటి మనం మన యొక్క హక్కులను మన యొక్క ఆర్థిక సౌకర్యాలను చాల సౌష్టంగా పదిలపరచుకుంటూ దేశంలో ఉండేటటువంటి ప్రజల సంగతి గురించి ఆలోచించకుండా ఉండే విషయం మనం నిజంగా వాళ్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నామా అని ఒకసారి ప్రశ్నించుకోవాలని మనవిచేస్తున్నాను. మనం ఏ పని చేసినప్పటికి ఒకటి ఆలోచించుకోవాలి. అణగారి పోతున్నటువంటి సామాన్యమైనటువంటి ప్రజలయొక్క పరిస్థితిని బాగు చేయడం కోసం మనం చేస్తున్నటువంటి ఈ చర్య ఉపకరిస్తుందా అని అడుగడుగునా ఆత్మపరిశీలన చేసుకోవాలని మహాత్మాగాంధీగారు, మన జాతి పిత మనము ప్రబోధించారు. ఆయనకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పి అడుగడుగునా ఆయన పేరిట కాంగ్రెస్ పార్టీ పేరిట ఈ విధంగా ప్రత్యేకమైన సదుపాయాలు రైల్వే ఫస్టుక్లాసు ట్రావెలూ, ఉచితంగా ఆర్. టి. సి. బస్సు ప్రయాణాలు, ఇలాగ సమానమైనటువంటి సదుపాయాలు కల్పించుకొని ఒక నూతనమైనటువంటి వర్గ రహితమైన సమాజం కావాలి. అదే సోషలిజం అని ఒక వైపు చెపుతూ మరి సమస్త సదుపాయాలు సౌకర్యాలు కలిగినటువంటి ఈ విధమైనటువంటి ఒక నూతన ప్రివిలెజ్డ్ క్లాసును తీసుకొని రావడం అనేది చాల దారుణం అయిన విషయం అని మనవిచేస్తున్నాను. నిజంగా మనం ఈ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామా అని ఒక తూరి గుండెలపై చెయ్యివేసుకొని శాసనసభ్యులందరూ ఆలోచించాలని నేను మనవిచేస్తున్నాను. ఇది ప్రజాప్రతినిధులమైనటువంటి మనం చెయ్యరాని పని. అధికారం మన చేతుల్లో ఉంది కాబట్టి ఈ విధమైన చట్టాలు సృష్టించుకుంటూ పోతే జనం ఏమనుకుంటారూ అని ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాము. ఇంతవరకు నాగిరెడ్డిగారు చెబుతూ 25 రూ. లు చాలవు. 50 రూ.లు ఇవ్వాలని తరువాత తమ భాద్యులకు కూడా ఇవ్వాలని ఈ విధంగా కార్మిక సంఘాలకు నాయకులు సమాధానం చెప్పుకునేటటువంటి వీధిలపార్టీ అయినటువంటి కమ్యూనిస్టుపార్టీ కూడా ఈ విధమైన వైఖరి ప్రజల యొక్క క్షేమం

(శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— మేను పెద్దలకు కొట్టివేయాలి అని అన్నాము— 6-10 p.m.

(శ్రీ గామాగో :—రైళ్ళన్ని జనతా కంపార్టుమెంట్సుతోనే నడపాలని నేను కాంగ్రెస్ పార్టిలో వుండగా నాన్ అఫిషియల్ రిజల్యూషన్‌ని మూవ్ చేశాను. బీదలపార్టి అని చెప్పుకొనే కమ్యూనిస్టు పార్టీవారు కూడ ఈ బిల్లును సమర్థించడము సమంజసము కాదు. బీదప్రజల సముద్ధరణకోసము 20 సూత్రాల కార్యక్రమమును వల్లిస్తున్న కాంగ్రెసు పార్టి ప్రభుత్వాలు, మేకతోళ్వర సుప్రభాతం మాదిరి రేడియోలో పారాయణ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు దీనిని తీసుకొనిరావడం ఎంతమాత్రము సమంజసము కాదని మనవి చేస్తున్నాను. నూటికి 60 భాగాలు నాన్ ప్లాను ఎక్స్‌పెండిచర్‌గానే మన బడ్జెటులో ఉంది. ఈ విధంగా శాసన సభ్యులకు సంబంధించి చట్టమును చేసుకొనడము అనుచితమని మనవిచేస్తున్నాను ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ అనేదానిని అర్థము చేసుకొనగలము. దేశ స్వాతంత్ర్యముకోసము రక్త బలిదానము చేసినవారి త్యాగఫలితముగా ఈ నాడు అధికారాన్ని అంతా మనము అనుభవిస్తున్నాము. ఇప్పటికే ఆ త్యాగధనులు చాలమంది చనిపోయారు. ఆ త్యాగధనుల సంఖ్య తగ్గిపోతూ వస్తున్నది. అది తగ్గిపోయే సంఖ్య. కాని 1962 జనరల్ ఎన్నికలనుంచి తీసుకొంటే శాసన సభ్యుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. ఖర్చు లక్ష రూపాయలు పెరుగుతున్నది. మన ఆంధ్రి పరిదేశ్‌లోనే ఇప్పటి సంఖ్యకు రూ. 88.27,000 లు అవుతుందని లెక్క వేశారు. మద్రాసులో చేశారు అని మనవి చేశాము. పార్లమెంటు సభ్యులకు చేశారు. ఈ విధంగా అన్ని రాష్ట్రి ప్రభుత్వాలు చేసినపుడు లక్ష రూపాయల ఖర్చు అవుతుంది. దానివల్ల ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయలు బడ్జెటులో కేటాయించవలసివస్తుంది. ఈ విధంగా టాక్సు పేయర్స్ డబ్బును దుర్వినియోగము చేయడం హాస్యాస్పదమైన విషయము. ప్రజాప్రతినిధులమని చెప్పుకొనేవారు చేయడానికి వీలుకాని విషయమని మనవిచేస్తున్నాను.

(శ్రీ పి. సన్యాసిరావు:—ఆశయాలు, ఆచరణ చూడాలి. గామాగోగారు రూ. 600 లు జీతము తీసుకొంటున్నారా లేదా. రోజుకు 20 రూ.ల అలవెన్సు తీసుకొంటున్నారా లేదా ? ఈ రెండు విషయాలను క్లారిఫై చేస్తే ఆచరణ, ఆశయాలు గురించి మాట్లాడుదాము.

(శ్రీ యం. ఓంకార్ :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. గామాగోగారు తన అభిప్రాయాన్ని చెబుతున్నప్పుడు దానిని ఎగతాళి చేయడమెందుకు అధ్యక్షా.

(శ్రీ యం. నాగిరెడ్డి:—కమ్యూనిస్టు పార్టివారు సోషలిజం గురించి చెప్పేవారు కూడ దీనిని బలపరుస్తున్నారేమిటి అన్నప్పుడు ఇట్లా అడగడానికి అభ్యంతర మేమిటి ?

(శ్రీ గామాగో:—నేను అనేకసార్లు కమ్యూనిస్టుపార్టి వారితో చర్చించాను వారి పట్ల చాల సానుభూతి వుంది నేను కూడ మార్క్సియిజం గ్రంథాన్ని చదివాను. కాంగ్రెసు పార్టిలో అన్ని వర్గాలకు చెందినవారు ఉన్నారు. కాంగ్రెసు

పార్టీ వారు, కమ్యూనిస్టుపార్టీవారు, సోషలిస్టులు, ప్రోలిటేరియట్స్; అందరు ఉన్నారు. శ్రామిక వర్గము కోసము పనిచేసే కమ్యూనిస్టు పార్టీవారు వారి సంజేమంకోసము పనిచేస్తూ సోషలిజాన్ని ఎక్కువగా ఆచరించాలని నొక్కిచెబుతున్నాను. ఉత్తమమైన, గంభీరమైన సిద్ధాంతాలను ప్రకటించడమేకాని ఆచరణలో లేకుండా ఇటువంటి చట్టాలను ఆమోదిస్తే వల్లించే సిద్ధాంతాలకు అర్థము లేకుండా పోతుంది. అనుకొన్న గమ్యాన్ని చేరుకోనలేము. తరువాతి తరము వారు మనలను క్షమించరని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, నేను కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీకి చెందినవాణ్ని. ప్రజలంతా తిండి, గుడ్డ, సర్వసౌఖ్యాలు కలిగివుండి సుఖముగా వుండాలని కోరేవాణ్ని. ఆ అవకాశాలు అందరికి కల్గాలని కృషి చేయడమే మా పార్టీ ఆశయము. దీన్ని బలపరిచేవారు తమతమ అభిప్రాయాలను చెప్పుకోవచ్చును. కాని మా పార్టీ తరపున నేను దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈ నాడు మన ఆర్థిక వ్యవస్థ ఎంత సంక్షోభము వున్నది గత 15 రోజులుగా మనము చూస్తున్న విషయాలను బట్టి అర్థమవుతున్నది. నిరుద్యోగులకు ఎప్పుడు ఆడిగినా ఉద్యోగావకాశాలను కల్పించలేక పోతున్నాము ఉన్న ఉద్యోగులకు తక్కువ జీతాలు యివ్వడము వల్ల. శాసన మండలి సభ్యులు, ఉపాధ్యాయ ప్రతినిధి అయిన శ్రీ వి. పి. రామవాచారిగారు ఉపాధ్యాయుల కోర్కెలను మీట్ కావాలనే కారణము మీద నిరాహార దీక్షకు పూనుకొన్నారు. ఇతర ఉపాధ్యాయులు ధర్నా చేస్తున్నారు. పి.డబ్ల్యు.డి. ఉద్యోగులు జీతాలు చాలవంటున్నారు. ముఖ్య మంత్రిగారిని కలవడానికి ఐడిగాపులు పడికూర్చొన్నా వారితో ఇంటర్ వ్యూ దొరకడములేదు. సంప్రతింపులు జరిపితేనే ఎక్కడ యివ్వవలసి వస్తుందేమో అనే ఉద్దేశ్యముతో ఇట్లా చేస్తున్నారా అన్పిస్తున్నది. మన అసెంబ్లి ఆఫీసు ఉద్యోగి, నగ్నమని అని పిలువబడుచున్న శ్రీ యమ్. హెచ్. కేశవరావు అనే ఆయన ఏదో కొంత కవిత్వము ప్రాశాడని ఉద్యోగమునుంచి ఎమర్జెన్సీ రోజులలో తీసివేశారు. ఈరోజు వరకు ఆయనను ఉద్యోగములో మరల చేర్చుకొనని విషయము కన్పిస్తున్నది. ఏ స్కీము తీసుకోవాలన్నా డబ్బు లేదని చెప్పే పరిస్థితి వుంది. శాసన సభ్యులకు ఇప్పటికే రు. 600ల వరకు జీతము క్రింద వస్తున్నది. ఫ్రీ బస్ పాస్ ఫ్రీ స్టేయిన్ ట్రావెల్ సదుపాయాలు వున్నాయి. అందువల్ల ఈ బిల్లును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. సామాజిక, ఆర్థిక, సాంఘిక పరిస్థితుల దృష్ట్యా, మన సమాజములో నిరుద్యోగము ఎక్కువగా వున్న ఈ పరిస్థితులలో ఈ బిల్లును తీసుకురావడము మంచిది కాదని మనవిచేస్తున్నాను.

6.20 p.m.

Sri A. Sriramulu:—Mr.Deputy Speaker, sir, I am also opposing this Bill. It is not that I am opposed to social security measures. It is not that I am such a puritan as to stand on orthodox principles but in the present socio economic set up I feel it is immoral on the part of all of us to accept this pension,

Look at the socio economic picture. 60% of the population of this country and our state live below the poverty line, i.e., their daily earing is less than 90 paise per day. You have 30 lakhs o unemployed persons, there are destitute persons who are not able to get old age pensions. This is the distressing picture before us I feel we have no moral justification to accept this pension. Perhaps after some time when we are able to provide full employment to the people and increase the per capita income of the people, then the legislators have a moral right and they have a claim to get a sort of security and relief when they retire. But at the present stage it is absolutely un warranted I feel the time is not appropriate; the timing is bad simply because the Government of India passed a Bill giving pension to Parliament Members, our state Government has emulated that example I am sure the state Government would bestow adequate attention to the timing of this bill. That is why I oppose this bill.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఉపాధ్యక్షా, మనం శాసనాలు చేసే ప్రజా ప్రతినిధులము. అందుచేత ప్రజల యొక్క ద్రవ్యాన్ని వినియోగించేటప్పుడు అది పద్ధనియోగం అవుతున్నదా లేదా అని చూడవలసిన బాధ్యత మన మీద వుంది. ఇప్పుడు మనం చేసే పని ప్రజలు మనలను ప్రతినిధులుగా ఎన్నుకోక పోయినట్లయితే మనం 250 రూపాయలు లంచం తీసుకునే శాసనం చేయడం. ప్రజల చేత ఎన్నుకోబడే అధికారం మనకు వున్నప్పుడు, మనకు అలా ఎన్నిక కావడానికి వయోపరిమితి లేనప్పుడు, వీలో కొన్ని డిస్ క్వాలిఫికేషన్స్ తప్ప ఓటర్ గా వున్నంత కాలం ఎటువంటి అంత లేనప్పుడు, ప్రజలు ఎన్నుకోనప్పుడు ఒకవేళ ఇదివరకు ప్రజా ప్రతినిధిగా అయిదు సంవత్సరాలు పని చేస్తే 250 రూపాయలు బహుమతిగా తీసుకోవడం శీఘ్రమైన ఆక్షేపణకు గురి అవుతాము. అందుచేత దీనిని ఉపసంహరించుకోవలసినదిగా కోరుతున్నాను. వారికి సహాయ పడాలంటే అనేక మార్గాలు వున్నాయి. ఓల్డేజ్ పెన్షన్ వుంది. మనకు మెజారిటి వుంది కనుక దీనిని పాస్ చేసుకొందామంటే మనలను ప్రజలు తమించరు. పార్లమెంటులో చేశారంటే అది వేరే విషయం. అప్పుడు చేసినవారు ఇప్పుడు అధికారంలో లేరు. ప్రజల చేత ఎన్నుకోబడినప్పుడు ప్రజా ప్రతినిధిగా పని చేయటానికి వారికి కొన్ని సదుపాయాలు కలుగ చేశారు. వాటికి ఆక్షేపించడం లేదు. కష్టపడి పని చేయక పోయినా ఎప్పుడో అయిదేండ్లు చేశారు కనుక ఇప్పుడు 250 రూపాయలు తీసుకోండి అనడం సరైనది కాదు.

(శ్రీ) కె. వెంగళరావు :—మీరంతా పెన్షన్ అక్కరలేదంటే విత్ డ్రా చేయటానికి మాకు అభ్యంతరం లేదు.

(శ్రీ) సి. వి. కె. రావు :—విత్ డ్రా చేసుకోండి. డెస్టిట్యూట్ అయిన వారికి ఇవ్వండి. ప్రజా ప్రతినిధులందరకూ ఇచ్చే ఈ బిల్లును విత్ డ్రా చేసుకోండి లేదా దీనిని ప్రజాభిప్రాయానికి వంపండి. మీరు విత్ డ్రా చేసుకుంటే I will score a point. I will be the first and foremost man in the state, to feal happy about it. By the withdraual of this Bill, there will not be any upset for my Colleguiagues livelihood. They know how to pull on in this world. I hope you will do it and if you dont do it, let us elicit the public opinion.

Sri E. Ayyapu Reddy:— I whole heartedly welcome the statement made by the Chief Minister that they are going to withdraw this Bill. In view of that statement, I have nothing to add.

(శ్రీ) పి. నరసారెడ్డి: — అధ్యక్షా, ఈ బిల్లు మీద ఏడుగురు గౌరవసభ్యులు మాట్లాడారు. ఈ బిల్లును గత సంవత్సరం జనవరి నెలలో హౌస్ కమిటీవారు ప్రతిపాదించారు. ఆ హౌస్ కమిటీలో అన్ని వర్గాలవారు, అన్ని పార్టీలవారు వున్నారు.

(శ్రీ) యం. ఓంకార్:— మేము లేము.

(శ్రీ) జె. వెంగళరావు:-అప్పుడు మీరు జైల్లో వున్నారు.

(శ్రీ) పి. నరసారెడ్డి:— అప్పుడు హౌస్ కమిటీలో వున్నవారు ప్రతిపాదించారు. ఐకసారి శాసనసభకు సభ్యునిగా వచ్చిన తరువాత, అయిదుసంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా పనిచేసిన తరువాత ఆయన తిరిగి ప్రజాప్రతినిధిగా, శాసన సభ్యునిగా రాకపోతే అతనికి పరిస్థితి ఎలావుంటుందో, ఆర్థిక స్థితి ఎలా వుంటుందో చెప్పలేని స్థితిలో వున్నాము. కనుక పెన్షను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. దానిప్రకారం బిల్లు తీసుకురావడం జరిగింది. మాదృక్పథము ఏమిటంటే ఒకపారి ప్రజాప్రతినిధిగా సభకు ఎన్నిక అయిన తరువాత, అయిదు సంవత్సరాలు ఒక నియోజకవర్గానికి సేవచేసిన తర్వాత తిరిగి ఇంటికి వెళ్ళినప్పుడు ప్రజలతో ఆయన సంబంధం అలాగే వుంటుంది ఆయన తిరిగి ఎన్నికలకు నిలబడినా నిలబడకపోయినా, గెలిచినా, గెలవకపోయినా ప్రజలు ఆయనవద్దకు వచ్చి సహాయము కోరుతూవుంటారు, సలహాలు అడుగుతూవుంటారు. టెలిఫోను చేస్తే రూపాయి ఇవ్వమని, హైదరాబాదు రావాలంటే చార్జిలు ఇవ్వండని అడిగే నిస్సహాయస్థితిలో వుండకుండా, ప్రజలకు మేలుచేయాలన్నప్పుడు ఆయన కనీస అవసరాలు కూడా తీరలేని పరిస్థితి వున్నప్పుడు ఇది ఆపసరం అవుతుందనే ఉద్దేశంతో ఈ పెన్షన్ అనేది ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

6-30 p.m. అధ్యక్షా, యీనాడు మన ఖజానాలలో నుండి తీసి రూపాయలు యీ ఎం.ఎల్.ఏ. లకు పంచాలనే ఉద్దేశ్యము మాకు లేదు. Once public representative is always a public representative. ఒక మనిషి ఒక రంగంలోని వెళ్ళిన తరువాత అతను మరల వెనుకకు వెళ్ళలేడు. మన నాగిరెడ్డిగారు అన్నట్లు ఏదో కోటీశ్వరుడు, లక్షాధికారి మేడలలో ఉండేవాడు వారికి డబ్బు అక్కరలేదను కోవడములో అర్థము వుంది. కాని శాసనసభలోని శాసనసభ్యులు 60 శాతము వెనుకబడినవారు హరిజనులు, గిరిజనులు వున్నారు. ఈ శాసన సభలో యిట్లా పెన్షన్ ఎందుకు యిస్తున్నారని ప్రసంగం చేసినవారి స్థితి ఎట్లాగు ఉందో అట్లా అందరి శాసనసభ్యుల పరిస్థితి వుండకపోవచ్చుము. కాబట్టి వారికి ఆదాయం పెంచి అదనంగా సహాయము కలుగజేయడానికి యీ బిల్లు రూపొందించడము జరిగింది తప్ప వేరే వుద్దేశ్యము కాదు. ఇందులో గుత్తాధిపత్యం అనేది ఏదీలేదు. ఈనాడు ప్రజలకు ప్రాతినిధ్యము వహించే యీ శాసన సభ్యులు హుందాగా వుండవలసిన అవసరము ఉంది.

(శ్రీ జె. వెంగళరావు:— అధ్యక్షా, ఎవరు యీ పెన్షన్ కావాలని అప్లికేషన్ పెడితే వారికే ఇస్తాము. అక్కరలేనివారు అప్లికేషను పెట్టుకోనక్కరలేదు.

(శ్రీ ఎ. శ్రీరాములు:— మీరు చట్టంలో అట్లా ఎమెండుమెంటు పెట్టండి.

(శ్రీ ఎం. ఓంకార్:— పాయింట్ ఆఫ్ ఆర్డర్. అధ్యక్షా, రాజకీయాలలో ప్రవేశించేది డబ్బులు కోసము కాదు. రాజకీయబాధితులుగా నాకు, నా భార్యకు వెంగళరావుగారి డబ్బు తీసుకోవడానికి రాలేదు. మేము అసలు యీ పొలిటికల్ పెన్షన్‌కు అప్లికేషన్ పెట్టలేదు. కాబట్టి యీ రకమైన రిమార్కులు ముఖ్యమంత్రిగారు చేయడం ప్రమాదకరమైనటువంటిది కాబట్టి ఆ మాటలు వుపసంహరించుకోవాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డరు ఏమీలేదు.

(శ్రీ పి. నర్సారెడ్డి:— శ్రీరాములుగారు అన్నట్లు ఎవరెవరు అప్లికేషన్ పెడితే వారికే యీ పెన్షన్ ఇస్తుందని అమెండుమెంటు చేయవలసిన అవసరము లేదు. ఎవరు అప్లికేషను పెడితే వారికే యిస్తాము. గాంధిమహాత్ముడు ఏమన్నాడంటే మీరు ఏమన్నా చేయదలచుకుంటే బీదవారి స్థితిగతులను పరిశీలించి వారి జీవితం గడపడానికి పరిస్థితులు వున్నవా? లేవా అనేది చూసి వారికి మేలుచేయాలన్నారు. ఆ ప్రకారము యీ నాడు శాసన సభ్యులు ప్రజాసేవ అనేది గుత్త ఆధిపత్యము అనడానికి వీలులేదు. ఎవరైనా గవర్నమెంటు సర్వీసులో పెన్షన్ అవరములేదు అనుకుంటే వారికి యివ్వడము జరగదు. అట్లాగే యీ పెన్షన్ ఏ శాసన సభ్యుడు అయినా అక్కరలేదు అంటే యివ్వడము జరగదు. ఈ వేదరికము మన దేశంలో మన సమాజంలో తాండవిస్తున్నదని కొందరు సభ్యులు అన్నారు. నిజమే. అట్లాగని ఏ శాసన సభ్యుడు అయినా నాకు 40 రూపాయలు భత్యము వద్దు, 4 రూపాయలు సరిపోతుంది అని అనగలరా? నాకు యీ వెయ్యి రూపాయలు జీతము వద్దు అలవెన్సులు వద్దు, నాలుగయిదు వందల రూపాయలు సరిపోతాయి అని అనగలుగుతున్నారా? ఏమయినా నీతులు చెప్పవచ్చును కాని, వాటిని ఆచరణలో పెట్టడము కష్టము. ఈ నాడు వేదవారికి మాత్రమే యివ్వాలని మా ఉద్దేశ్యం. ఎవరు అయితే యీ నాడు ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధిగా పనిచేస్తూ ఉంటాడో ఆయన అవసరాలు తీర్చడానికి పదుపాయాలు ఏర్పాటు చేయాలని మేము యీ బిల్లు తీసుకువచ్చాము. ఎవరయినా సభ్యులు అక్కరలేదు అంటే వారు విరమించుకోవచ్చును. పూర్వము యిదే హౌస్‌లో వావిలాల గోపాలకృష్ణయ్య గారు మాకు 16 రూపాయలు భత్యము అక్కరలేదు, 14 రూపాయలే తీసుకుంటామంటే వై రెండు రూపాయలూ తగ్గించి వారికి యివ్వడం జరిగింది. తరువాత కొందరు సభ్యులు నా భార్యకు పిల్లలకు ఫ్రీ మెడికల్ ఎయిడ్ యివ్వాలన్నారు. గవర్నమెంటు సర్వీసుకొరకు పనిచేసిన ప్రజా ప్రతినిధిగా ఆయన పనిచేస్తాడు కాబట్టి ఆయన కొరకు ఖర్చులు యివ్వడం జరుగుతుంది కాని ఆయన భార్యకు పిల్లలకు కూడా యివ్వవలెనంటే

పాధ్యము కాదు. ఇది ఫామిలీ పెన్షన్ కాదు. తరువాత ఎవరైనా 5 సంవత్సరముల లోపల రిజైన్ చేస్తే వారికి కూడా యీ పెన్షన్ యివ్వాలన్నారు. ఏ శాసనసభ్యుడు అయినా ఏ యాజిటేషన్‌లోనో అయిదు సంవత్సరములు పూర్తి కాకుండా త్యాగము చేసి రిజైన్ చేసే వారికి కూడా పెన్షన్ సదుపాయం కల్పించాలంటే ఎట్లాగు? త్యాగము త్యాగముగానే ఉండనివ్వండి. త్యాగము త్యాగముగానే ఉండాలి డబ్బు డబ్బుగానే ఉండాలి అంటే ఎట్లాగు? అది బాగుండదు. అందువల్ల యీ బిల్లును పాస్ చేయవలసినదిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి :—అధ్యక్షా, ఇపుడు ఈ పెన్షన్‌ను తీసుకోవడానికి యిష్టం లేనివారు తీసుకోకుండా నిరాకరించవచ్చును. బలవంతం చేయడంలేదు అని మంత్రిగారు అంటున్నారు. తీసుకోవడానికి యిష్టం లేనివారు అట్లా ప్రకటించాలనే సిద్ధాంతము ఏమిటి? ఎవరయినా త్యాగం చేసేవారు పబ్లిక్‌గా ప్రచారం కోసం చెప్పవలసిన అవసరంలేదు. అది వ్యక్తిగతంగా చేసినటువంటి త్యాగము. ఎవరికీ డబ్బు చేదుకాదు. డబ్బు యిస్తున్నామన్నప్పుడు తీసుకోకుండా ఉండడమేమిటి (నవ్వు) నవ్వినందువల్ల ప్రయోజనంలేదు. అసలు ఈ అవకాశం అనేది కల్పించడమూ ఎ.ఎల్.ఏ, లమ చెస్టు చేయడం ఎందుకు? నీవు ముష్యశ్శింగుడివా, 10 మంది అమ్మాయిలను తీసుకువచ్చి నాట్యం చేయిస్తాము అనే మాదిరిగా చేయడం యెందుకు?

6-40 p.m.

(శ్రీ) జె. వెంగళరావు :—రంగదాసు గారు, పరశురామ నాయుడుగారు డి. వెంకటేశంగారు ముగ్గురూ కలిసి ఇచ్చిన ఎమెండుమెంటు నా దగ్గర ఉంది. 25 రూపాయల నుండి 60 రూపాయలుగా వారు ఎమెండుమెంటు కూడా యిచ్చారు.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి :—ఆ ఎమెండుమెంటుకు దీనికి సంబంధం లేదు, అసలు బిల్లునే వ్యతిరేకిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఇప్పుడే చెప్పారు, నేను ఈ బిల్లును విత్‌డ్రా చేసుకుంటానని. ఆ ప్రకారం వారు చేసుకుంటారని నేను సంతోషపడ్డాను.

(శ్రీ) జె. వెంగళరావు :—నేను అన్నది ఏమిటంటే మెజారిటీ మెంబర్స్ పెన్షన్ అక్కరలేదంటే నేను ఈ బిల్లును విత్‌డ్రా చేసుకుంటానని చెప్పాను, కాని ఈ ఎమెండుమెంటు మీద మీ పార్టీలవారు ముగ్గురూ సంతకాలు తెలియక్ తెలియక్ చేశారు.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు మనం చూడవలసినది ఏమిటంటే ఇప్పుడు వున్న ఆర్థిక పరిస్థితులలో యీ పెన్షన్ ఇవ్వడం న్యాయమా, సబబా? కాదా అనేది చూడాలి. మనం గుడ్ ఎగ్జాంపుల్స్ సెట్ చేస్తున్నామా, లేదా అనేది చూడాలి. అధ్యక్ష, యీ పెన్షన్‌ను మనం అంగీకరిస్తే మునిసిపల్ కౌన్సిల్ మెంబర్లు, జిల్లా పరిషత్ చైర్‌మన్, పంచాయతీ రాజ్ ప్రెసిడెంట్లు

సర్ పంచ్ లు అందరూ అడుగుతారు. మరికొందరు నేను బిల్లుకే వర్కు చేశాను కాబట్టి వాకు యీ పెన్షన్ను ఇవ్వనలెనని అందరూ అడుగుతారు. వారికి యివ్వగలమా. కో-ఆపరేటివ్, సోషల్ వర్కర్సుకు యిస్తామా?

Mr. Deputy Speaker:—The question is:

"The Andhra Pradesh Payment of salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1977 be taken into consideration."

The Motion was adopted.

CLAUSES 2 and 3

Mr. Deputy Speaker:—The quesion is:

"That Clauses 2 and 3 do stand part of the Bill."

The Motion was adopted and Clauses 2 and 3 were added to the Bill.

CLAUSE 4

Mr. Deputy Speaker:—The question is:
"In clause 4 (1) substitute the words "four years" for the words "five years"

The amendment was negatived.

Mr. Deputy Speaker:—The question is:
"In proviso to clause 4 (1) substitute the words "fifty rupees" for the words "twenty-five rupees"

The Amendment was negatived.

Mr. Deputy Speaker:—The quesion is:

"For the proviso to clause 4 (1) substitute the following:

"Provided that where any person has served as aforesaid for a period exceeding four yeare, there shall be paid to him an additional pension of fifty rupees per mensum for every year in excess of four years, so, however, that in no case the pension payable to such person shall exceed five hundred rupees per mensum."

"Provided that a part of an year shall be calculated as one complete year while computing the number of years served."

The Amendment was negatived.

Mr. Deputy Speaker:—The question is:

"For the first Explanation II occurring in clause 4 (1), the following.

Explanation I :—For the purpose of this sub-section, the period during which a person served as a mamber of the Legislative Assembly or Legislative Council of the State of Madras as it existed immediately before the 1st October, 1953 or as a member of the Legislative Assembly of the State of Hyderabad as it existed immediately before the 1st November, 1956 shall also be taken into account in computing the number of years.

The Amendment was adopted,

Mr. Deputy Speaker:—The question is.

After Clruse 4 (3) add the following proviso,

Provided a person shall not be eligible for grant ef pension under the provisions of this Act in case he is an income tax payer to the Government.

The Amendment was pressed for division by Sri M. Nagi Reddy and the House divided thus.

Ayes—5

Noes—105

Neutrals-Nil.

The Amendment was lost.

Mr. Deputy Speaker.—The question is.

After clause 4 (3) add the following as new sub-clause.

In case the Legislator is a male person and died before the commencement of the Act or after, and in case his wife is alive, she shall be entitled for half of the pension amount to be paid to the deceased person.

The Amendment was negatived.

Mr. Deputy Speaker.—The question is.

After clause 4 (3) add the following as -new subclause.

The pensioner shall be entitled for free medical aid on par with the member of the Legislative Assembly or Legislative Council.

The Amendment was negatived.

Mr. Deputy Speaker.—The question is.

"That Clause 4 as amended do stand part of the Bill."

Tne Motion was adopted and Clause 4 as amended was added to the Bili.

Clause 1, Enacting Formula and Long Title.

Mr. Deputy Speaker.—The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The Motion was adopted and clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Narasa Reddy.—Sir, I beg to move :

That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1977 be passed.

Mr. Deputy Speaker.—Motion moved.

(Pause)

The question is:

That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1977 be passed.

Sri A. Sreeramulu, Sri E. Ayyapu Reddy and others pressed for division and the House thus divided as follows.

Ayes--115, Noes-10, Neutrals-Nil.

The Motion was adopted and the Bill was passed.

THE ANDHRA PRADESH LAND REFORMS (CEILING ON AGRICULTURAL HOLDINGS) AMENDMENT BILL, 1977.

Sri P. Narasa Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Amendment Bill, 1977 be taken into consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

Sri E. Ayyapu Reddy :—Sir, I beg to move :

"That the Bill be referred to a Joint Select Committee."

Mr. Deputy Speager :—Motion moved.

Sri Syed Hasan :—Sir, I beg to move :

"In clause 3, substitute the following for item 4-A.—

"Notwithstanding any thing in Section 4, where an individual or an individual who is a member of a family unit, has one or more majors and any such major either by himself or herself or together with other members of the family unit of which he or she is a member holds no land or holds an extent of land less than the ceiling area,
6-40 p. m. then the ceiling area, in the case of the said individual is a member computed in accordance with section 4, shall be increased in respect of each such major by an extent of land equal to the ceiling area applicable to such major or the family unit of which he or she is a member, or as the case may be, by the extent of land by which the land held by such major or the family unit of which he is a member falls short of the ceiling area.

Mr. Deputy Speaker :—Motion moved.

(శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, చాలా ముఖ్యమైన అమెండు మెంటును మూవ్ చేశారు. గతంలో చట్టం చేసినప్పుడు మొత్తం దేశం అంతా తిరిగి అభిప్రాయాలు సేకరించి చేయడం జరిగింది. అకస్మాత్తుగా ముఖ్యమైన అమెండుమెంటును మూవ్ చేశారు. దీని ఉద్దేశం ఏమిటో, ఏ యాస్పెక్టుతో మూవ్ చేశారో మొదట ప్రభుత్వం ఎక్స్‌ప్లెయిన్ చేసిన తరువాత మేము మాట్లాడటానికి వీలుంటుంది. అన్ని అమెండుమెంట్లు, క్లారిఫికేషన్సుతో వాటివల్ల వచ్చే రివర్‌కషన్సుతో మంత్రిగారు ఎక్స్‌ప్లెయిన్ చేయాలని కోరుతున్నాను.

Sri P. Narasa Reddy:—Sir, the Bill intends to bring in certain amendments. The amendment that is now to be considered is that earlier where a person holding a land was given a Declaration for his extent of land while computing the surplus. So far as Hindu Joint Family is concerned, if there was a major son, he was getting one unit notwithstanding the respective rights of the members of the family. A son in a Hindu Joint Family has got a right by birth and when he becomes a major, he can exercise his right of option and he can be deemed as a separate member and thereby he can get a Unit. In this context, when the Tribunals had gone into those matters under the Act, it was felt that except Hindus who has major sons, no other person according to their personal laws—either Muslims or Christians would stand on the same basis as that of Hindus. In view of various representations, all over India, the Central Government had proposed certain National guide-lines. They have suggested that this facility notwithstanding the fact that whether the personal laws provides it or not, a family which has a major son, either in Muslim family or Christian Family or any other family governed under their

respective laws, thereon would be entitled to one family unit so that that family could retain as many units as there are major sons. In order to give effect to that policy, this first amendment is being proposed.

It was also proposed to amend the provision of the Act suitably permitting the surrenders in excess of the proportionate share by the female members.

According to Section 3 of the Act. the expression 'owner' has been defined so as to include a person entitled to a vested remainder Hence, lands to which a person is entitled as a vested remainder are to be clubbed with the lands which he may separately own and both together will comprise his holdlng. It has been represented that this provi sion works hardship in cases where the limited owner is not a surplus holder but the person entitled to the vested remainder becomes a surplus holder consequent on his own holding and the land to which he is entitled as a vested remainder being aggregated together. It is therefore, proposed to amend the defination of the term 'owner' in the Act so as to exclude a reference to 'a person entitled to vested remainder'.

Then, about exemption of lands acquired for industries. Now the State Government has launched on a Phased programme of indu" striailisation of the State. Many incentives and encouragements were given to the persons to establish industrles. So, where a person want to establish his industry and utilise the land for non-agricultural purpose that shall be deleted from his holdings and it shall not be deemed as agricultural land for the purpose of ceiling, provided that would be utilised for the industrial purpose. If the land is going to be utilised for non-agriculturai purpose, then that land is going to be exempted from the ceiling. Naturally if a person holds that land, there would be great dis-advantage.

Under these circumstances, it is proposed to amend Section 18 of the Act in order to exempt the land which are acquired or taken on lease by industries solely for non-agricultural purpeses as much difficulty is being felt by industries in acquiring agricultural lands specifically for non-agricultural purposes such as for construction of factory buildings, etc.

In order to give effect to all these proposal and to see that such inconveniences are not caused, these amendments are proposed, in this Bill.

6·50 p.m.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఈ అమెండుమెంట్సువల్ల ఎంతమంది ముస్లిమ్సు క్రిస్టియన్సు లాభం పొందుతారు? ఎన్ని కేసులలో రిప్రజెంటేషన్సు వచ్చాయి? హైకోర్టులో పెండింగుగా ఉన్నదానిలో ఎంతమంది ముస్లిమ్సు, క్రిస్టియన్సు ఉన్నారు? దానిని గురించి భోగట్టా ఉందా?

Sri P. Narasa Reddy:—We have received representations from the Organisations. Effected persons have gone on Appeal and many cases are pending in the High Ceurt. The details I am not having with me.

(శ్రీ వంకా సత్యనారాయణ:— అధ్యక్షా, మన ప్రిన్సిపుల్ యాక్టును పాస్‌చేయడం కోసం జాయింటు సెలక్టు కమిటీ వేయడం అది అన్ని యాస్పెక్టు డిస్‌కస్ చేయడం, అది అసెంబ్లీలోకి వచ్చినతరువాత యునానిమస్‌గా పాస్ చేయడము జరిగింది. ఆనాడు అపోజుచేసిన మెంబర్సు కూడా చివరకు ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నాము అని అందరూ అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. ఆ సందర్భములోనే ఇటువంటి ఒక అభ్యంతరపు అమెండుమెంటు తీసుకొనివచ్చారు జాయింటు సెలక్టు కమిటీ ముందుకు రాకుండా, ప్రిన్సిపుల్ యాక్టులో లేకుండా ద్రాక్షతోటలను 27 1/2 ఎకరాలు చేశారు. దానిమీద పెద్ద అపోజిషను వచ్చింది ద్రాక్షతోటలు 27 1/2 ఎకరాలు ఏమిటి? ఇది చాలా అన్యాయం, అక్రమం ఇందులో కుంభకోణం జరిగిందని ఆనాడు చాలామంది అభిప్రాయాన్ని వ్యక్తీకరించి ఖండించడం జరిగింది. తరువాత యాక్టును అమలుచేయడంలో చాలా ఆలస్యము చేశారు. ఇందులో పర్సనల్ లాసుకు సంబంధించి- ముస్లిమ్సుకు సంబంధించినంత వరకు ఆనాడు హిందువులతో వారికికూడా ప్రొవిజను క్రియేట్ చేయాలని అంశాను రిజక్టు చేసింది. ప్రాక్టికల్ డిఫికల్టీ వచ్చిన తరువాత ఇప్పుడు ముస్లిమ్సు క్రిస్టియన్సుకు హిందువులతో పాటు వారి మేజర్ సన్స్‌కు ఒక యూనిటు ఇవ్వడములో మా పార్టీకి అభ్యంతరమేమీలేదు. ఇప్పుడు ఈ యాక్టులో ఒక చిన్న తొవేర్పాటుచేశారు, అందులో నుంచి ఈ ముస్లిమ్సు అనేటటువంటి లేక క్రిస్టియన్సు అనేటటువంటి దోమలను లాగడానికి ప్రయత్నం చేస్తూ ఆ తొర్ర ఏనుగులు కూడా లాగి వెళ్లడం కోసం ఇందులో 2 అమెండుమెంట్సు పెట్టడం జరిగింది. ఇది చాలా అన్యాయం, అక్రమం. ఎందుచేతనంటే ఇప్పుడు పెద్ద పెద్ద ఫ్యాక్టరీ ఓనర్సు ఉన్నారు అనుకోండి. ఆ ఓనర్సు అగ్రికల్చర్ లాండును అగ్రికల్చర్ లేకుండా చేస్తూ అది నాన్‌అగ్రికల్చర్ లాండు అని ఎంత భూమి అయినా పెట్టుకోవచ్చు దానికి లిమిట్ లేదు. యాక్టు వచ్చిన తరువాత ఒక సంవత్సరం మనం రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇచ్చాము. ఆనాటికి అది అగ్రికల్చర్ లాండుగా ఉంటే చెల్లదు అని చెప్పడంలేదు. ఆనాటికిఅది అగ్రికల్చర్ లాండు కాదని నిర్వచనంలేదు. ఆనాటినుండి అగ్రికల్చరల్ లాండుగా లేకపోతే అది ఫ్యాక్టరీ పర్పస్ కోసం ఉపయోగం ఉన్నదానికి ఎగ్జంప్షను ఇవ్వవచ్చు. కాని యాక్టు అమలులోకి వచ్చినప్పుడు, ఇంకా నోటిఫికేషను గెజిట్‌లో ఇవ్వకముందే మాజీ ఎమ్. గారు, మాజీ చీ

శక్రటరీగారు 800 ఎకరాల భూమిని ఉప్పు మళ్లుగా చేసారు. దానిమీద ప్రభుత్వ దృష్టికి తెచ్చినా వారు చర్యలేమీ తీసుకోలేదు. ఇండస్ట్రీ అంటే వృత్తి, వ్యాపారం అన్నీ పెట్టాము. ఇప్పుడు వ్యాపారం పేరుతో ఉప్పు పండించడం, దానిని ఎగుమతి చేయడం, దిగుమతి చేయడం, కొనడం క్రిందకు వస్తుంది. ఇప్పుడు ఆ 800 ఎకరాలను ముట్టకుండా చేసే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు చాలామంది పెద్దలు లంకలలో ఉన్న చెరకు పండే భూములను ఖాళీగా ఉంచివేసారు. చల్లపల్లి రాజుగారి భూమి అట్లాగే ఉంచివేసారు. సెంట్రల్ నుంచి గైడ్‌లైన్సు రావచ్చు కాని- ఇండస్ట్రీస్ వారి ప్రెషర్ ప్రభుత్వంపై వస్తే ఈ ప్రభుత్వం వారికి లొంగి పోయి ఈ అమెండుమెంట్సు తీసుకొని వస్తున్నారని నేను చార్జి చేస్తున్నాను. పోనీ అటువంటి ఒక ముఖ్యమైన సవరణ తీసుకువచ్చేప్పుడు దానిని జాయింటు సెలక్టు కమిటీకి పంపడంగాని, లేక ముందే ఆది పత్రికలలో ప్రకటన చేసి తీసుకు రావడం గానీ, ప్రజాభిప్రాయం తీసుకోవడం గాని లేకుండా హఠాత్తుగా తీసుకు వచ్చారు. ఇది సామాన్య రైతులకోసమో, వ్యవసాయం చేసి పొలం కొనుక్కొన్న వాళ్ల భూమి పోతుందని కాదు తీసుకువచ్చింది. ఇది కేవలం పెద్ద, పెద్ద హరిశ్చంద్ర ప్రసాదుగార్కి, ఎస్ బి. పి. పతాఖి రామారావుగార్కి, కె. ఎల్. ఎన్. ప్రసాదుగార్కి అలాంటి పెద్ద, పెద్ద వాళ్లకు లాభం చేకూర్చడానికే తీసుకువచ్చారు 7-00 p.m
పాపం వాళ్లందరికి కూడా ఇప్పటికే కోట్ల రూపాయల ధనం ఉంది. చట్టాన్ని తప్పించుకోడానికి నానా అప్రాచ్య పనులు చేశారు, వాళ్ళందర్ని పట్టుకోలేక పోయాము. వాళ్లు చేసిన అపభ్రంశం పనులన్నీ కూడా లీగలైజ్ చేయడంకోసం ప్రభుత్వం ఒక రకంగా సిగ్గులేకుండా, చెప్పే సిద్ధాంతాలను పాటించకుండా ఈ చట్టాన్ని తెచ్చారు. మొన్ననే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. ఈ భూస్వాములందరూ కూడా ప్రభుత్వాన్ని పడగొట్టడం కోసం జనతాకు ఓటు చేయించడం కోసం నిలబడ్డారు, అప్పుడు వేద ప్రజానీకం అంతా కూడా పెద్ద పోరాట శక్తితోవచ్చి ఓటువేసి మమ్మల్ని గెలిపించారు, వాళ్లంద రకూ మేము న్యాయం చేకూర్చుతాము, అలాగే మూడు ఆరైనా,ఆరు మూడైనా మేము ఈ చట్టాన్ని అమలు పరచితీరుతాము అని చెప్పడం జరిగింది గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చకు రిప్లయి ఇచ్చే సందర్భంలో. ఆ సందర్భంలో రెండు విషయాలు చెప్పారు. పర్సనల్ లాలో మట్టుకు క్రిష్టియన్సుకు మాత్రం ప్రాణి జన్ క్రియేట్ చేస్తామని చెప్పారు. కాని పారిశ్రామిక వేత్తలకు మాత్రం వాళ్ల కున్న వేల ఎకరాల భూమిని వారి ఇష్టప్రకారం చేసుకోడానికి ఆది వాళ్ల చేతులలో పెట్టడం కోసమని మాత్రం ఆ లాలో చెప్పలేదు. న్యాయంగా అట్లాంటి ఉద్దేశ్య ఉంటే చెప్పి ఉండాలి. అందుకోసం ఏదో క్రిష్టియన్, ముస్లిం మైనారిటీలకు సహాయం చేస్తామనే పేరుతోటి ఈ రాష్ట్రంలో ఉన్న పెద్ద, పెద్ద పారిశ్రామిక వేత్తలకు ఎస్టేట్సు అన్నీ కట్టిపెట్టడానికి ప్రభుత్వం ఈ ఎమెండుమెంటు తీసుకు వచ్చింది కనుక ఈ ఎమెండుమెంటును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. ముస్లింలకు, క్రిష్టియనులకు ఇచ్చిన సదుపాయాలు మినహా మిగతావాటిని మాత్రం భారత కమ్యూనిస్టు పార్టీ తరపున మేము గట్టిగా వ్యతిరేకిస్తున్నాము. అలా

మేము వ్యతిరేకించడమే కాదు, ఏ వర్గాలైతే ఈ చట్టం ద్వారా కొంత భాగం వస్తుందనో, దున్నుకుంటామనో ఆశతోటి మీ వెనకాల ఉన్నారో వాళ్ళందరికి కూడా నిరాశ కలిగించడమే కాకుండా వాళ్ళందర్ని కూడా దగాకు గురిచేసి, ఎవరైతే పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు ఈ దేశాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలని ప్రయత్నం చేస్తున్నారో వాళ్ళకు లొంగిపోవడమే, వాళ్ళకు దాసోహం చేయడమే. అందుచేత ఇంత ముఖ్యమైన సవరణ చేస్తున్నప్పుడు హౌస్ యొక్క కామెంట్సు తీసుకోడం కోసం, పబ్లిక్ ఒపీనియన్ తీసుకోడం కోసం ఒక జాయింటు సెలెక్టు కమిటీని వేయడమో, పబ్లిక్ ఒపీనియన్‌కు పంపించడమో మానేసి ఇది ఒక స్నాపు ఓటింగులోగా. స్నాపు ఎమెండుమెంటు తీసుకువచ్చేసి, బిల్లుపాసు చేయించే ప్రయత్నం మాత్రం. అది అంధ్ర ప్రజానీకం గర్హిస్తాయి. దీనిని ఆమోదించరు ఈ విషయాలు దృష్టిలో పెట్టుకుని ఈ శ. 4 ఎమెండుమెంటులు విత్‌డ్రా చేసుకోమని నేను కోరుతున్నాను.

Sri E. Ayyapu Reddy ;—Mr. Speaker, Sir, The Constitutional validity of this bill has not been properly considered by the Government before bringing this amendment. The very basic principle which governs the original Act has been violated by this amendment. I had the good opportunity of being in the Advisory Committee to the Planning Commission in 1963. There was a lot of discussion with regard to the definition of a family unit and also individual. It is not as if the Act was adopted without discussion or debate. 10 to 15 years discussions had preceded before the formulation of the family unit and the individual. Now even before that the question whether it would not affect Muslims and Christians was considered, But then the basic principle, ceiling would not be imposod on those persons who hold land. If a person does not hold land, there is no question of imposing any ceiling on it. If a person has got income, there will be income tax on it. There has never been discrimination which was made by the Act but the discrimination is said to be created by the amendment. Nor it is correct to say that the High Court made distinction between Hindus on the one hand and the Muslims and Christians on the other. Not even according to Hindu Law all those persons who were governed by the Dayabagha Law, the son had no right by birth. So all those Hindus who were covered by the Dayabagha Law stood on a same footing or on a same path which the Muslims and Christians. Even with regard to the Mithashra Law where the father had no ancestral property, but he was having a separate property, the sons had no right by birth therein, and therefore, that case was also on the same par with the Muslims and the Christians. Now we are opening a pandora box by this amendment. I will shortly illustrate my point. If a Muslim son whose wife has no

share in the property, is to be recognised or to be as a person by counting, we have to give benefit having an additional standard holding. What about a major daughter? Suppose a Muslim is having three major daughters. The major daughters do not have any right so long as father is alive. After the father's life time, the daughters as well as his son share the property. Suppose, if he has got only one daughter and no sons, then what happens? Similarly, suppose a Hindu woman had inherited Sridhana property and had got 3 major daughters, she will not be enlitled to the benefit of this Act. But if she is having three major sons, they get their share under the Sridhana Succession. So where there are major daughters, here we have to extend the same benefit as we have extended to a major son. How can you distinguish between a major daughter and a son? This will be violation of Art. 14 of the Constitution. Apart from that there are other cases where Hindu widows have got share in the property. I will give illustration. Suppose after Hindu Succession Act. 1956 came into force: A man died leaving his wife and also his son B, leaving about 20 acres of first class wet land. Then the wife would be entitled to 1/4th of the property under the Hindu Succession Act and she will be entitled to 5 acres. The son would be entitled to 15 acres of land. Is the present Act applicable to mother, as an individual would be entitled to one ceiling but as she is having 5 acres of share in the entire holding. The son would be entitled to keep, a standard holding that is 10 acres. The family will be required now to surrender 5 acres. She must also be entitled to holding. If a son holding in Mithashra Joint Family, is less than a ceiling: we are now asking him to have the benefit of holding two times extent of the ceiling. This logically must extend to a Hindu widow or a sister-in-law or a widow of a co-parcenor right of maintaining in the Joint family. Therefore, if you are going to extend the benefit of this enactment, on the basis that if there is a major son of the person, the father of a major son, let family unit where the major son resided must have hold one ceilling additionally or the family unit. Otherwise this is violative of Art. 14 of the Constitution. Now the question is whether Art. 14 can be saved? It is well settled, because it discriminates between the major son and major daughter between major son and widow of a co-parsenor. This Act cannot be saved because the protection which is accorded Constitutionally under Art 31 (a) (b) and (c) is not available to it. It is well settled now that an amendment to an Act which has been embeded in the 9th Schedule will not have the same protection unless it is again put by Parliment in the 9th Schedule. So far as this enactment to

this amendment is concerned, it is not going to have protection of Art. 31 (b) Nor can we say that it will have the protection of Art 31 (a) and 31 (c) for the simple reason this is not for acquision of estates for the purpose of agarerian reform. This Bill is contrary to the provisions of Art 31 (a) and 31 (c)- This Bill is intended to release estates already acquired under the previous Act. And in trying to release them, you are trying to bring exemptions in the original Act, We cannot discriminate. We should not say that we are going to exempt this class of people or that class of people. You must follow a uniform principle and you must not violate Art. 14. Therefore, this amending Bill will not be constitutionally valid. The Supreme Court has not yet decided or laid down that even amending provision where in acquisition is sought to be released will also have the protection of Art. 31 (a) That is my main objection.

With regard to the next amendment 'vested remainder', it has already been decided by the High Court that as vested remainder owner will not be deemed holding the land during the life time of the owner. The Hon'ble Minister himself has admitted. Therefore, the present Act, as it stands, it has been interpreted in a way of which will not effect the vested remainder owner or the land owner. Therefore, it is not at all necessary to bring the second amendment.

With regard to the third amendment viz. surrendering of property by the family with the consent of the Sridhana owner. Of course, there may not be any objection but even then, there have been complications here. It has been provided that transfer in her favour before the surrender is accepted by the Tribunal. That is again unnecessary complication. If there is an agreement between various members of the family incuding Sridhana owner, it is not necessary to insist upon the transfer in her favour,

Last amendment ; this was very truly thrashedout when the original Act was in the Joint Select Committee. We never wanted to give any sort of exemptions. We never wanted to cloth Government with power to give any exemptions because it is well known that various political powers and influences will be brought upon the Government to give these exemptions. It was, therefore, after mature deliberate thinking, we have clearly stated that except in Public Sector Undertakings, as provided under Sec. 23 of the Act, there shall be no exemptions is favour of any other person. Even the Government gave any exemption - people will begin attribute motives to them. Moreover I am not able to understand why the private industrialist must be exempted. The value of land is gone up day to day, We know the growth of population,

land will beeome a precious, very precious article which has to be acquired by the entire community. Now if you are going to give on the protext of encouraging industrialists, it is going to be abused. I will give an illustration, The entire city of Bombay was sold for a few shillings, about 4oo years back by Charless-II to the East India Company. Now in Bombay, a quare yard is Rs. 5,ooo- Similarly, we gave 25 acres of previous land in Banjara Hills situated in a beautiful locality to a film company. Such land, in ten years, will be worth Rs. 25 lakhs or even make price-less because land is the one thing which cannot be expanded. Therefore, when we are going to gift-away these lands to private individuals, by sheer affiux of time, the land value will give them so much advantage over others that it would not be possible to retrospectively set right the value. Therefore, these exemptions should not be given. Apart from that, why should any private industrialist have more than a ceiling? What is the type of industry which can think of having, as a matter of fact, charged with regard to Maruthi Company ? 45o acres of land was given and most of the land was made use of. The annual income of the land was Rs. 5 lakhs. Therefore, let us not again revise decided steps which we have taken at the time of Joint Select Committee.

Lastly, there are so many other matters inview of the discisions of the High Court and in view of our experience, it may be necessary to have a second look at some of the aspects. There is lot of discrimination in the clasification of land. In my own district, from Koilkuntla to Banaganapalli, there is lot of ciscrimination in classification. In Koilkuntla, a man can have 50 acres but in Banaganapally, he can have only 30acres eventhough the land is of a inferior variety because on account of the wrong classification. Therefore, if one begins to open this on p litical pressures. we will be merely opening a pendora box. If the Government wants to rectify some of the defects, let there be a discussion and debate on every aspect. Let us only try to rectify such defects which are superficial which are nominal or which have caused unhardship. This bill is going to reopen a lot of cases and it will come, to present progress of distribution of land, to a dead halt.

Sri M. Narayana Reddy:-Mr. Deputy Speaker, Sir. I welcome 7-20 p.m this amendment Bill which meets the demand of a section of the House as well as the society. At the time of passing of the previous enactment, our hon. friend Mr. Syed Hasan and others made the suggestion with regard to major son being given a share even in minority communities like Muslimsand Christians. I have onlyone apprehension Although our intention is very good, will the provision stand the scrutiny of the courts and the Constitution under Article 14, because I recall the clarification given by the then Chief Minister that under the Act we are not conferring any new right, but whatever right that is available under the personal law would only apply under this Act. That is a matter to be very carefully examined. I hope the hon.

Minister would answer that point. I only want that the concession that is now given under this amending Bill remains and can be availed of by this community.

The other provision, particularly with regard to vested remainder I want to congratulate Mr. E. Ayyapu Reddy for this. He has very strongly pleaded, but at that time his plea was not found favour with. That was a reasonable demand. At that time we also supported. That, ultimately has been removed.

With regard to surrender of land by ladies—that is also a very welcome provision. Now they can surrender according to their choice. It was really due even at that time. Better late than never. I congratulate the Government for ending that provision also.

With regard to granting of exemption to lands acquired for purposes of industry or non-agricultural purposes, I want to seek one clarification from the hon. Minister, as it is not very clear. I am reading the explanation here, Sir: "For the purposes of this sub-section, the expression 'non-agricultural propose' means a purpose which is not an agricultural purpose or a purpose anciliary thereto, including horticulture, and the expression 'industry' means any business, profession, trade, undertaking or manufacture".

But in the main section, you will kindly see that it is said:

"Where any land is acquired or taken on lease by a person solely for a non-agricultural purpose connected with or incidental to an Industry, the Government may, after making such enquiry as they may deem fit....."

Here only industry and some trade or business is envisaged in this amending clause, whereas there are a number of cases where lands were acquired for purposes of roads, canals, and laying of railway lines and for many other purposes. But under section 23 of the existing Act, what was exempted at that time was if any land was acquired for purposes of a notified project like Pochampad and Nagarjunasagar and if the notification was issued for purposes of acquisition in connection with the project at the time of enforcement of the Act. I may plead with the hon. Minister that he may kindly include other purposes when Government takes land for public purposes. All public purposes must be included in this category for exemption and the land holder should not be penalised depending on the industry and the acqusition since he is not concerned with the industry and the exemption.

This Act has been very much emotionalised. Really what is important in the present conext of things is sincere and faithful implementation of the Act. It is not one hectare

more or less that should matter. A number of complaints were received from all districts including from my own district, about false declarations having been submitted and false orders having been pronounced etc. Some enquiries also are understood to have been instituted. We are not to awarewhat extent these enquiries proved fruitful and what action was taken on some very important persons who are said to have been involved. This cast a doubt on the implementation in many districts. I would urge on the Government to take a serious view of this and see that not only the land-holders but also the officers who are parties for the tampering of records and suppression of material fcts and presentation of false declarations, should be taken action upon. That alone would bring conviction to the people who are rally seeking land for their subsistence. The hon. Minister may inform the House as to how many enquiries were made suo motu, as well as on complaints, and what is the action that is taken against the officers as well as the land-holders specially in some of the districts where such mal-practices were very rampant.

There was a lot of delay in the pronouncement of orders. Hundreds and thousands of declarations were filed were it was not necessary also. Many people made easy money on account of certain lacuna and loop-holes in our Act where every land-holder had to submit declaration. Statistics must be given about the disposal of the cases and about the filing of appeals etc., for each district. The Appellate Tribunals may fix a date and see that they are disposed of very soon.

With regard to compensation, it was promised that proper compensation would be paid to the land-holders, by the then Chief Minister. A number of representations were made to the Government with reference to this assurance. There is no need to have a different treatment here to the land-holders when the other land-holders in other States were given a better treatment. Other Congress Governments elsewhere have given adequate compensation. The provisions must be rigourously implemented and the grievance about the very low compensation should be reconsidered with reference to the assurance given by the former Chief Minister. Otherwise there would be unnecessary grievance. That may be one of the reasons which prompted many land-holders to give false declarations. A number of cases have gone to the High Court and in certain cases, the High Court has given different judgements or interpretations of the clause, contrary to what was intended by the Government.

With regard to transfer or alienation where the land has been really sold and taken possession of by the purchaser, it was computed in the holdings of the purchaser as well as the seller. Such anomoly should be avoided.

About 'Dofasla' crop, double crop, the High Court has taken a different view and there is a real hard–ship about this double crop. At that time, many points were considered with regard to the double crop. Arbitrary area was fixed particularly in Nizamasagar area and the records would show that there was no cultivation in a particular area. Therefore, the definition of 'dofasla' crop has no relevance or relation to the actual 'dofasla' crop being raised on the land for a particular period. There is some hardship. Taking advantage of this situation, I would urge upon the hon. Minister to remove the anomoly or hardship by issue of a direction. Grievances, if not removed in time would only land to fraud on the part of the honest party and we would be indirectly encouraging fraud on the part of the land-holder who would otherwise give an honest declaration.

You may kindly read section 4-A. It says: 'Notwithstanding any thing contained". This runs into about 15 to 16 sentences. After repeated reading also, it does not make sense though what is intended is very clear. This can be re- phrased. If you read and if think that you understand it, I will take your word. Sir, that it is properly worded. But I have a feeling that clause 4-A was not properly drafted in the sense that it is not self-contained or is not clear to an ordinary man. This is susceptible to different interpreation by different Tribunals. R.D.O's. or Appellate Tribunals. There is scope to improve the wording.

7-30 p. m. Sri Syed Hasan:—Since the beginning, we were urging that this is a socio economic reform and therefor there should be no discrimination between person and person. Day and night we were teling to pass this legislation and through-out we gere after it. The former Chief Minister who took credid of getting this Bill passed did not concede our request. Then, we were after the present Chief Minister during the budget time and in other times also that he may move some amendment to the Act. But we failed. Why do you bring personal law in to it? It is a socio ecomic legislation. If you are bringing pessonal law depriving a particular community, you consider this point. 'Heba' oral gift, could be given to any body, not to daughter or son. In the Muslim community, it is permitted. But they did not concede There is a saying in Persian, that No body lives in this world but for the good deeds of the person. Even the person who performs a good deed also does not survive.

Last year when I met Mr. Fakruddin Ali Ahmed I explanined to him. Again in September when he had come, we had met him in a delegation. And finally on the 14th of December, last time, he had come and

and he said "We are doing. It is not to be done from here. Government of India would issue instructions and orders.' 'It is in compliance with this that this amemdment to the legislation has been brought.

As righ to said by Mr.E. Ayyapu Reddy there is no discrimination between a son and a daughter, according to the Article 14-fundamental right. Therefore, my amendment to this is that in section 4-A, in the place where major son has been mentioned, omit the word 'son' and write it as 'major person'. It includes daughter and son, both. Now you have conceded to give rightful share to the son. Why just because of sex a daughter be deprived ? So, I do not want to read the details of my amendment. The only thing what I had done is that in the place of major son, I have mentioned 'major person' and where it is mentioned 'himself'. I have also added 'or herself'. This given a complete picture and most of our friends are not opposing it. When you are conceding to give this right after a long struggle, don't deprive us and again don't let us strive continuosly for that. If your remain in power, yon concede or if we should go into power, we should make suitable amendment. I hope the Government would concede this request and accept our contention and not deprive the ladies just because of sex alone. Otherwise it would be challenged in the court. The hon. Minister is a reasonable person, and I hope he would concede to it.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా మహోళయా, ప్రిన్సిపాల్ బిల్లు వచ్చిన ప్పుడు సభలో ఇందులోని ఇబ్బందులను చెప్పడం జరిగింది. ఇప్పుడే ముస్లిము లకు సంబంధించినంత వరకు అన్యాయం జరిగిందని చెప్పబడింది. అప్పుడున్న మంత్రులు మంకు పట్టుదలతో దీనిని ఒప్పుకోలేదు. వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు, ఇటీవల పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ జమిందారులకు పారిశ్రామిక వేత్తలకు బహిరంగంగా ఈ చట్టానికి నీళ్లు కారుస్తామని భూములు మీకే ఉంటాయని పరిశ్రమలకు ఆనుకుని ఉన్న భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని వాగ్దానం చేయడం జరిగింది. బ్రహ్మానంద రెడ్డిగారు చెప్పిన మాటలు పేపర్లలో కూడా వచ్చాయి. వారికి అనుకూలంగా సవరణలు చేస్తామని చెప్పడం జరిగింది. ఇదంతా చూస్తే లాండ్ సీలింగ్ అమలు కాకుండా పోతుందనే భయం అంతటా ఉంది. అయ్యపురెడ్డిగారు చెప్పినట్లు, ఇందులో ఎంతో డిస్క్రిమినేషన్ ఉంది. మేజరు సన్‌కు ఇచ్చినప్పుడు డాటర్‌కు ఇవ్వడంలో పొరపాటు ఏమి ఉంది? ఏమీ పొరపాటు లేదు. స్త్రీయై పుట్టడం మన దేశంలో పాపమా అని మనవి చేస్తున్నాను. ఇందిరా గాంధీ స్త్రీ కాదా ? వారికి ఎన్నో హంగులున్నాయి. ఎన్నో కోట్ల ధనం సంపాదించుకున్నారు. మా అక్క, చెల్లి అయి పుట్టడం పాపమా అంటున్నాను. ఐదెకరాలు పెట్టండి, పదెకరాలు పెట్టండి, అది వేరే విషయం.

శ్రీ పి. నరసారెడ్డి :—ఈ సభలో లేనివారిపై ధనం సంపాదించుకున్నా రని ఎదో అనడం న్యాయం కాదు.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి :—వాస్తవం, భాగర్వాలా కేసు మొదలైనవి చాలున్నాయి. పూర్తి పిక్చర్ మీకు కనిపిస్తుంది.

Mr. Deputy Speaker :—But you should not mention the name here. ఈ నెల మీకు చాల బ్రహ్మాండమైన కలర్ పిచ్చర్ ఇస్తాము.

(శ్రీ) పి. నర్సారెడ్డి :—మీరు ఎమ్.ఏ. చదువుకున్నారు. కాబట్టి—

(శ్రీ) పి. జనార్దనరెడ్డి :— అధ్యక్ష మహాశయా, ఆ పిక్చర్ అంతా మీరు ముందుకు చూడబోతున్నారు. మీకు సందేహము ఏమీ అక్కరలేదు. జాగ్రత్తగా కూర్చోండి. నేను మనవిచేసేది ఇంతే. 10 ఎకరాలు 20 ఎకరాలు అని ఎందుకు ఇట్లా మోసము చేస్తారు. చేస్తే 4 ఎకరాలో 5 ఎకరాలో అందరికి సమానంగా పెట్టండి. అందరికీ సమానంగా భాగాలు ఇచ్చేటట్లు చూడండి. ఎవరికి అర్థము కాకుండా ఈ బిల్లును తయారు చేసి చాట భారతం అంతగా చేశారు. తరువాత వాళ్ళు కోర్టుకు తిరగలేక చావడము, ట్రిబ్యునల్‌కి తిరగలేక చావడము ఇట్లా ఇది అంతా అనర్థకమని నేను మనవి చేస్తున్నాను. తెలంగాణాలో మధ్యరకం వాడు ఉన్నాడంటే అతడు భూమి అమ్ముకుంటే అతనికి కూడా తెలవదు. ఎవరికో అమ్మేస్తాడు. కొన్ని కేసులు ఇట్లా ఉన్నాయి. రెవెన్యూ మంత్రిగారికి తెలుసు. నిజంగా వాడు ఒక్క ఎకరం భూమికూడా అనుభవించడు. కాని భూమి అంతా వారి పేరు మీదనే వ్రాసి ఉంటుంది. ఉన్నదంతా అమ్ముకున్నాడు. అందుచేత ఎవరైన 2 ఎకరాలు 3 ఎకరాలు భూమి ఉన్నవాడు బీదవాడు ఉంటే వాని భూమి వానికి ఉండనియ్యండి. ఆఫీసర్లను తాసీల్దారుని పంపి ఎందుకు వాడిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తారు? అది మంచిది కాదని మనవి చేస్తున్నాను. అట్లానే భూమి స్త్రీలకు ఉండాలి. ఈక్వల్ షేర్ ఉండాలి. కుటుంబంలో అందరికి ఈక్వల్ షేర్ ఉండేటట్లు ఉండాలి. లేకపోతే మళ్లీ ఇంకో ఎమెండుమెంటుకి వస్తుందని మనవి చేస్తున్నాను. ఇంకో ఎలఉన్ వస్తుంది. దానిలో డాటర్‌కి అని ఒక ప్రోవిజన్ పెడతారు. ఇప్పుడు ఉన్న లాండును కూడా పోకుండా చేస్తారు. ఇండస్ట్రీస్‌కని వాటికని ఇప్పుడు పెట్టిన ఎమెండ్‌మెంట్స్ అన్ని కూడా ఏమిటంటే ఇండస్ట్రీయలిస్టును సపోర్టు చేయడానికే. మధ్యరకం కుటుంబీకుని దగ్గరనుంచి భూమి తీసుకుని కాంగ్రెస్ వారు ఏదో ఇండస్ట్రీకి దానం చేయడం తప్ప ఇది మరేమీకాదు. మొన్ననే 20, 30 ఎకరాల భూమి పెద్ద కోటీశ్వరునికి నామినల్ రేటు గజం 4 అణాలు 8 అణాలు చొప్పున సినిమా రంగానికి ఇచ్చారు. ఈ పాపము చేయడం ఎందుకు అని నేను అడుగుతున్నాను. ఇప్పటికైనా మీరు సిన్సియర్‌గా బిహేవ్ చేయండి అని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) కె.దామోదరరావు:—అధ్యక్షా, లాండుసీలింగు బిల్లు తయారవుతున్న ప్పుడు మున్సిం మేజర్ సన్స్‌కి షేరు ఇవ్వకపోవడం మూలాన్ని నేను దానికి

అప్పుడే అడగడం జరిగింది. అడిగినా ప్రభుత్వం అప్పుడు ఏమాత్రం పట్టించుకో లేదు. పట్టించుకోకపోవడమే కాకుండా షేర్ పరియత్ దానికి అనుమతించడం లేదని పి. వి. నరసింహారావుగారు ఆనాడు సభలో చెప్పడం జరిగింది. అయితే షేర్ పరియత్ అప్పుకు ముస్లిం మేజర్ సన్‌కి భాగము ఇవ్వడానికి ఒప్పుకోక పోయినా. హిందులాను వై లేటు చేసినట్లుగా ముస్లిమ్ న్యాయం చేయడానికి ముస్లింలా కూడా వాయివేట్ చేసి ఒక షేర్ ఇచ్చేదానికి అప్పుడు అవకాశము ఉండికదా ? కాని అది ఇప్పుడు మాత్రం అనుమతించిందా ? అనుమతించలేదు. కాని అధికారంలో వున్న పెద్దలకు ఇవ్వాలి అనుకున్నపుడు ఇవ్వగలము, మేము అనుకున్నప్పుడు ఇవ్వగలము అనుకోనప్పుడు ఇవ్వలేము అనేది ఖచ్చితంగా ఇపుడు అర్థం అవుతోంది. మొన్నటి పార్లమెంటు ఎలక్షను ఇప్పుడు జరగకపోతే ఇది ఇప్పుడు వచ్చేది అని నేను అనుకోవడంలేదు. ఇది వచ్చి ఇప్పుడు ముస్లిమ్స్‌కి లాభం అవుతున్నది అంటే దానికి పార్లమెంటు ఎలక్షన్సే కారణం. మేము లాండు సీలింగును గురించి మళ్ళీ పునరాలోచన చేయబోతున్నాము అని బ్రహ్మానంద రెడ్డిగారు స్టేటుమెంటు. అంటే మేము కూడా కట్టుకున్న భూమిని తిరిగి మళ్ళీ మీకు ఇవ్వబోతున్నామని. లోకకల్యాణానికి తెస్తున్న ఈ లాండు సీలింగు బిల్లును మీరు ఎన్నికల ఆయుధంగా మాత్రం వాడకండి. ఇతరుల జీవితాలతో మీరు చలగాటాలు ఆడకండి. మీరు చేసిన బిల్లులో ఉన్న లోపాల వలన ఎన్ని కుటుంబాలు సర్వనాశనం అయ్యాయో ఒకసారి మీదృష్టికి తెస్తాను. మీరు ఒక సారి థరోగా చూడండి. తెలంగాణా ఏరియాలో భూమి అమ్మితే వెంటనే పట్టా ట్రాన్స్‌ఫర్ చేయించుకోరు. అది నమ్మకం మీద అట్లానే వుండిపోతుంది. అతనే కాదు పది సంవత్సరముల క్రితం తాత అమ్మిన భూమి కూడా కొనుక్కున్న ఆపామి పేర పట్టా ట్రాన్సుఫర్ చేయించుకోరు. కాని కొనుక్కున్న వైతు దానిలో వ్యవసాయం చేసుకుంటూనే ఉంటాడు. అతడు పట్టా చేయించమని అమ్మినవాడిని ఎప్పుడూ అడగడు. ఈ లాండు సీలింగు బిల్లు వల్ల ఆ నమ్మకము ఈ నాడు వమ్ము అయిపోయినది. అతడు ఇది వరకే అమ్మి పట్టా ట్రాన్స్‌ఫర్ కాకుండా ఉన్న భూమిని అతనికి మిగిలిన భూమిని కలిపి అతనిపేరనే లెక్కకట్టి అమ్మిన భూమిని అతనికి వదిలి ఉన్న భూమిని ఇప్పుడు పట్టుకునే ప్రమాదం యీ బిల్లు వల్ల వచ్చింది. ఇదివరకు అమ్మినది ఇప్పుడు ఉన్నదే కూడా పోయే ప్రమాదం వుంది. కొందరికి భూమిని లేకుండా చేయడమే మనం లాండు సీలింగు బిల్లు తెవడం లోని ఉద్దేశమా ? అది కాదు. అది కానప్పుడు పెద్దలు అనే న్యాయం ఎందుకు విచారించరు ? స్త్రీ భూమిని భర్త ఆస్తితో కలిపితే భర్త డైవోర్సు ఇస్తే ఆమె సంగతి ఏమిటి? లేదా భర్త దగ్గర ఉండగానే ఆమె ఇంకెవరికైనా దానం చేస్తే దాని సంగతి ఏమిటి? భర్తతో సంసారం చేసుకుంటూ ఉంటే భూమిని దానం చేసుకునే హక్కు ఆమె కలిగిఉంది కదా. తరువాత కాంపెన్‌సేషన్ సంగతి ఏమిటి? ఆది కాగితాలమీద ఇస్తారట. అప్పులకేమో ఆయన్నే సంపూర్ణంగా ఆయననే బాధ్యున్ని చేస్తారు. కాంపెన్‌సేషన్ కాగితాలమీద ఇస్తారు. ఇది న్యాయం కాదు. ఇది ధర్మం కాదు. ప్రభుత్వం కొంచమైనా విచారించాలి. ఇది పెద్ద సమస్య కాదు. భూస్వాములు ఇప్పుడు ఎవరూ లేరు. వాళ్ళంతా ఇండస్ట్రియలిస్టులు అయిపోయారు.

ఇది మధ్యతరగతివారిని బాధపెట్టడం తప్ప మరేమీకాదు. దీనిని పునరాలోచనచేసి ఆన్ని సార్లు ఎమెండ్ మెంట్ తెచ్చేదానికంటే ఒకేసారి ఎమెండుమెంటు తెచ్చి దీనిని సంపూర్ణంగా కమిటీకైనా జాయింటు సెలక్టు కమిటీకైనా వేసి చూడాలి అని మనవిచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్. విజయలక్ష్మి :—అధ్యక్షా, ప్రభుత్వంవారు ఈనాడు కొన్ని ఎమెండుమెంట్స్ తీసుకువచ్చారు.ఇది మా అందరికి చాల సంతోషమైన విషయం. కాని ఈనాడు ఉన్నటువంటి ఎమెండుమెంటులో స్త్రీధన సమస్యగాని అన్ మేరీడ్ మేజర్ డాటర్ విషయంగాని నామమాత్రంగా అయినా ఇందులో తీసుకురాకపోవడం మహిళాలోకానికి ఇది తీరనిలోటు చేయించినట్టుగా మేము స్త్రీలమంతా భావిస్తున్నాము. ఎందుచేతనంటే మనదేశంలో భారత స్త్రీలకు ఇతర దేశాల స్త్రీలకు కూడా కొంత బేధము ఉన్నది. ఏమిటంటే వివాహిత అయిన తరువాత మన భారతస్త్రీ స్త్రీనామ్ అది స్వభావాన్

సర్వం దైవం పతి : అని చెప్పి భర్తనే సమ్మి తన పుట్టింటివారు ఇచ్చి నటువంటి కొంత ఆస్తిని స్త్రీధనంగా పసుపు కుంకుమకోసం తనతో తీసుకువెళ్ళి పోతుంది. ఆ ఆస్తిని మళ్ళి స్త్రీ సంతానం కలిగినప్పుడు దానికి సంక్రమింప చేస్తుంది. అందుచేత ఈనాడు మనం ప్రభుత్వం ఆస్తిలేనటువంటి వారందరికి ఆస్తిని కల్పించడమే మన ధ్యేయం అని అనుకుగటున్నాము కదా ? అటువంట ప్పుడు స్త్రీలోకానికి ఆస్తిని హక్కు కలిగించడం అనేది సమంజసం కాదా? అని నేను అడుగుతున్నాను. ఈ విషయాన్ని మంత్రిగారు ఒకసారి పరిశీలనచేయాలి అని మనవిచేస్తున్నాను. తరువాత ఇదివరకు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి పి.వి. నరసింహారావుగారు కూడా కాంపెన్ సేషన్ విషయం ఆలోచిస్తామని వాగ్దానం చేశారు. ఈనాడు కేరళ ప్రభుత్వంవారు ఏరకంగా చేస్తున్నారో దానిని దృష్టిలో పెట్టుకొని చేయడం ఆన్ని విధాల శ్రేయస్కరం అని మనవిచేస్తున్నాను. ఒకవేళ ధనాభావం వలన వెంటనే కాంపెన్ సేషన్ ఇవ్వలేకపోయినట్లయితే భూమిశిస్తులు లేక తకావి రుణాలు ఉన్నాయి కాబట్టి వాటిలో డిడక్టు చేసివారికి సంక్రమింప చేసేలాగ ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. తరువాత భర్త పోయిన విడో మదర్ కొన్ని సందర్భాలలో తనకు ఒకే కుమారుడు ఉన్నట్లయితే ఆ కుమారుడుకూడా మరణించినపుడు తనకొక విడో కోడలు కూడా ఉంటుంది. అటువంటప్పుడు యంగల్ విడోకి ఆస్తి సంక్రమించే అవకాశంకూడా ఈ ఏక్టుద్వారా లేదు కాబట్టి దానినికూడా కొంచెం పరిశీలన చేయాలి అని నేను సవినయంగా మనవిచేస్తూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. నర్సారెడ్డి :—ఈ బిల్లు పైన అయ్యపురెడ్డిగారు మాట్లాడుతూ కాన్స్టిట్యూషనల్ వాలిడిటి గురించి ప్రశ్నించారు. వ్యక్తికి పెర్సనల్ లా ప్రకారం ఏమి వస్తుంది? ఎవరికి ఎంత వాటా, ఎంత భాగము అనే సమస్య వస్తే ఫామిలీ యూనిట్ ప్రాతిపదికగా ఇంతకు ముందు నిర్ణయించలేదు. వాళ్ళే శలవిచ్చారు. కేంద్రము గైడ్ లైన్స్ యిస్తూ మ్యాన్, వైఫ్ అండ్ 3 మైనర్ చిల్డ్రన్ ఫామిలీ యూనిట్ అని అన్నారు. మైనర్ చిల్డ్రన్‌లో మగపిల్లలు

కాని, ఆడపిల్లలు కాని ఎవరైనా ఫరవా లేదు. అంటే ఈనాడు పెర్సనల్ లా తో పోల్చి చూస్తే హిందూ లా లో మైనర్ సన్‌కి బై బర్త్ రైట్‌ని కలిగి వున్నాడు. ముస్లిమ్ లా లో తండ్రి బతికి వున్నప్పుడు కొడుకు పేరన ఎవరైనా గార్డియన్ వుండి గిఫ్ట్ యిస్తే ఆ లాండ్ పొజెషన్ యిస్తే ఆ తండ్రి ఓనర్ అవుతాడు. మన సమాజములో అనేక విధాలుగా వున్న ఆర్థిక విధానములో ఒకేసారి మార్పు తీసుకురావాలని ప్రభుత్వం చేసినప్పటికి ఒక బేసిస్ పెట్టాలనే దృక్పథముతో ఫామిలీ యూనిట్ ఇంత అని వారు నిర్ణయించారు దాని ప్రకారం ఫామిలీ యూనిట్ అంటే మెట్ట అయితే ఇంత, మాగాణి అయితే ఇంత అని నిర్ణయించడం జరిగింది. అప్పుడు పెర్సనల్ లా ప్రకారము మైనర్ సన్ గతి ఏమి కావాలి, ఆయన ఒక గార్డియన్‌ని పెట్టుకొని కోర్టుకు పోతారు కదా అనే ఆలోచన వారికి రాలేదని మనము అనలేము. వారు కేవలము పెర్సనల్ లా లో ఏమి చేయాలనే దృక్పథముతో వెళ్ళలేదు. ముస్లిమ్ మైనర్ సన్ వుంటే తండ్రి గిఫ్ట్ ఇస్తే ఎట్లా దానిని తీసి చేస్తారనే ఆలోచన రాలేదు. ఒక భాగము అని ఒక ఫామిలీకి యిస్తే పెర్సనల్ లా క్రింద ప్రతి ఇండివిడ్యువల్ ఒక్కొక్కరికి ఎంత దొరుకుతుందో అంత వాటా అమలపించవచ్చునని దృక్పథము. హిందూ లా లో దాయభాగ ముస్లిమ్ లా లో ఎట్లా వుందో అట్లాగే వుంది. మితాక్షర లా లో సన్ మైనర్ గాని మేజర్ గాని బై బర్త్ రైట్‌ని కలిగివున్నాడు. మేజర్ సన్ అయితే ఆయన చెబితేనే పార్టిషన్ కాగలిగే అవకాశము వుంది. మనము ఒకరిని పెర్సనల్ లా క్రింద వుంచే రైట్‌ని తీసి లేయడానికి వీలులేదనే దృక్పథంతో హిందూ లా ప్రకారము మేజర్ సన్‌కి ఒక యూనిట్ వుంటుందని నిర్ణయించడం జరిగింది. దీనివల్ల పబ్లిక్ ఒపీనియన్ ఏమి అయినది అంటే హిందూస్‌కి ప్రత్యేకముగా.....

Sri B. Ayyapu Reddy:—Unit is the share held by him. He cannot individually have a unit.

Sri P. Narasa Reddy:—That unit is not being given to other persons under personal laws. ఒకరికి రైట్ బై బర్త్ గుర్తింపు చేసి ఆయనకు ఎంత వాటా రాదోలో అంత యిస్తున్నారు కాబట్టి ఇందులో డిస్క్రిమినేషన్ జరుగుతున్నదని ఇతర పెర్సనల్ లా ప్రకారము గవర్న్ చేస్తున్నా వారు అనుకొన్నారు. హిందువులు, క్రిస్టియన్స్, ముస్లిమ్స్ మధ్య ఈ డిస్క్రిమినేషన్ ఏమిటనేది పబ్లిక్ ఒపీనియన్ డెవలప్ అయినది. ఏ కాన్‌సెప్టులో మొదట్ మ్యాన్, వైఫ్, 3 మైనర్ చిల్డ్రన్ ఫామిలీ యూనిట్‌గా అన్నారో ఆ కాన్‌సెప్టునే ఇప్పుడు ముందు పెట్టడం జరిగింది. ఏ పర్సనల్ లా క్రింద వున్నప్పటికి వారి ఫామిలీలో మేజర్ సన్ ఒక ఫామిలీ యూనిట్ భూమిని వుంచుకొనడానికి వీలవుతుంది. ఇండివిడ్యువల్‌గా ఎవరికి ఎంత భాగము వస్తుందో అది వారి పెర్సనల్ లా ప్రకారము వారు చూసుకొంటారు కాని మనము వారికి భాగాలు నిర్ణయించడము లేదు, We are not conferring any

